జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శుక్రవారం 01 ఆగస్టు 2025 | సంపుటి: 18 | సంచిక: 146 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , శ్రావణ మాసము , దక్షణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:04 AM , సూర్యాస్తమయం : 06:47 PM. దిన ఆనందాది యోగము : గదా యోగము , ఫలితము: కార్య నాశనము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## రైల్వే కోచ్ ఫ్యాక్టరీని అభివృద్ధి చేయాలి

### రైల్వేలపై సమాచారహక్కు చట్టం కింద ఆరా

హైదరాబాద్,జూలై31(ప్రజాజ్యోతి): సమాచార హక్కు కింద అడిగిన ప్రశ్నకు రైల్వే మంత్రిత్వ శాఖ నుంచి సమాధానం వచ్చింది. ఏపీ తెలంగాణ రెండు రాష్ట్రాలుగా విడిపోయి దాదాపు దశాబ్ధకాలం దాటేసింది.

మిగతా1 2లో..

## రోహింగ్యాలు చొరబాటుదారులా.. శరణార్థులా?

### కేంద్రాన్ని ప్రశ్నించిన సుప్రీం ధర్మాసనం


న్యూఢిల్లీ,జూలై31(ప్రజాజ్యోతి): రోహింగ్యాల విషయమై కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆసక్తికర ప్రశ్నలు అడిగింది. రోహింగ్యాల విషయంలో దాఖలైన పిటిషన్లపై

మిగతా 2లో..

# అందరి కళ్ళు ఆ స్థలంపైనే..

## కబ్జా కోసం విశ్వ ప్రయత్నాలు

### ప్రభుత్వం స్థలాలపై బడాబాబుల నజర్



అదిలాబాద్ జిల్లా కేంద్రం దిన దినాన అభివృద్ధి చెందు తున్న తరుణంలో ఇక్కడి భూములకు పెద్ద ఎత్తున డిమాండ్ పెరుగు తోంది. ఈ మధ్యనే కేంద్ర ప్రభుత్వం ఆ దిలాబాద్ లో ఎయిర్ పోర్ట్ తో పాటు ఆదిలాబాద్ టు వయా ఆర్మూర్ మీదు ఫతాన్ చేరు వరకు రైల్వే లైన్ మంజూరు ఇవ్వడం, పనులకు కదం తొక్కడంతో ఇక అదిలాబాద్ భూములపై పెద్దల నజర్ పడింది. ఇప్పటి కే కేంద్ర ప్రభుత్వం ఫోర్ లైన్ జాతీయ రహదారి 44ను పూర్తి చేసింది. దీనిని మళ్లీ కూడా సిక్స్ లైన్ జాతీయ ర హదారిగా నిర్మాణం కొరకు పావులు కదుపుతోంది. అన్ని రంగాలలో అభివృద్ధికి ఆస్కారం ఉన్న ఆదిలాబాద్ జి ల్లా కేంద్రంలో భూములకు మంచి డిమాండ్ పెరిగింది. వందలాది, వేలాది కోట్ల రూపాయల ధరలు పలుకు తున్నాయి. అయితే ఇప్పుడే తక్కువ ధర ఉన్నప్పుడే భూములను దక్కించుకోవాలన్న పట్టుదలతో బడా బాబులు పావులు కదుపుతున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ స్థలాలపై దృష్టి సారించారు. ఎక్కడ దొరికినా అక్కడ ప్రభుత్వ స్థలాన్ని వదిలేది లేదంటూ, తప్పకుండా దానిని ఎలాగూ ఆధీనంలోకి తీసుకోవాలనే పట్టుదలతో కదం తొక్కుతున్నారు. అధికారుల అండదండలు తీసుకొని ఆ విలువైన భూముల పై దృష్టి సారించారు.

- మాయమవుతున్న 72 సర్వే నెంబర్ స్థలం
- శ్రీసత్య సాయి విద్యా విహార్‌కు కేటాయించిన స్థలంపైన బడా నేతల కన్ను
- ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోవాలని ఆదేశాలున్నా ఇంకా ప్రైవేటు కస్టడీలోనే..
- శ్రీ సత్యసాయి విద్యావిహార్ పేరుతో సాయివిద్యానికేతన్ ఏర్పాటు
- సేవా ముసుగులో వ్యాపారం



ఆదిలాబాద్ బ్యూరో జులై 31, (ప్రజా జ్యోతి): ఇదివరకే సేవా ముసుగులో, స్వచ్ఛంద సంస్థల ముసుగులో, పేద ల ముసుగులో వందలాది ప్రభుత్వ భూములు అన్యా క్రాంత మయ్యాయి. అనేక మంది అధికారులు ప్రభుత్వ భూములను అప్పనంగా దారా దత్తం చేశారు. అందిన కాడికి దండుకొని, వారికి నచ్చిన రీతిలో పెద్ద మొత్తంలో ముడుపులు స్వీకరించి ప్రభుత్వ భూములను అధికారు లు పంచిపెట్టారు. ఇందులో భాగంగా ప్రస్తుతం వివాద స్పదంగా ఉన్న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మావల మండలం బట్టి సావర్గాం గ్రామ శివారులో ఉన్న 72 సర్వే నంబర్ స్థలం పైనే అందరి కళ్ళు కేంద్రీకృతమై ఉన్నాయి. ముఖ్యంగా పెద్దల కన్ను బాగా ఉంది. వందలాది ఎకరా ల్లో ఉన్న ఈ సర్వే నంబర్ స్థలంను కొద్ది కొద్దిగా బడాబా బులు ఆక్రమించుకుంటున్నారు. ఇప్పటికే చాలా మంది చేతుల్లోకి వెళ్లింది. ఉన్న అతి కొద్ది స్థలం ను సైతం నొక్కే సేందుకు ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ స్థలం స్వాధీనం కొరకు అనేక కుట్రలు పన్నుతున్నా రు. ప్రభుత్వం ఆధీనంలో ఉన్న

మిగతా 12 లో..

## పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌దే

# తుది నిర్ణయం

### 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందే

### ఫిరాయింపులపై పార్లమెంట్ సమీక్షించాలి

### బిఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసులో సుప్రీం తీర్పు



న్యూఢిల్లీ,జూలై31(ప్రజాజ్యోతి): తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పిటిషన్‌ను అనుమతించిన సుప్రీం ధర్మాసనం.. వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. అయితే, ఫిరాయింపు ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు వేటు వేయాలంటూ బీఆర్ఎస్ చేసిన విజ్ఞప్తిని సీజేఐ గవాయ్ తోసిపుచ్చారు. అదే సమయంలో హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టివేసింది. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధించాలనే అంశంపై

మిగతా 2 లో..



## నిపుణులతో చర్చించి నిర్ణయం

### సుప్రీం తీర్పుపై స్పీకర్ గడ్డం ప్రసాద్

హైదరాబాద్,జూలై31(ప్రజాజ్యోతి): ఫిరాయింపుల ఎమ్మెల్యేల వ్యవహారంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై న్యాయ

మిగతా 2 లో..

## తీర్పును స్వాగతించిన కేటీఆర్

- 3 నెలల్లో ఉప ఎన్నికలు తప్పవని వ్యాఖ్య
- మీరు చెప్పే రాజ్యాంగాన్ని ఆచరిస్తారా?
- సుప్రీం తీర్పుపై రాహుల్‌కు హరీష్ ప్రశ్న
- స్వాగతించిన తెలంగాణ బిజెపి

హైదరాబాద్,జూలై31(ప్రజాజ్యోతి): 'సత్యమేవ జయతే' అని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్‌లో పోస్టు చేశారు. తెలంగాణలో పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేల అనర్హతపై 3 నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆయన

మిగతా 2 లో..

## దేశ ప్రయోజనాలపై రాజీపడేది లేదు

- ట్రంప్ వాణిజ్య సుంకాలపై పీయూష్ గోయల్
- లోక్‌సభలో ప్రకటించిన కేంద్రమంత్రి



న్యూఢిల్లీ,జూలై31(ప్రజాజ్యోతి): దేశ ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోనున్నట్లు- వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. ఆగస్టు 1 నుంచి భారత వస్తువులపై 25శాతం టారిఫ్ విధిస్తున్నట్లు- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనపై.. లోక్‌సభలో పీయూష్ గోయల్ మాట్లాడారు. ఈ టారిఫ్ ప్రభావాలను ప్రభుత్వం అధ్యయనం చేస్తోందన్నారు. భారత ప్రయోజనాలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాం అని స్పష్టం చేశారు.గత కొన్ని నెలలుగా భారత్-అమెరికా రెండు దేశాలు సమతుల్య, పరస్పర ప్రయోజనకరమైన వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుపుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం రైతులు, చిన్న వ్యాపారులు, ఎంఎంఈలు వంటి వర్గాల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యతగా భావిస్తోందని గోయల్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై అనూహ్యంగా భారీ టారిఫ్ బాంబు విసిరారు. భారత దిగుమతులపై ఏకంగా 25 శాతం సుంకాలు బాదారు. అంతేగాక వీటికి అదనంగా రష్యాతో వర్తకం చేస్తున్నందుకు భారత్‌పై

మిగతా 2 లో..

## నలుగురు కొత్త జడ్జిల ప్రమాణం

### ప్రమాణ స్వీకారం చేయించిన చీఫ్ జస్టిస్

హైదరాబాద్,జూలై31(ప్రజాజ్యోతి): తెలంగాణ హైకోర్టులో కొత్తగా నియమితులైన నలుగురు జడ్జిలు ప్రమాణ స్వీకారం చేశారు. చీఫ్ జస్టిస్ వీరితో ప్రమాణం చేయించారు. జస్టిస్ గాడి ప్రవీణ్ కుమార్, జస్టిస్ రామకృష్ణా రెడ్డి, జస్టిస్ సుద్దాల చలపతిరావు, జస్టిస్ గౌస్ మీరా మొహియుద్దీన్‌తో సీజే జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ ప్రమాణం చేయించారు. హైకోర్టులో

మిగతా 2 లో..

## ఎన్డీఎకు పన్నీర్ సెల్వం గుడ్‌బై

చెన్నై,జూలై31(ప్రజాజ్యోతి): తమిళ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది.దివంగత నేత జయలలితకు అత్యంత నమ్మకస్థుడుగా ఉన్నమాజీ ముఖ్యమంత్రి పన్నీర్ సెల్వం ఎన్డీయే నుంచి వైదొలగారు. ఈ మేరకు మాజీ మంత్రి, సెల్వంకు నమ్మినబంటు రామచంద్రన్ ప్రకటించారు. ఆయన ప్రకటిస్తున్న సమయంలో సెల్వం కూడా అక్కడే

మిగతా 12 లో..

# నివేదిక సిద్ధం

### జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక సమర్పణ

### 15 నెలల పాటు విచారించిన కమిషన్

### కెసిఆర్, ఈటెల, హరీష్, తదితరులు విచారణ

### 115 మందిని విచారించి నివేదిక రూపొందించిన కమిషన్

హైదరాబాద్, జూలై31(ప్రజాజ్యోతి): కాళేశ్వరంపై విచారణ చేపట్టిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికను సమర్పించింది. నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు నివేదిక అందజేసింది. 2024 మార్చి 14న కమిషన్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ 15 నెలల పాటు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించి విచారించింది. ఇందులో కెసిఆర్, హరీష్ రావు, ఈటెల రాజేదర్ సహా నీటిపారుదల శాఖ అధికారులను విచారించింది. 115 మందిని విచారణ చేసి సాక్ష్యాలు నమోదు చేసింది. కమిషన్ నివేదికతో రాహుల్ బొజ్జా సచివాలయానికి బయల్దేరారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు నివేదిక

మిగతా 2 లో..



## ముగిసిన అమెరికా కాన్సూల్ జనరల్ పదవీకాలం

### జెన్నిఫర్ లార్సన్‌కు శ్రీధర్ బాబు ఆత్మీయ వీడ్కోలు



హైదరాబాద్,జూలై31(ప్రజాజ్యోతి): హైదరాబాద్‌లోని అమెరికా కాన్సుల్ జనరల్‌గా తన పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న జెన్నిఫర్ లార్సన్‌కు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే చేనేత చీరను ఆమెకు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ - అమెరికా మధ్య సత్సంబంధాలను బలోపేతం చేసేందుకు ఆమె విశేష కృషి చేశారని కొనియాడారు. విద్య, సాంస్కృతిక మార్పిడి, వాణిజ్య రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో కీలకంగా వ్యవహరించారన్నారు. ఆమె అందించిన సహకారం,దార్శనికతకు

మిగతా 12 లో..

## సరోగసి పేరుతో సృష్టిలో మోసాలు

### రిమాండ్ రిపోర్టులో వెల్లడించిన పోలీసులు

హైదరాబాద్,జూలై31(ప్రజాజ్యోతి): సృష్టి యూనివర్సల్ ఫెర్టిలిటీ సెంటర్ ముసుగులో దారుణాలు సాగించిన డాక్టర్ నమ్రత కేసులో అనేక అక్రమాలు వెలుగు చూస్తున్నాయి.

మిగతా 12 లో..

# సంపాదకీయం

## ప్రధాన సమస్యలపైనా చర్చలు ఏవీ ?

పార్లమెంటులో ఎంపిలకు ప్రజల సమస్యలు పట్టడంలేదు. ఆపరేషన్ సిందూర్‌పై ఎట్టకేలకు చర్చ సాగింది. దీనిపైనా ఈకలు పీకాలని చూశారు. దేశ సార్వభౌమత్వానికి, దేశ ఆత్మగౌరవానికి సంబంధించిన విషయాల్లో కూడా విపక్షాలు ఐక్యత ప్రదర్శించలేక పోయారు. అన్నింటికి మించి సిందూర్ పేరు పెట్టడంపై జయాబచ్చన్ అభ్యంతరం తెలపడం ఆమె అజ్ఞానానికి నిదర్శనంగా చూడాలి. పేరు ఏది పెట్టాలి.... ఉగ్రవాదులను ఎప్పుడు చంపాలి... ఉగ్రవాదులు పాక్‌కు చెందిన వారేనా...కాశ్మీర్‌లోకి వారెలా వచ్చారు... ఎందుకు యుద్ధం ఆపారు.. వంటి సమస్యలు తప్ప ఉగ్రమూకలను ఉసిగొల్పిన పాక్‌ను పీచమణిచామా లేదా అన్నది ఎవ్వరూ మాట్లాడలేదు. ఏం మాట్లాడితే రాజకీయంగా లబ్ది కలుగుతుందో అదే మాట్లాడాలని విపక్ష సభ్యులు నిర్ణయించారు. వారు కాలం గడిపితే చాలని అధికార బిజెపి పక్షం కూడా ఆశిస్తోంది. అసలు సమస్యలు ప్రస్తావించడం బిజెపికి కూడా ఇష్టం లేదు. బీహార్ ఓట్ల సవరణ కూడా ఇలాంటిదే. దీనిపై రచ్చ చేయడం ద్వారా లబ్దిపొందాలన్న లక్ష్యం తప్ప ప్రజలపై వీరికి ప్రేమ లేదు. ప్రజలు ఏమైతే మాకేంటన్న ధోరణితో మన ఎంపిలు పార్లమెంటును ఉపయోగించుకుంటున్నారు. ధర్మస్థలిలో ఆక్రందనలు వినిపించడం లేదు. అక్కడ అధికారంలో కాంగ్రెస్ న్యాయబద్దమైన తక్షణ విచారణకు పూనుకోలేదు. కేవలం సిట్ వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం చేతులు దులుపుకుంది. దీనిని అత్యవసర కేసుగా గుర్తించి, అక్కడ నిజంగానే అమ్మాయిలన మానప్రాణాలు పోయాయా అని తర్కించడం లేదు. మహిళా ఎంపిలకు కూడా ధర్మస్థలి గురించి చర్చించాలన్న ఆలోచన రాకపోవడం దుర్మార్గం. సిందూర్ పేరెందుకు పెట్టారన్న జయాబచ్చన్ కనీసం ధర్మస్థలి ఘోరాలపై దృష్టి పెట్టివుంటే ఆమెను అభినందించేవారు. ఇకపోతే పార్లమెంటులో ప్రజలకు ఉపయోగపడే ఏ ఒక్క సమస్య చర్చకు రావడం లేదు. ప్రజలు ఉద్యోగాలు లేక, ఉపాధి లేక నానా అవస్థలు పడుతున్నారు. దీనిని ఎలా అధిగమిద్దామనే విషయంలో చర్చ లేదు. ఒక్కొక్క ఎంపి లక్షల్లో జీత భత్యాలు తీసుకుంటున్నారు. వారికి ప్రజల ఈతిబాధలు పట్టడం లేదు. ఎందుకంటే.. ఇటీవలి కాలంలో సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయి. పలు ప్రముఖ కంపెనీలు రాత్రికిరాత్రే ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. వీరంతా రోడ్డున పడుతున్నారు. కేవలం ఖర్చులు తగ్గించుకునే క్రమంలో ఇలా చేస్తున్నారు. వీరి ఉద్యోగాలు పోవడంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఉద్యోగభద్రత లేకుండా చేస్తున్న కంనెనీలపై చర్యలు లేవు. కోటి ఆశలతో ఐటి రంగాన్ని ఎంచుకున్న యువతరంలో కలవరాన్ని సృష్టిస్తున్నాయి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి అంటే భవిష్యత్తుకు ఎటువంటి ఢోకా లేదన్న ఒకప్పటి పరిస్థితి ఇప్పుడు మారిపోతోంది. ఏ రోజు ఉద్యోగం ఉంటుందో, ఏ రోజు ఊడుతుందో తెలియని దుస్థితి నెలకొంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్),ఇన్ఫోసిస్ లాంటి సంస్థలు ఎడాపెడా ఉద్యోగులను తొలగించేస్తున్నాయి. టిసిఎస్ తన ఉద్యోగుల్లో రెండు శాతం మందిని తొలగిస్తున్నట్లు- కొద్దిరోజుల క్రితం ప్రకటన చేసింది. టిసిఎస్ ఒక్కటే 12 వేల మందిని ఇంటికి పంపనుందని సమాచారం. పిడుగుపాటు లాంటి ఈ ప్రకటనతో టిసిఎస్ ఉద్యోగుల్లో కలకలం రేగింది. ఒక్క టిసిఎస్సే కాదు, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్, విప్రోల వంటి సంస్థలదీ ఇదే బాట. ఉద్యోగులను తొలగించడంలో ఒకదానితో మరొకటి పోటీ పడుతున్నాయి. ఇలా ఉద్యోగాలు కోల్పోతున్న వారిలో మిడ్‌లెవల్, సీనియర్ మేనేజర్లే అత్యధికులు. మన దేశంలో కొంతకాలంగా టెక్‌రంగం ఒత్తిడిలో కొనసాగుతోంది. సంస్థలు నష్టాల్లో లేనప్పటికీ, గతంతో పోలిస్తే లాభాలు ఆశించినట్లు లేవని చెబుతున్నారు. ఫలితంగా ఐటి సేవల్లో మందగమనం చోటుచేసుకుందన్న అభిప్రాయం వ్యక్తమవు తోంది. గ్లోబల్ క్లయింట్లకు తక్కువ ఖర్చుతో సేవలందించడమన్నది భారత టెకీ రంగం ప్రధాన వ్యూహంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే.సాఫ్ట్‌వేర్ రంగంలో చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ముఖ్యంగా 40 అంతకన్నా ఎక్కువ వయసున్న వారు ఉద్యోగాలను కోల్పోతే తిరిగి సంపాదించుకోవడం చాలా కష్టంగా మారుతోంది. చేస్తున్న ఉద్యోగాలపై ఉన్న నమ్మకంతో చేసిన అప్పులు తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతున్న దుస్థితి అక్కడక్కడా కనపడుతోంది. ఈ సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని కొన్ని సంస్థలు ఉద్యోగులపై తీవ్ర స్థాయిలో ఒత్తిడి పెంచుతున్నాయి. అనధికారికంగా పనిగంటలు పెంచడం, పని ఇవ్వకుండా బెంచ్‌పై ఉంచి బెదిరింపులకు పాల్పడటం వంటి సంఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. దీంతో తీవ్ర అభద్రతా భావం సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో చోటుచేసుకుంటోంది. మరోవైపు ఈ రంగంలో తగ్గుతున్న ఉద్యోగాల ప్రభావం హైదరాబాద్, బెంగళూరు వంటి చోట్ల అనుబంధ రంగాలపై కూడా పడుతున్నట్లు- పలు అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ పరిస్థితిని మార్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! కంపెనీల లాభనష్టాల లెక్కలు ఎలా ఉన్నప్పటికీ కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి. విధి నిర్వహణకు అవసరమైన నైపుణ్యాల పెంపు బాధ్యతను సంస్థలే స్వీకరించాలి. ఆ సాకుతో ఉద్యోగాలను తొలగించడం మానుకోవాలి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కూడా తమ బతుకులలో పెరుగుతున్న సంక్షోభంపై ఉద్యమించాల్సి ఉంది. దేశీయ సంస్థలే కాదు, గ్లోబల్ టెక్ కంపెనీగా అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన మైక్రోసాఫ్ట్ కూడా భారీ సంఖ్యలో ఉద్యోగులపై వేటు వేస్తోంది. ఈ ఏడాదిలోనే ఆ సంస్థ 15వేల మంది ఉద్యోగులను ఇళ్లకు పంపింది. మే నెలలో ఆరువేల మందిని, జులైలో 9వేల మందిని ఆ సంస్థ తొలగించినట్లు అందుబాటులో ఉన్న గణాంకాలు చెబుతున్నాయి. మైక్రోసాఫ్ట్ మొత్తం ఉద్యోగుల్లో ఇది నాలుగు శాతం! క్లౌడ్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ ఉద్యోగులను ఆ సంస్థ తొలగిస్తోంది. వాల్‌స్ట్రీట్ జర్నల్ అధ్యయనం ప్రకారం ఈ ఏడాది జూన్ నాటికి ప్రపంచవ్యాప్తంగా 61వేల మందికిపైగా టెక్ రంగంలో ఉద్యోగాలు కోల్పోయారు. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ తదితర అంతర్జాతీయ సంస్థల ఉద్యోగులు ఈ జాబితాలో ఉన్నారు. 2019 తరువాత నుండి ఎంట్రీ లెవల్ ఉద్యోగుల నియామకం దాదాపు సగానికి పైగా తగ్గిపోయింది. రానున్న రోజుల్లోనూ ఈ పరిణామం కొనసాగనుంది. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రభావం రోజురోజుకి పెరుగుతుండటంతో సాధారణ కోడింగ్, టెస్టింగ్ వంటి ఉద్యోగ అవకాశాలు తగ్గుతున్నాయి. 'ఎఐ ఫస్ట్' సంస్కరణల్లో భాగంగా ఈ పరిణామాలు చోటుచేసుకుం టున్నాయంటూ సత్య నాదెళ్ల చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా గమనార్హం. భారీ లాభాలు వస్తున్నప్పటికి ఉద్యోగులపై వేటు- వేయడాన్ని మైక్రోసాఫ్ట్ కొనసాగిస్తోంది. దీనికి ఎప్పటికప్పుడు ఏదో ఒక కారణాలను చెబుతూ తప్పించుకుంటున్నాయి. వీటిపై ప్రభుత్వ అజమాయిషీ లేకపోవడం కూడా కారణంగా చూడాలి. ఈ సమస్యలపై పార్లమెంటులో ప్రస్తావించాల్సి ఉంది. ప్రభుత్వం కూడా సమాధానం ఇవ్వాల్సి ఉంది.

# నివేదిక సిద్ధం

మొదటిపేజీ తరువాయి..

అందించనున్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ 2023 ఆఖర్లో కుంగడం, పియర్స్ దెబ్బతినడంతో పాటు- అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఉత్పన్నమయ్యాయి. 2023 డిసెంబరులో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం... మేడిగడ్డ బ్యారేజీ దెబ్బతినడం, మిగిలిన బ్యారేజీల్లో సీపేజీ సమస్యలు ఏర్పడటంపై విజిలెన్స్ విచారణతోపాటు- నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ-(ఎన్డీఎస్‌ఏ)తో అధ్యయనం చేయించింది. లోపాలు తీవ్రంగా ఉన్నట్లు- విజిలెన్స్ ప్రాథమిక నివేదిక సమర్పించింది. అసెంబ్లీలో చర్చ సందర్భంగా న్యాయ విచారణకు ఆదేశిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడంతోపాటు- వెంటనే కమిషన్ ఏర్పాటు-కు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, భారతదేశ మొదటి లోక్‌పాల్‌గా 2019 నుంచి 2022 వరకు పనిచేసిన జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో కమిషన్‌ను ఏర్పాటు- చేసింది. జులై ఆఖరులోగా నివేదిక ఇవ్వాలని పేర్కొంది. అయితే కమిషన్ ఏర్పాటు- ఉత్తర్వులు జస్టిస్ ఘోష్‌కు ఏప్రిల్‌లో అందగా, మే నెల నుంచి కార్యకలాపాలు ప్రారంభించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను పరిశీలించడంతోపాటు- ఎక్కువ మందిని విచారించాల్సి రావడం, క్రాస్ ఎగ్జామినేషన్, విజిలెన్స్, ఎన్డీఎస్‌ఏ నివేదికల పరిశీలన.. ఇలా పలు కారణాలతో కమిషన్ గడువును ప్రభుత్వం పొడిగిస్తూ వచ్చింది. ఇవాళ జస్టిస్ పీసీ ఘోష్ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.

## తీర్పును స్వాగతించిన కేటీఆర్

మొదటిపేజీ తరువాయి..

ఈమేరకు స్పందించారు. సర్వోన్నత న్యాయస్థానం తీర్పును భారత రాష్ట్ర సమితి స్వాగతిస్తోందన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడిన సీజేఐకి దన్యవాదాలు తెలిపారు. రాహుల్ గాంధీ చెప్పే పాంచ్ న్యాయ సూత్రకు కట్టుబడి ఉండాలి. చట్టవిరుద్ధంగా 10 మంది పార్టీ మారారని చెప్పేందుకు దర్యాప్తు అవసరం లేదు. కష్ట సమయాల్లో మాతో నిలిచిన భారత రాష్ట్ర సమితి లీగల్ టీమ్‌కు ధన్యవాదాలు. 10 నియోజకవర్గాల్లో ఉపఎన్నికకు 3 నెలల సమయం ఉంది. పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని కేటీఆర్ పేర్కొన్నారు. దేశం యొక్క ప్రజాస్వామ్య నిర్మాణం హానికరమైన పద్ధతుల ద్వారా క్షీణించకుండా చూసుకున్నందుకు గౌరవనీయ ప్రధాన న్యాయమూర్తికి మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాలను పటిష్టం చేయాలని, ఫిరాయింపులపై ఆటోమేటిక్ రద్దు చేయాలని తన పంచ న్యాయ్‌లో వాదించిన రాహుల్ గాంధీ ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తారని ఆశిస్తున్నాను. మిస్టర్ గాంధీ, మీ స్వంత ఉపదేశాలకు కట్టుబడి ఉండమని నేను మీకు చెబుతున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు.గౌరవనీయులైన స్పీకర్ పదవిని మీరు, మీ పార్టీ భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేయడానికి ఉపయోగించుకోరని నేను ఆశిస్తున్నాను. ఈ 10 మంది ఎమ్మెల్యేలు అక్రమంగా కాంగ్రెస్ పార్టీలో చేరి ప్రతిరోజూ అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని అంగీకరించడానికి పెద్దగా పరిశోధన అవసరం లేదు అని కేటీఆర్ తెలిపారు.



తీర్పుపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. ఈ అనర్హత పిటిషన్లపై మూడు నెలల్లోపు స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే.ఈ అంశాన్ని హరీశ్‌రావు ప్రస్తావిస్తూ.. మీరు బోధించే వాటిని మీరు ఆచరించగలరా..? అని రాహుల్ గాంధీని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. మీ తండ్రి దివంగత రాజీవ్ గాంధీ 52వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశపెట్టిన ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం.. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్పీకర్‌ను మీరు కోరుతారా..? అని ప్రశ్నించారు. లేదా రాజ్యాంగాన్ని చేతిలో మోసుకెళ్లడం కేవలం ఎన్నికల మోసమా..? అని రాహుల్ గాంధీని హరీశ్‌రావు నిలదీశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత వేటు పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును బిజెపి స్వాగతించింది. ఈ తీర్పును తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు స్పందించారు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలన్న తీర్పును తాము స్వాగతిస్తున్నట్లు- చెప్పారు. ఈ తీర్పు మంచి పరిణామమన్నారు. భారత రాష్ట్ర సమితి, కాంగ్రెస్‌లు పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించాయని విమర్శించారు. కాంగ్రెస్ చేపట్టనున్న జనహిత పాదయాత్రపై రామచందర్‌రావు స్పందిస్తూ.. ఆ పార్టీ జనహిత పాదయాత్ర చేస్తోందో? జనాల్ని మోసం చేసే పాదయాత్ర చేస్తుందో చెప్పాలన్నారు. ఆరు గ్యారెంటీ-లు, డిక్లరేషన్లు, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో ఎన్ని నెరవేర్చిందో తెలుపుతూ శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. శ్వేతపత్రం విడుదల చేస్తేనే కాంగ్రెస్‌కు పాదయాత్ర చేసే నైతిక హక్కు ఉంటు-ందన్నారు. అన్ని వర్గాలను కాంగ్రెస్ మోసం చేస్తోందని విమర్శించారు.

## పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌దే తుది నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

పార్లమెంట్ నిర్ణయం తీసుకోవాలని సీజేఐ గవాయ్ ఆదేశించారు. కాగా, ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపుల కేసుపై సుప్రీంకోర్టులో సుధీర్ఘ వాదనలు జరిగాయి. స్పీకర్ తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలనే అంశంలో కోర్టులు జోక్యం చేసుకోవచ్చా లేదా అనే దానిపై సుప్రీంకోర్టులో సుధీర్ఘ వాదనలు నడిచాయి. ఈ వాదనల అనంతరం ఈ ఏడాది ఏప్రిల్ 3వ తేదీన జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు రిజర్వ్ చేసింది. బిఆర్‌ఎస్ నుంచి పార్టీ మారిన 10 ఎమ్మెల్యేలపై అనర్హత చర్యలను వీలైనంత త్వరగా లేదా 3 నెలల్లోపు నిర్ణయించాలని సూచించింది. ఏ ఎమ్మెల్యే అయినా.. స్పీకర్ పక్రియను పొడిగించాలని అడగకూడదు. అలా చేస్తే స్పీకర్ ప్రతికూల నిర్ణయాలు తీసుకోవచ్చు. రాజకీయ ఫిరాయింపులు జాతీయ చర్చనీయాంశంగా మారింది. దాన్ని అరికట్టకపోతే.. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే శక్తి దానికి ఉందని వ్యాఖ్యానించారు. వివిధ సందర్భాల్లో ఈ అంశంపై పార్లమెంటులో చేసిన వివిధ ప్రసంగాలను కూడా పరిశీలించాం. రాజేష్ పైలట్.. దేవేంద్ర నాథ్ మున్షి లాగా.. అనర్హత చర్యలపై స్పీకర్ నిర్ణయం తీసుకోవడం కోర్టుల ముందు జాప్యాన్ని నివారించడమే. పార్టీ మారిన వారిపై చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు కట్టబెట్టారు. ఆర్టికల్స్ 136, 226, 227 లకు సంబంధించి న్యాయ సమీక్ష అధికారాలు చాలా పరిమితంగా ఉన్నాయి. తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి ఆదేశాల్లో జోక్యం చేసుకోవడంలో డివిజన్ బెంచ్ తప్పు చేసింది. స్పీకర్ ఒక న్యాయనిర్ణేత అధికారిగా వ్యవహరిస్తూనే హైకోర్టు, సుప్రీంకోర్టు అధికార పరిధికి లోబడి ఉండే ట్రిబ్యునల్‌గా వ్యవహరిస్తారని తీర్పులో ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ హైకోర్టు డివిజన్ బెంచ్ 2014 నవంబర్ 22న తీర్పును పక్కన పెడుతున్నాము. ఒక ముఖ్యమైన నిర్ణయంలో శాసనసభ స్పీకర్‌లు ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలిగించే ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే విషయంలో ఆలస్యం చేస్తారు. కాబట్టి, ఫిరాయింపు నిరోధక చట్టం కింద ఎమ్మెల్యేల అనర్హతపై ప్రస్తుతం ఉన్న యంత్రాంగాన్ని పార్లమెంటు సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఇటువంటి చర్యలు సంవత్సరాల తరబడి సాగడం అర్థరహితంగా అని పేర్కొంది. ఈ అంశంపై సుప్రీంకోర్టు నోటీసు జారీ చేసిన తర్వాత మాత్రమే స్పీకర్ ఎమ్మెల్యేలకు నోటీసు జారీ చేయడం దురదృష్టకరం అని వ్యాఖ్యానించింది. అపరేషన్ సక్సెస్.. పేషెంట్ డైడ్' అన్న సూత్రం వర్తించకూడదని వ్యాఖ్యానించింది.ఒక ముఖ్యమైన నిర్ణయంలో శాసనసభ స్పీకర్‌లు ప్రజాస్వామ్యానికి ప్రమాదం కలిగించే ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే విషయంలో ఆలస్యం చేస్తారు. కాబట్టి, పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం కింద ఎమ్మెల్యేల అనర్హతపై ప్రస్తుతం ఉన్న యంత్రాంగాన్ని పార్లమెంటు సమీక్షించాలి. ఇలాంటి చర్యలు ఏళ్ల తరబడి సాగడం వల్ల అర్థరహితంగా మారుతుందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ తాము దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై స్పీకర్ నిర్దిష్ట గడువులోగా నిర్ణయం తీసుకొనేలా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ భారత రాష్ట్ర సమితి, ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఎమ్మెల్యేలు పాడికౌశిక్‌రెడ్డి, కేపీవివేకానంద, జి.జగదీశ్‌రెడ్డి, పల్లారాజేశ్వర్‌రెడ్డి, చింతా ప్రభాకర్, కల్వకుంట్ల సంజయ్, భాజపా శాసనసభాపక్ష నాయకుడు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వేర్వేరుగా సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ ఏడాది జనవరి 15న దాఖలు చేసిన పిటిషన్లు సుప్రీంకోర్టులో తొమ్మిదిసార్లు విచారణకు వచ్చాయి. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టీన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం అన్నిపక్షాల వాదనలు విన్న తర్వాత ఏప్రిల్ 3న తీర్పును రిజర్వు చేసింది. ఇందులో ప్రతివాదులుగా తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఎమ్మెల్యేలు పి.శ్రీనివాసరెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, కాలె యాదయ్య, టి.ప్రకాశ్‌గౌడ్, ఎ.గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి, ఎం.సంజయ్‌కుమార్‌లు ఉన్నారు. సుదీర్ఘ వాదనల అనంతరం గురువారం తీర్పు వెలువడింది. దీనిని బిఆర్‌ఎస్ నేతలు స్వాగతించాలి.

## ట్రంప్ టారిఫ్ ఒత్తిళ్లకు తలొగ్గొద్దు

### కేంద్రానికి శశిథరూర్ సూచన

న్యూఢిల్లీ,జూలై31(ప్రజాజ్యోతి): ట్రంప్ ఒత్తిళ్లకు తలొగ్గదన్ని కాంగ్రెస్ సీనియర్ నేత,ఎంపి శశిథరూర్ అన్నారు. ఇఇ మన వాణిజ్యంపై తీవ్రప్రభావం చూపుతుందని అన్నారు. భారత దిగుమతులపై 25శాతం సుంకంతో పాటు అదనంగా జరిమానాలు విధిస్తున్నట్లు- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ స్పందించారు. వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్న తరుణంలో ఇలాంటి ప్రకటన సరికాదన్నారు. గురువారం పార్లమెంటు వెలుపల విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'భారత వాణిజ్యానికి అమెరికా అతి పెద్ద మార్కెట్. మన ఎగుమతులే 87-90 బిలియన్ డాలర్ల వరకు ఉంటాయి. రష్యా నుంచి దిగుమతులు చేస్తున్నందుకు సుంకాలు, జరిమానా విధిస్తున్నట్లు- ట్రంప్ పేర్కొన్నారు. వాణిజ్య చర్చల్లో బేరసారాల కోసం ఇది హెచ్చరిక కావొచ్చు. టారిఫ్‌ల నేపథ్యంలో ఎగుమతులు తగ్గితే అది మనకు నష్టం కలుగుతుంది. ఇది మన జీడీపీపై కూడా ప్రభావం చూపించొచ్చు. అమెరికా డిమాండ్లు పూర్తిగా అర్థం లేనివిగా ఉన్నాయి. వాటిని ప్రతిఘటించే హక్కు భారత్‌కు ఉంది. వారిని సంతోషపెట్టడానికి మన జీవనోపాధిని పణంగా పెట్టలేం. మన అవసరాలను కూడా అగ్రరాజ్యం అర్థం చేసుకోవాలి' అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ టారిఫ్‌ల విషయంలో మన దేశ విధానంపై నమ్మకం ఉందని థరూర్ పేర్కొన్నారు. తర్వాత ఎం జరుగుతుందనేది కొనసాగుతున్న చర్చలపై ఆధారపడి ఉంటు-ందన్నారు. అమెరికా ఒత్తిడికి లొంగి పోకుండా.. న్యూఢిల్లీ జాతీయ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రష్యాతో వాణిజ్యం కొనసాగిస్తుందనే కారణం చూపుతూ.. భారత దిగుమతులపై ట్రంప్ 25శాతం సుంకాలతో పాటు-పెనాల్టీలు విధించారు. ఆగస్టు 1 నుంచి ఇది అమల్లోకి రానున్నట్లు- తెలిపారు. ప్రపంచంలో అత్యధిక సుంకాలు విధించే దేశాల్లో న్యూఢిల్లీ ఒకటని ఈ సందర్భంగా మళ్లీ ఆరోపించారు. ఈ క్రమంలోనే రష్యాతో భారత్ ఎలాంటి వాణిజ్య ఒప్పందం చేసుకున్నా తమకు సంబంధం లేదని ఆయన మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వారి ఆర్థికవ్యవస్థను మరింత పతనం చేసుకుంటు-న్నాయని వ్యాఖ్యానించారు.

## నిపుణులతో చర్చించి నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

నిపుణులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. తనకు మూడు నెలల గడువు విధించడంపై న్యాయ నిపుణులతో చర్చించాకే తదుపరి నిర్ణయానికి వెళ్తామని అన్నారు. ఈ క్రమంలో ధన్‌ఖడ్ వ్యాఖ్యల ప్రస్తావన తెచ్చారు. సుప్రీంకోర్టు తీర్పు పై న్యాయ నిపుణులతో చర్చిస్తా. మాజీ ఉప రాష్ట్రపతి జగ్దీప్ ధన్‌ఖడ్ ఏం మాట్లాడారో అందరూ చూశారు. వాటిని కూడా మేము పరిశీలిస్తున్నాం. గతంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చాం. సుప్రీంకోర్టు తీర్పును పరిశీలించాకే అన్ని వివరాలు త్వరలో చెప్తా అని అన్నారు. ఇదిలా ఉంటే.. పార్టీ మారిన పది మందిపై తొలుత తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది. ఆ సమయంలో.. విచారణ షెడ్యూల్ కోసం సింగిల్ బెంచ్ జడ్జి తెలంగాణ స్పీకర్‌కు నాలుగు వారాల గడువు విధించారు. అయితే డివిజనల్ బెంఛ్ దానిని కొట్టేసింది. ఇక ఇవాళ్టి తీర్పులో ఫిరాయింపులపై చర్యల విషయంలో స్పీకర్‌కు సుప్రీం కోర్టు మూడు నెలల కాలపరిమితి విధించడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధిస్తూ సుప్రీం కోర్టు సంచలనాత్మక తీర్పు వెల్లడించింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఉప రాష్ట్రపతి హోదాలో ఓ కార్యక్రమానికి హాజరైన ధన్‌ఖడ్.. సుప్రీం కోర్టుపై తీవ్ర వ్యాఖ్యలే చేశారు. పార్లమెంటే సుప్రీం అని. ఎన్ని-కైన ప్రజాప్రతినిధులే రాజ్యాంగ ప్రకారం అల్టిమేట్ మాస్టర్స్ అని అన్నారాయన. 'సుప్రీం కోర్టు రాష్ట్రపతికి గడువు విధించడం తగదు. ఇప్పుడు జడ్జీలు శాసనాలు చేస్తారు, కార్యనిర్వాహక విధులు నిర్వర్తిస్తారు, సూపర్ పార్లమెంటులా వ్యవహరిస్తారు' అని విమర్శించారు. న్యాయవ్యవస్థ ప్రజాస్వామ్య శక్తులపై అణుక్షిపణి ప్రయోగించకూడదు అని తీవ్ర వ్యాఖ్య చేశారాయన. అయితే.. పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలన్న పిటిషన్ విచారణ సమయంలో సుప్రీం కోర్టు పరోక్షంగా ధన్‌ఖడ్ వ్యాఖ్యలపై స్పందించింది. ఇప్పుడు మేమే కార్యనిర్వాహక వ్యవస్థలో జోక్యం చేస్తున్నామన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నాం. అలాంటి పరిస్థితుల్లో రాష్ట్రపతి పాలన విధించాలని రాష్ట్రపతికి ఆదేశాలు ఇవ్వాలా? అంటూ ఆ పిటిషన్‌ను తోసిపుచ్చింది.

## భారత ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యం

### కేంద్రంపై రాహుల్ విమర్శలు

న్యూఢిల్లీ,జూలై31(ప్రజాజ్యోతి): భారతదేశ ఆర్థిక వ్యవస్థ నిర్జీవ స్థితిలో ఉందని ప్రధాని మోడీ, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మినహా అందరికీ తెలుసునని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. దేశ ఆర్థిక వ్యవస్థను బిజెపి నాశనం చేసిందని ధ్వజమెత్తారు. భారత ఆర్థిక వ్యవస్థపై ట్రంప్ విమర్శ గురించి పార్లమెంట్ ఎదుట గురువారం మీడియా అడిగిన ప్రశ్నకు ఆయన పైవిధంగా స్పందించారు. అవును, ట్రంప్ చెప్పింది వాస్తవమేనని, ప్రధాని, ఆర్థిక మంత్రికి తప్ప అందరికీ ఈవిషయం తెలుసునని అన్నారు. ట్రంప్ వాస్తవాన్ని వెల్లడించినందుకు సంతోషిస్తున్నానని అన్నారు. ఇందులో ఆశ్చర్యం లేదని, అదానీకి సహాయం అందించడం కోసం బిజెపి ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిందని అన్నారు. అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంటుందని, ఆవిషయాన్ని ట్రంప్ స్పష్టం చేస్తారని, ట్రంప్ చెప్పినట్లు ప్రధాని మోడీ చేస్తారని అన్నారు. భారతదేశ దిగుమతులపై 25శాతం సుంకం విధిస్తున్నట్లు- ప్రకటించిన తర్వాత, భారత్,రష్యాల ఆర్థిక వ్యవస్థలు నిర్జీవమైనవని అమెరికా అధ్యక్షులు ప్రకటించిన సంగతి తెలిసిందే.

## రైల్వే కోచ్ ఫ్యాక్టరీని అభివృద్ధి చేయాలి

మొదటిపేజీ తరువాయి..

ఈ క్రమంలో రెండు రాష్ట్రాలకు ఏం దక్కింది అనే ప్రశ్నకు రైల్వేల నుంచి వివరణ వచ్చింది. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం అమలులో భాగంగా.. రైల్వే మంత్రిత్వ శాఖ విశాఖపట్నంలో రైల్వే జోన్ ఏర్పాటు-చేస్తోందని వెల్లడించింది. ఇదే క్రమంలో తెలంగాణలోని కాజీపేటలో రైల్వే కేచ్ ఫ్యాక్టరీని అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు- బదులిచ్చింది. దీనికి తోడు ఏపీ రాజధాని అమరావతిని ఇతర ప్రాంతాలతో కలిపేందుకు రైల్వే స్టేషన్లను నిర్మించనున్నట్లు- ప్రకటించింది. ఈ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు స్టార్ట్ అయినట్లు- రైల్వే శాఖ వెల్లడించింది. రైల్వే బోర్డు జాయింట్ డైరెక్టర్ సునీల్ ప్రభాత్ వివరాలను అందిస్తూ.. చట్టంలోని మౌలిక సదుపాయాలకు సంబంధించిన షెడ్యూల్ 13లోని 8, 10 ,11 అంశాలు మంత్రిత్వ శాఖకు సంబంధించినవని.. ఈ ప్రాజెక్టుల అమలు ప్రస్తుతం వివిధ దశల్లో ఉందని స్పష్టం చేశారు. షెడ్యూల్ లోని 8వ అంశం కింద కొత్తగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటుకు ప్రధాని మోదీ జనవరి 8న శంకుస్థాపన చేశారు. భవనాల నిర్మాణానికి టెండర్లు కూడా పిలవబడ్డాయి. షెడ్యూల్ లోని 10వ అంశం కింద వివిధ రకాల ఆధునిక రైల్వే స్టాక్‌లను తయారు చేసి నిర్వహించగల సామర్థం గల రైలు తయారీ యూనిట్‌ను తెలంగాణలోని కాజీపేటలో అభివృద్ధి చేయాలని భారతీయ రైల్వే ఎ÷-లాన్ చేసింది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ అనుమతి మంజూరై రైల్ వికాస్ నిగమన్ లిమి-టె-డ్ కి అప్పగించబడింది. ఇక షెడ్యూల్ లోని 11వ అంశం కింద ఏపీ కొత్త రాజధాని అమరావతికి ప్రత్యక్ష రైలు కనెక్టివిటీ-ని అందించాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా ఎర్రుపాలెం-నంబూరు వయా అమరావతి అనే 56.53 కిలోమీటర్ల కొత్త లైన్ మంజూరు చేయబడింది.

## రోహింగ్యాలు చొరబాటుదారులా.. శరణార్థులా?


మొదటిపేజీ తరువాయి..

సుప్రీంకోర్టు గురువారం విచారణ చేపట్టింది. రోహింగ్యాలను శరణార్థులుగా ప్రకటించేందుకు అర్హులేనా? అని ప్రశ్నించిన సుప్రీంకోర్టు.. అసలు రోహింగ్యాలు చొరబాటుదారులో.. శరణార్థులో తేల్చాలని ఆదేశించింది. ఒకవేళ రోహింగ్యాలు చొరబాటుదారులైతే బహిష్కరిస్తున్నారా? అని కేంద్రాన్ని సూటిగా ప్రశ్నించింది. అంతేకాదు, రోహింగ్యాల బహిష్కరణకు కేంద్రం, రాష్ట్రాలు తీసుకున్న చర్యలేంటని కూడా అత్యున్నత న్యాయస్థానం కేంద్రాన్ని కోరింది. న్యాయమూర్తులు సూర్యకాంత్, దీపంకర్ దత్తా ఇంకా ఎన్.కోటీశ్వర్ సింగ్ లతో కూడిన బెంచ్ ఈ అంశంపై విచారణ జరిపింది. రోహింగ్యాలు చొరబాటుదారులో.. శరణార్థులో తేలాక ఇతర సమస్యలు, పర్యవసానాల గురించి మాట్లాడవచ్చని అభిప్రాయపడింది. ఒకవేళ రోహింగ్యాలు శరణార్థులుగా ప్రకటిస్తే, వారికి ఏ రక్షణలు లేదా హక్కులు ఉన్నాయో చెప్పాలని బెంచ్ ప్రశ్నించింది. అక్రమ వలసదారులైతే, వారిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బహిష్కరించే చర్య సరైనదేనా? వారిని నిరవధికంగా నిర్బంధించడం లేదా బెయిల్‌పై విడుదల చేయవచ్చా.. అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. రోహింగ్యాల నిర్బంధమే కీలక అంశమని పిటిషనర్ల తరపున న్యాయవాది న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. వాదనలు విన్న ధర్మాసనం.. రోహింగ్యాలకు సంబంధించి దాఖలైన అనేక పిటిషన్లను మూడు విభాగాలుగా విభజించి విచారణ చేపడతామని పేర్కొంది. ప్రతి బుధవారం వీటిని విచారించేందుకు సమయాన్ని కేటాయిస్తామని పేర్కొంది. కాగా, రోహింగ్యాలు దేశంలో 12 రాష్ట్రాల్లో నివసిస్తున్నట్లు- కేంద్ర ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. తెలంగాణ, ఢిల్లీ, యూపీ, వెస్ట్ బెంగాల్, తమిళనాడులో అధికంగా, మరికొన్ని రాష్ట్రాల్లో తక్కువగా రోహింగ్యాలు ఉన్నట్టు-సమాచారం.

## దేశ ప్రయోజనాలపై రాజీపడేది లేదు

మొదటిపేజీ తరువాయి..

ప్రత్యేకంగా జరిమానా కూడా విధించనున్నట్టు- పేర్కొన్నారు. ఆ మొత్తం ఎంతన్నది పేర్కొనలేదు. ఈ నిర్ణయాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తాయని ప్రకటించారు. తన సోషల్ మీడియా హ్యాండిల్ 'ట్రూత్ సోషల్'లో బుధవారం ఈ మేరకు ఆయన పలు పోస్టులు పెట్టారు. అమెరికాతో భారత వర్తక



విధానాలు, నిబంధనలను అత్యంత దారుణమైనవిగా అభివర్ణించారు. భారత్ మా మిత్ర దేశమే. కానీ వర్తక, వాణిజ్య సంబంధాల విషయంలో ఆ దేశంతో అంతా సజావుగా లేదు. అమెరికాపై ప్రపంచంలోనే అత్యధిక టారిఫ్‌లు వసూలు చేస్తున్న దేశాల్లో భారత్ ఒకటి. అందుకే ఆ దేశంతో మేం భారీ స్థాయిలో వ్యాపారం చేయడం లేదు'అని రాసుకొచ్చారు. భారత్‌తో అమెరికాకు భారీ వర్తక లోటు- ఉందని గుర్తు చేశారు. రష్యా నుంచి భారీగా చమురు, ఆయుధాలు కొనుగోలు చేస్తున్నందుకే అదనంగా జరిమానా విధిస్తున్నట్టు- స్పష్టం చేశారు. 'ఉక్రెయిన్‌లో జనహననం ఆగాలని ప్రపంచమంతా ఆకాంక్షిస్తోంది. ఇలాంటి సమయంలో అందుకు పాల్పడుతున్న రష్యాతో భారత్ భారీ వాణిజ్య సంబంధాలు నెరుపుతోంది'అంటూ ఆక్షేపించారు.

## ప్రేమ, పెళ్లి చెప్పి మోసం కేసులో వ్యక్తికి 10 సం. జైలు శిక్ష, 25,000 రూ. జరిమానా



ఆసిఫాబాద్, జులై 31 ప్రజాజ్యోతి : కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఈస్‌గాం మండలానికి చెందిన వ్యక్తి ఒక అమ్మాయిని శారీరకంగా వాడుకొని మోసగించిన కేసులో 10 సంవత్సరాల జైలు శిక్ష, 25 వేల రూపాయల జరిమానా విధిస్తూ జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి ఎంవి రమేష్ తీర్పు వెలువరించారు. జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపిన వివరాల ప్రకారం.. మోహనంద్ సర్కార్ (30/06/2019)న సెలవుపై ఇంటికి వచ్చాడు, వచ్చిన మరునాడు, ఆ అమ్మాయి ఇంటికి వచ్చి ఆమెతో మరియు వాళ్ళ అమ్మతో మాట్లాడాడు. (04/07/2019) న అమ్మాయికి మెసేజ్ చేసి నేను ఇంటికి వస్తున్నాను. ఇంట్లో ఎవరు ఉన్నారు. అని అడిగాడు. మద్యం సేవించి అదే రోజున ఆ అమ్మాయి ఇంటికి వెళ్లి ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని చెప్పి, శారీరకంగా బలవంతంగా అనుభవిం చాడన్నారు. ఈ విషయం గురించి అమ్మాయి వారి తల్లిదండ్రులకు తెలిపింది, వెంటనే వారు మోహనంద్ సర్కార్ కుటుంబ సభ్యులను పిలిచి విచారించి, పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ కూడా జరిగింది, మోహనంద్ సర్కార్ యొక్క కుటుంబ సభ్యులకు ఆ అమ్మాయిని పెళ్లి చేసుకోవడం ఇష్టం లేదనే కారణంతో మోహనంద్ సర్కార్ ఎక్కడు న్నాడు, అనే వివరాలు ఎవరికీ తెలుపలేదు. ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనను శారీరకంగా వాడుకొని, ఇప్పుడు నిరాకరిస్తున్న మోహనందు సర్కార్‌పై తగిన చర్యలు తీసుకోవాలని 30/07/2019న సదరు బాధితురాలు తన కుటుంబ సభ్యులతో ఈస్గాం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా..., అప్పటి ఈస్ గాం ఎస్ఐ ఏం రాజేశ్వర్ (మొదటి ఐ. ఓ) కేసు నమోదు చేసి, రెండవ ఐ.ఓ వి.వి రమణ మూర్తి సీఐ కాగజ్నగర్ రూరల్, మూడవ ఐ.ఓ రవీందర్ సి.ఐ కాగజ్ నగర్ రూరల్, నాలుగవ ఐ.వో నరేందర్ సి.ఐ కాగజ్నగర్ రూరల్, అయిదవ ఐ.వో రాజేంద్రప్రసాద్ సి.ఐ కాగజ్ నగర్ రూరల్, దర్యాప్తు చేసి కోర్టులో హాజరు పరచగా పిపి జగన్మోహన్ రావు సి.డి.ఓ అండ్ లైసెనింగ్ ఆఫీసర్ రామ్ సింగ్ ఏఎస్ఐ, సి.డి.ఓ బాలాజీ ఎ.ఎస్.ఐ సాక్ష్యం హాజరు పరచగా జడ్జి సాక్షులు విచారించి నేరం రుజువు కావడంతో నిందితుడు మోహనందా సర్కార్ కు 10 సంవత్సరాల జైలు శిక్ష, 25 వేల రూపాయలు జరిమానా విధిస్తూ జిల్లా జడ్జి తీర్పు ఇచ్చినట్లు ఎస్పీ తెలిపారు. కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన ప్రస్తుత కాగజనగర్ డిఎస్పీ రామానుజం, కాగజ్నగర్ రూరల్ సిఐ కుమారస్వామి, ఈస్గాం ఎస్.ఐ కళ్యాణ్, ఇతర పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## డిగ్రీ విద్యార్థుల అడ్మిషన్‌కి సంబంధించిన దోస్త్ రిజిస్ట్రేషన్ తేదీని మరో వారం రోజులు పొడగించాలి

**జగజంపుల తిరుపతి, పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి**



వాంకిడి, జులై 31 (ప్రజా జ్యోతి) : ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగ జంపుల తిరుపతి మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ పూర్తి చేసుకొని డిగ్రీలో చేరే విద్యార్థులకు సంబంధించినటువంటి దోస్త్ రిజిస్ట్రేషన్ చివరి తేదీగా జూలై 31 తేదీని యూనివర్సిటీ అధికారులు ప్రకటించారు. కానీ రాష్ట్రవ్యాప్త కాకుండా ముఖ్యంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని వివిధ మారుమూల మండల పరిధిలో, మారుమూల గిరిజన గ్రామాల లో ఉన్నటువంటి విద్యార్థులకు ఈ దోస్త్ రిజిస్ట్రేషన్ చివరి తేది శాపంగా మారింది. ఎందుకంటే గత 15 రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా జిల్లా వ్యాప్తంగా వానలు విస్తారంగా కురుస్తున్నటువంటి పరిస్థితి ఉంది. ఈ పరిస్థితిలో అనేక మండలాల్లో నెట్వర్క్ సరిగా లేక చాలామంది విద్యార్థులు ఇంకా దోస్తులు రిజిస్ట్రేషన్ చేసుకోలేనటువంటి పరిస్థితి ఉంది. వారు దోస్తులు రిజిస్ట్రేషన్ చేయాలంటే జిల్లా కేంద్రానికి వచ్చే పరిస్థితి లేదు. మధ్య మధ్యలో అనేక ఊర్లలో వర్షాల కారణంగా రోడ్లు, వంతెనలు తెగిపోయినటువంటి పరిస్థితి ఉంది. అలాంటి పరిస్థితుల్లో వారు దోస్తులో అడ్మిషన్(రిజిస్ట్రేషన్) చేయలేక తీవ్ర ఇబ్బంది పడినటువంటి పరిస్థితి ఉంది. గత రెండు రోజుల నుంచి దోస్తులు రిజిస్ట్రేషన్ చేయడానికి అనేక మంది విద్యార్థులు ఆన్లైన్ సెంటర్ల దగ్గర రిజిస్ట్రేషన్ చేసిన కూడా గత రెండు రోజుల నుంచి సర్వర్ డౌన్, సర్వర్ బిజీ అని చూపిస్తున్నటువంటి పరిస్థితి. ఇలాగే నెట్వర్క్ సంబంధించి సర్వర్ బిజీ అయితే చాలామంది విద్యార్థులు డిగ్రీలు అడ్మిషన్ పొందలేక నష్టపోయే పరిస్థితి ఉంటుంది. కాబట్టి ఏదైతే ఈ రోజు చివరి తేదీగా ప్రకటించినటువంటి దోస్తు రిజిస్ట్రేషన్ ను మరో వారం రోజులు పొడిగించి గిరిజన గ్రామాల్లో ఉంటున్నటువంటి విద్యార్థులకు మరొక అవకాశం కల్పించి వారికి న్యాయం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు గా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా నాయకులు జాడి వంశీ, పట్టణ నాయకులు జగజంపుల తరుణ్, దుర్గం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

- పెండింగులో ఉన్న రేషన్ కార్డులు త్వరగా పూర్తి చేయాలి
- రేషన్ కార్డులో జాప్యం జరగకుండా చూడాలి
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- బజార్ హత్నూర్‌లో ఎమ్మెల్యేతో కలిసి రేషన్ కార్డుల పంపిణీ







బజార్ హత్నూర్, జులై 31 ప్రజాజ్యోతి : బజారత్నూర్ మండలం లోని రైతువేధిక లోలో ఏర్పాటు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమా నికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, బోథ్ నియోజక వర్గం శాసన సభ్యులు అనిల్ జాదవ్ ముఖ్య అతిధులుగా పాల్గొని. లబ్దిదారులకు రేషన్ కార్డుల పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా, బోథ్ శాసన సభ్య లు అనిల్ జాదవ్ మాట్లాడు తూ రేషన్ కార్డుల పంపిణీ కా ర్యక్రమం నిరంతర ప్రక్రియ అని, అరులైన వారికి రేషన్ కార్డులు రాకపోతే దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. రేషన్ కార్డులు వలన పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుందని ఆన్నారు. ప్రభుత్వం దొడ్డు బియ్యం కాకుండా సన్న బియ్యం పంపిణీ చేస్తుందని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్దిదారు లకు కొత్త కార్డులు లబ్ధిదారు లకు కలెక్టర్, ఎంఎల్ఏ,అనిల్ జాదవ్. అదనపు కలెక్టర్ , లైబ్రరీ ఛైర్మెన్ మల్లెపూ ల నర్సయ్య, హాజరయ్యారు. ఆయా గ్రామాలనుండి 160 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డుల పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బజారత్నూర్ మండల్ ఎమ్మార్వో శ్యాంసుందర్.డిప్యూటీ తాసిల్దార్ హీరోలాల్. ఎంపిడిఓ, రెవెన్యూ, పౌర సర ఫరాల శాఖ అధికారులు, లబ్ధి దారులు.నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం స్థలాలుపై బడా బాబుల నజర్

- మాయ మవుతున్న 72 సర్వే నెంబర్ స్థలం - అందరి కళ్ళు ఆ స్థలం పైనే
- శ్రీ సత్య సాయి విద్యా విహార్‌కు కేటాయించిన స్థలం పైన బ డా నేతల కన్ను
- ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకో వాలని ఆదేశాలున్న ఇంకా ప్రై వేటు కస్టడీలోనే
- శ్రీ సత్యసాయి విద్యా విహార్ పేరుతో సాయివిద్యానికేతన్ ఏర్పాటు - సేవా ముసుగులో వ్యాపారం







ఆదిలాబాద్ బ్యూరో జులై 31, (ప్రజా జ్యోతి) :అదిలాబాద్ జిల్లా కేంద్రం దిన దినాన అభివృద్ధి చెందు తున్న తరుణంలో ఇక్కడి భూములకు పెద్ద ఎత్తున డిమాండ్ పెరుగు తోంది. ఈ మధ్యనే కేంద్ర ప్రభుత్వం ఆదిలాబాద్ లో ఎయిర్ పోర్ట్ తో పాటు ఆదిలాబాద్ టు వయా ఆర్మూర్ మీదు ఫతాన్ చేరు వరకు రైల్వే లైన్ మంజూరు ఇవ్వడం, పనులకు కదం తొక్కడం తో ఇక అదిలాబాద్ భూముల పై పెద్దల నజర్ పడింది. ఇప్పటి కే కేంద్ర ప్రభుత్వం ఫోర్ లైన్ జాతీయ రహదారి 44 ను పూర్తి చేసింది. దీనిని మళ్లీ కూడా సిక్స్ లైన్ జాతీయ ర హదారిగా నిర్మాణం కొరకు పావులు కదుపుతోంది. అన్ని రంగాలలో అభివృద్ధికి ఆస్కారం ఉన్న ఆదిలాబాద్ జి ల్లా కేంద్రంలో భూములకు మంచి డిమాండ్ పెరిగింది. వందలాది, వేలాది కోట్ల రూపాయల ధరలు పలుకు తున్నాయి. అయితే ఇప్పుడే తక్కువ ధర ఉన్నప్పుడే భూములను దక్కించుకోవాలన్న పట్టుదలతో బడా బా బులు పావులు కదుపుతున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ స్థలాలపై దృష్టి సారించారు. ఎక్కడ దొరికినా అక్కడ ప్రభుత్వ స్థలాన్ని వదిలేది లేదంటూ, తప్పకుండా దానిని ఎలాగూ ఆధీనంలోకి తీసుకోవాలనే పట్టుదలతో కదం తొక్కుతున్నారు. అధికారుల అండదండలు తీసుకొని ఆ విలువైన భూముల పై దృష్టి సారించారు. ఇదివరకే సేవా ముసుగులో, స్వచ్ఛంద సంస్థల ముసుగులో, పేద ల ముసుగులో వందలాది ప్రభుత్వ భూములు అన్యా క్రాంత మయ్యాయి. అనేక మంది అధికారులు ప్రభుత్వ భూములను అప్పనంగా దారా దత్తం చేశారు. అందిన కాడికి దండుకొని, వారికి నచ్చిన రీతిలో పెద్ద మొత్తంలో ముడుపులు స్వీకరించి ప్రభుత్వ భూములను అధికారు లు పంచిపెట్టారు. ఇందులో భాగంగా ప్రస్తుతం వివాద స్పదంగా ఉన్న ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మావల మండలం బట్టి సావర్గాం గ్రామ శివారులో ఉన్న 72 సర్వే నంబర్ స్థలం పైనే అందరి కళ్ళు కేంద్రీకృతమై ఉన్నాయి. ముఖ్యంగా పెద్దల కన్ను బాగా ఉంది. వందలాది ఎకరా ల్లో ఉన్న ఈ సర్వే నంబర్ స్థలంను కొద్ది కొద్దిగా బడాబా బులు ఆక్రమించుకుంటున్నారు. ఇప్పటికే చాలా మంది చేతుల్లోకి వెళ్లింది. ఉన్న అతి కొద్ది స్థలం ను సైతం నొక్కే సేందుకు ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ స్థలం స్వాధీనం కొరకు అనేక కుట్రలు పన్నుతున్నా రు. ప్రభుత్వం ఆధీనంలో ఉన్న ఈ స్థలంను దశల వారి గా భూ బకాసురులు నొక్కేస్తునే ఉన్నారు. సొసైటీ ల పేరుతో అనేక మంది పెద్దలు ఇందులో వందలాది ఎక రాల స్థలం ను తమ కబంధ హస్తాల్లోకి తీసుకున్నారు. అనేక మంది సొసైటీల పేరుతో, పేద రైతు ల పేరుతో ప్ర భుత్వంకు దరఖాస్తులు చేసుకుని, అధకారుల అండ దండలు తో పట్టాలు చేసుకున్నారు. కొందరైతే ఈ స్థలం మాదీ అంటూ ఇళ్లను సైతం నిర్మించుకున్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ లో ఉ న్న లోసుగులను ఆసరాగా చేసుకొని అధికారులకు అం తో ఇంతో ముట్ట జెప్పి నకిలీ పత్రాలు సృష్టించి, అధికా రులను తప్పుదోవ పట్టించి తమ పేరుపై రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మరికొందరు సొసైటీల పేరుతో ప్రభుత్వం నుంచి ఆ స్థలంను అతి తక్కువ ధరకు తీసుకుని అధి కారులను బుకాయించి పట్టాలు చేసుకొని ఇళ్ల స్థలాలు గా మార్చి విక్రయిస్తున్నారు. ప్రస్తుతం ఈ స్థలంకు అదిక డిమాండ్ ఉంది. ప్రభుత్వం అనేక ప్రభుత్వ కార్యాల యాలను ఈ స్థలంలోనే నిర్మిస్తోంది. ప్రస్తుతం నూతన కలెక్ట రేట్ భవనం కూడా ఈ స్థలంలోనే నిర్మిత మవుతోంది. అయితే ఈ స్థలంకు అధిక డిమాండ్ ఉండడంతో పెద్దల కన్ను పడింది. ఈ భూములు కోట్లాది రూపాయ ల, విలువ పలుకుతున్నాయి. చాలా మంది పెద్దలు ఈ భూమి పై నజర్ పెట్టారు. దీనిని ఎలాగూ తమ కబంధ హస్తాల్లోకి తీసుకోవాలనే పోటీ పడుతున్నారు. ఇది వర కే అనేకమంది ఈ స్థలం పై నకిలీ పత్రాలు సృష్టించి రిజి స్ట్రేషన్ చేసుకున్న ఘటనలు కూడా కొన్ని వెలుగులోకి వచ్చాయి. కొందరు నాయకులు కటకటాల పాలు కూడా అయ్యారు. మరి కొందరు ఇందులో పట్టాలు చేసుకున్న నకిలీలు కోర్టు స్టేలతో కొనసాగుతున్నారు.

**పుట్టపర్తి శ్రీ భగవాన్ సత్యసాయి సేవాసమితి కి కేటా యించిన స్థలంపై కన్ను వేసిన నేతలు :** శ్రీ శ్రీ భగవాన్ పుట్టపర్తి సత్యసాయి సేవా సమితి వారు సత్యసాయి ఆర్గనైజేషన్ పేరు తో విద్య సంస్థను నెల కొల్పేందుకు ప్రభుత్వానికి స్థలం కోసం దరఖాస్తు చేసు కున్నారు. 1996లో అప్పటి కలెక్టర్ కు ఆ సేవాస మితి ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుంది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఓ ప్రముఖ వైద్యుడు ఆ సేవా సమితి కి అధ్యక్షుడి హోదాలో ప్రభుత్వానికి విద్యావిహార్ నెల కొల్పడానికి దరఖాస్తు చేశారు. అయితే ప్రభుత్వం బట్టి సావర్ గాం శివారులోని 72 సర్వే నంబర్ లో 13.31 ఎక రముల స్థలమును సత్యసాయి ఆర్గనైజేషన్ వారికి విద్యాసంస్థలు నెలకొల్పేందుకు ప్రభుత్వం కేటాయిం చింది. దాదాపు 40 నుంచి 50 ఎకరాలు స్థలం అవ సరమని వారు దరఖాస్తు చేసుకోగా అందులో నుండి కే వలం 13.31 ఎకరములు మాత్రమే ప్రభుత్వం కేటాయిం చింది. అది కూడా పలు షరుతులు, నిబంధనలు విధిం చి ఆ భామిని కేటాయించింది. 50 శాతం మంది పేదల కు ఇందులో ఉచిత విద్యను అందించాలని, దీనికి ప దివేల రూపాయలు చొప్పున ఎకరానికి ప్రభుత్వంకు చెల్లించాలని, నిబంధనలు విధించి కాల పరిమితిని సూ చిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో స త్యసాయి అర్గనైజేషన్ అనే సంస్థను ఏర్పాటు చేసి దా నికి స్థానిక ఓ ప్రముఖ వైద్యుడు డాక్టర్ ప్రకాష్ చైర్మన్ గా సత్యసాయి విద్యా విహార్ పేరుతో ఒక ట్రస్ట్ ని ఏర్పాటు చేశారు. అయితే ఆ ట్రస్టును అతి చాక చక్యంగా వ్యవ హరించి ఆ ప్రముఖ వైద్యుడు 1997 ఫిబ్రవరి 4 న తన కుటుంబ సభ్యులతో కూడిన శ్రీ సత్య సాయి విద్యా వి హార్ పేరుతో ట్రస్టును ఏర్పాటు చేశారు. అంతే కాదు ప్ర భుత్వం విధించిన నిబంధనను అనుసరించి రూ 10 వే ల చొప్పున ఎకరానికి చాలాన్ రూపంలో ప్రభుత్వానికి చెల్లించారు. మొత్తం 1, 37, 750 వేల రూపాయలను ప్ర భుత్వానికి చాలానా రూపంలో చెల్లించారు. దీంతో అ ప్పటి జిల్లా కలెక్టర్ 13. 31 ఎకరాలు స్థలం ను సత్యసా యి ఆర్గనై జేషన్ సంస్థకు కేటాయించారు. 1999 జులై 31న పది వేల రూపాయల ఎకరానికి చొప్పున ఎడ్యుకే షన్ ఇన్స్టిట్యూట్ ఫర్ సత్యసాయి విద్యా విహార ఆర్గ నై జేషన్ కు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అ యి తే శ్రీ సత్యసాయి సేవాసమితి ఆర్గనై జేషన్ ఆదిలా బాద్ చైర్మన్ గా కొనసాగుతున్న డాక్టర్ ప్రకాష్ 16- 2- 1999 లో మళ్లీ దరఖాస్తు చేసుకోగా అప్పటి ప్రభుత్వం జీవో ఎంఎస్ 602 ప్రకారం తేదీ 31- 7 -1999లో 13.31 ఎకరాల స్థలంను పదివేల రూపాయలకు ఎకరానికి చొ ప్పున పలు నిబంధనలు ప్రకారం కేటాయించింది. సత్య సాయి సేవా సమితి ఆర్గనైజేషన్ కు 13.31 ఎకరాలు స్థ లం కేటాయిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అయితే పుట్టపర్తి శ్రీ భగవాన్ సత్యసాయి సేవా సమితికి ఎలాంటి సంబంధం లేని శ్రీ స త్య సాయి విద్యా నికేతన్ పేరుతో మరో ట్రస్టును రిజిస్ట్రేషన్ చేసుకుని ఆ ప్రముఖ వైద్యుడు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, తిరిగి ఆ స్థ లం ను సత్య సాయి విద్యావిహార్ కు అప్ప గించాలని 2011లో అప్పటి కలెక్టర్ తో పాటు రాష్ట్ర రెవెన్యూ కమి షనర్ కు సైతం ఫిర్యాదులు చేశారు. అప్పటికి ఆ పా ఠశాలకు సంబంధించిన పక్కా భవనాన్ని నిర్మించ లేక పోయారు. దీంతో ప్రభుత్వం రెండు నెలలు గడువు వి ధించింది. ఆ గడువులోపు బిల్డింగ్ నిర్మించక పోవడం వల్ల ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. దీంతో చక చక అక్కడ బిల్డింగ్ నిర్మాణం చేపట్టారు. కానీ నిబంధనల మేరకు 50 శాతం మంది పేద విద్యార్థుల కు ఉచిత వి ద్యను అందించాలనే నిబంధనలను పాటించలేదు. దీం తో ట్రస్ట్ కు చెందిన కొందరు మళ్లీ ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. ఆ స్థలం శ్రీ సత్యసాయి విద్యా విహారకు చెందిం దని, అయితే ప్రముఖ వైద్యుడు తన కుటుంబ సభ్యుల పై రిజిస్ట్రేషన్ చేయించు కున్నారని, దానిని తాను ఆక్ర మించుకునే కుట్రలో ఉన్నారని, ప్రభుత్వం విధించిన ని బంధనలు ఏమాత్రం పాటించడం లేదని, రాష్ట్ర ప్రభు త్వానికి ఫిర్యాదు చేశారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ నుంచి ఆ భూమిని ప్రభుత్వం సత్యసాయి విద్యా నికేతన్ పేరిట చేసుకున్న రిజి స్ట్రేషన్ ను రద్దు చే స్తూ తమ ఆధీనం లో కి తీసుకోవాలని కలెక్టర్ కు, సీసీఎల్ నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. ప్రభుత్వం ఆ భూమిని ఆధీనంలోకి తీ సుకునేందుకు ప్రయత్నాలు కావడంతో అప్పుడే సత్య సాయి విద్యావిహార్ కు కేటాయించిన స్థలంలో సత్య సా యి విద్యాని కేతన్ పేరుతో ఒక పాఠశాల భవనంను ని ర్మించారు. శ్రీ సత్యసాయి విద్యా విహార్ కు కేటాయించిన స్థలమును ప్రముఖ వైద్యుడు పేరు మార్పు చేసి విద్యాని కేతన్ గా అధికారులను తప్పు దోవపట్టించి రిజిస్ట్రేషన్ చేయించుకుని పాఠశాల నిర్మించారని, ఆ ప్రముఖ వై ద్యునికి ప్రస్తుతం అందులో నిర్మించిన పాఠశాల కు, శ్రీ సత్యసాయి విద్యావిహార్ కు ఎలాంటి సంబంధం లేదని, దానిని వెంటనే ప్రభుత్వం తన కస్టడీలోకి తీసుకొనిసత్య సాయి విద్యావిహార్ కు అప్పగించాలని, సిసిఎల్ కు అ ప్పట్లో వినతి పత్రం సమర్పించారు. ఈ మేరకుప్రభుత్వం విచారణ జరిపి జుమ్మా పత్రిక ద్వారా 2-1-2014 లో ఆ స్థలంను తమ ఆధీనంలోకి తీసుకుంది. ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకున్న దృష్ట్యా సత్యసాయి విద్యాని కేతన్ ను నెలకొల్పిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ ప్రకాష్ దాని పై హైకోర్టు నుండి స్టే తీసుకొని వచ్చి ఆ పాఠశాలను ఇత రులకు అద్దె కు ఇచ్చారు. మొదట ప్రభుత్వం సొంత లా భాపేక్షకు ఆస్థలం వాడుకో రాదని, కేవలం సేవ కోసం వాడు కోవాలని 50 % విద్యార్థులకు ఉచిత విద్యను అం దించాలని, తదితర నిబంధనలు విధించి ఆ స్థలమును కేటాయించింది. అయినప్పటికీ ఆ స్థలం ను వ్యాపారా ని కి ఉపయోగించడం కలకలం రేపుతోంది. ప్రముఖ ఓ రాజకీయ నాయకుడు ఈ పాఠశాలను ఆ ప్రముఖ వై ద్యుని వద్ద అద్దెకు తీసుకొని కొన సాగిస్తున్నారు. ఈ స్థలంను సొంతం చేసుకోవ దానికి అనేక ప్రయత్నాలు చేసి నప్పటికీ ఆయన ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. స త్యసాయి విద్యాని కేతన్ ను వెంటనే ఖాళీ చేయాలని, ప్రభుత్వం ఈ స్థలమును తమ ఆధీనంలోకి తీసుకుం దని పేర్కొంటూ దానికి 2020లో మావల మండలం ఎమ్మార్వో ఆ పాఠశాల యజమాన్యానికి నోటీసులు జారీ చేశారు. అయినప్పటికీ ప్రభుత్వం ఆ స్థలంను తమ కస్ట డీ లోకి ఇంత వరకు తీసుకోలేక పోయింది. ప్రస్తుతం ఆ పాఠశాలను ఇతరులు అద్దెకు తీసుకొని కొన సాగిస్తు న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆ స్థలమును తమ ఆధీ నం లోకి తీసుకొని ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు కా నీ, కళాశాలలకు కానీ కేటాయించాలని స్థానికులు కోరు తున్నారు.

**బెడిసి కొట్టిన నేతల ప్రయత్నాలు :** బట్టిసావర్ గాం శివారం లోని 72 సర్వే నంబర్ లో ఉన్న శ్రీ సత్య సాయి విద్యా విహార్ కు కేటాయించిన 13. 31 ఎక రా లు స్థలంను నొక్కేసేందుకు అ నేక మంది నేతలు ప్రయత్నా లు ముమ్మరం చేశారు. ఈ స్థలం నుంచి జాతీ య రహదారి 44 నిర్మాణ పనులు జరగడంతో అందు లో కొద్దిగా స్థలం జాతీయ రహదారికి వెళ్ళింది. ప్రస్తు తం అక్కడ మిగిలింది 13 ఎకరాలు మాత్రమే. ఈ స్థలం ను నొక్కేయడానికి అనేక మంది నేతలు తీవ్ర ప్రయత్నా లు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఈ స్థలం నుండి జాతీ య రహదారి నిర్మాణం కావడం వల్ల ప్రస్తుతం ఆ స్థలం ధర కోట్లాది రూపాయలు పలుకు తుంది. నేతలు చేసిన ఆ ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. గతంలో మంత్రి గా కొ నసాగిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిలుకూరి రామచంద్రారెడ్డి ఈ స్థలంను ఎట్టి పరిస్థితుల్లో తన అధీ నంలోకి తీసుకోవాలని తీవ్ర ప్రయత్నాలు జరిపినట్లు ఆ పై విఫలమైనట్లు తెలిసింది. ఆ తర్వాత వచ్చిన ఎమ్మె ల్యే వామన్ రెడ్డి, ఆ తర్వాత వచ్చిన జోగు రామన్నల కన్ను కూడా ఈ స్థలం పై పడ్డట్లు తెలిసింది. వారు తమ ఆధీనంలోకి తీసు కోవడానికి అనేక ప్రయత్నాలు ఇది వరకే జరిపారు. అయినప్పటికీ వారి ప్రయత్నాలు ఫలిం చలేదు. అయితే ప్రస్తుతం కొందరు బిజెపి నాయకులు కూడా ఈ స్థలంను నొక్కేయడానికి ప్రయత్నాలు చేసిన ట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే ఇటీవల ఒక బీజే పీ నాయకుడు ఈ స్థలమును తన ఆధీనంలోకి తీసు కోవడానికి నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి స్థలమును కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరిపినట్లు సమాచారం. పలు వుర కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీ ల నాయకుల తో పాటు పలువురు ప్రముఖ వ్యాపారులు కూడా ఈ స్థలం ను నొక్కేయడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలు స్తోంది.

**ప్రభుత్వ స్థలం లేక వెనక్కి మళ్ళిన ప్రభుత్వ కళా శాలలు :** అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్న ఆదిలాబాద్ జిల్లా కేం ద్రంలో నెలకొల్పేందుకు ప్రభుత్వం పలు కళా శాల లను మంజూరు చేసింది. అ యితే ఇక్కడ ప్రభుత్వ స్థలం లేకపోవ డం వల్ల అవి వెనక్కి మళ్ళీ పోతున్నా యి. ఇదివరకే జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, గిరిజ న యూనివర్సిటీ కళాశాలలు మరికొన్ని యూనివర్సిటీ లు వెనక్కి మళ్ళీ పోయాయి. ఇలా మరికొన్ని కేంద్ర ప్ర భుత్వ సంస్థలు కూడా వెనక్కి మళ్ళీపోయినట్టు తెలు స్తోంది. ప్రభుత్వం సలాలు కేటాయిస్తే అనేక పరిశ్రమలు కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వం ఇటీవలే ఎయిర్ పోర్టును సైతం ఆదిలాబాద్ కు మంజూరు చేసిం ది. అదిలాబాద్ నుం డి వయా ఆర్మూర్ మీదుగా పటాన్ చేరు వరకు రైలు మార్గం మంజూరు చేసింది. దాని పను లు కూడా త్వరలోనే ప్రారంభమయ్యే అవకాశాలు కని పిస్తున్నాయి. దీనితో ఈ పనులు ప్రారంభ మైతే అదిలా బాద్ భూములకు మరింత డిమాండ్ పెరిగే అవకాశం ఉంది. అనేక పరిశ్రమలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. అయితే ప్రభు త్వ స్థలాలను కబ్జా చేసుకునేందుకు అనే క మంది తీవ్ర ప్రయత్నాలు జరుపుతున్నారు. అద్దె రూ పంలో తమ ధినంలోకి తీసుకొని నకిలీ పత్రాలు సృష్టిం చి వాటిని రిజిస్ట్రేషన్ చేసుకు నేందుకు విశ్వ ప్రయత్నా లు చేస్తున్నారు. అద్దే రూపంలో తీసుకొని వాటిని నొక్కే సేందుకు ప్రయత్నిస్తున్నారు.

## సికిల్ సెల్ వ్యాధి పట్ల జాగ్రత్త ఉండాలి : తిరుమల



ఆసిఫాబాద్, జులై 31 ప్రజాజ్యోతి : సికిల్ సెల్ వ్యాధి అలసట, నొప్పి, ఇన్ఫెక్షన్లు, స్ట్రోక్ వంటి లక్షణాలు కనిపిస్తాయని మిడ్-లెవల్ హెల్త్ ప్రొవైడర్ తిరుమల తెలిపారు. ఆ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా మండలం ఉల్లిపిట్టడోర్లి దంతనపల్లె గ్రామంలో పర్యటించి గ్రామస్తులకు ఆ వ్యాధి లక్షణాలను సూచించారు.సికిల్ సెల్ వ్యాధికి సంబంధించిన హెల్త్ కార్డులను గ్రామంలో కొందరికి అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సికిల్ సెల్ వ్యాధి (ఎస్ సిడి) అనేది ఎర్ర రక్త కణాలలోని హిమోగ్లోబిన్ ను ప్రభావితం చేసే ఒక వారసత్వంగా వచ్చే రక్త రుగ్మత. ఈ వ్యాధి ఉన్నవారిలో ఎర్ర రక్త కణాలు గట్టిగా, గొడ్డలి ఆకారంలో ఉంటాయని,ఇవి రక్త ప్రవాహాన్ని అడ్డుకుంటాయన్నారు. నొప్పి, ఇతర సమస్యలకు దారితీస్తాయని పేర్కొన్నారు. ఒకే జాతికి చెందిన వారిని, మేనరికం వివాహాలు చేసుకోవద్దన్నారు. రక్త సంబంధీకులు, దగ్గర బంధువుల మధ్య జరిగే వివాహాలు చేసుకున్నవారితోపాటు వంశపారంపర్యంగా నేత్ర సమస్యలు ఉన్న వారికి పుట్టే పిల్లలకు రెటీనా, కార్నియా, కంటి నరాలకు సంబంధించిన సమస్యలు వస్తాయని,బలహీనమైన దృష్టి, కంటిలో ఒత్తిడి పెరగడం, పగలు లేదా రాత్రి సమయాల్లో సక్రమంగా చూడలేకపోవడం వంటి సమస్యలూ వేధిస్తాయని, కార్నియాలో మచ్చలు, శుక్లాలు, గ్లకోమా, రెటినైటిస్ పిగ్మెంటోసా సమస్యలు తలెత్తే ముప్పు ఎక్కువ అన్నారు.

## పద్నాలుగు గ్రామాల ప్రజలకు న్యాయం చేయాలి

- పెండింగ్లో ఉన్న వంతెన నిర్మాణ పనులు పూర్తయ్యేలా చూడాలి



ఆసిఫాబాద్, జులై 31 ప్రజాజ్యోతి : ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుని గురువారం మర్యాదపూర్వకంగా వారి అధికారిక నివాసంలో కలిసిన జాతీయ మానవ హక్కుల కమిటీ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చైర్మన్ రాథోడ్ రమేష్. జిల్లాలోని కెరమెరి మండలం తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దు వివాదస్పద పద్నాలుగు గ్రామాల ప్రజల అభిప్రాయం మేరకు రాష్ట్ర ప్రభుత్వం వారందరికీ న్యాయం చేయాలని,తెలంగాణ రాష్ట్రంలోనే కొనసాగించాలని వినతి పత్రం అందజేయడం జరిగిందని, జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా ఛైర్మన్ రమేష్ పేర్కొన్నారు. కెరమెరి మండలంలోని అనర్పల్లి లక్మాపూర్ వాగులపై పెండింగ్లో ఉన్న వంతెన నిర్మాణ పనులు పూర్తయ్యేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. సానుకులంగా స్పందించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తాం అని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ

**జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

జైనూర్/సిర్పూర్ (యు) జులై 31(ప్రజాజ్యోతి) : రేషన్ కార్డుల కోసం ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని..అనివార్య కారణాలతో రేషన్ కార్డు రాని అరులైన లబ్ధిదారులందరికీ ప్రభుత్వం మంజూరు చేస్తుందని రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆహార భద్రత ..అదేవిధంగా సిర్పూర్ (యు)మండల కేంద్రంలోని మహాగంలో కొత్త రేషన్ కార్డు..పంపిణీ కార్యక్రమంలో పాల్గొని నూతన రేషన్ కార్డు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు. దారిద్ర్య రేఖకు దిగువనున్న నిరుపేద కుటుంబాలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో మొత్తం 8 వేల మందికి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జై నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ రావ్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాల నుంచి రేషన్ కార్డులు లేక అనేక మంది పేద ప్రజలు రేషన్ సరుకుల కోసం తీవ్ర ఇబ్బందులు పడ్డారని ..కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం చారిత్రాత్మకమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆజ్మీర శ్యాం నాయక్, ఆసిఫాబాద్ జాయింట్ కలెక్టర్ డేవిడ్, ఆర్డీఓ లోకేశ్వర్ రావ్, జైనూర్, సిర్పూర్ (యు),మండల తహసల్దార్‌లు అడ భీర్షావ్ ప్రహల్లాద్ రాథోడ్, జైనూర్ సహకార ఛైర్మెన్ కొడప హన్ను పటేల్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు షేక్ అబ్దుల్ ముఖిద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మెస్రం అంబాజీ రావ్, కనక గంగారాం, కొట్నక్ దౌలత్ రావు, అజ్జు లాల, హైదర్, ఉయిక చందన్షా, ఆత్రం దత్తు, రేషన్ కార్డు లబ్ధిదారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఆధునిక పద్ధతిలో లాభ పంటలు పండించేలా మళ్లించాలి

- పార్టీ విధేయులనె పదవి వరిస్తుంది
- ఆత్మ కార్యవర్గ ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ వెల్లడి





ఖానాపూర్ జూలై 31(ప్రజాజ్యోతి) : రైతులు ఆధునిక పద్ధతిలో లాభ పంటలు పండించేలా మళ్లించాలని ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు పార్టీలో విధేయులుగా ఉన్న వారిని పదవి వరిస్తుందని అన్నారు గురువారం మధ్యాహ్నం ఖానాపూర్ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో ఆత్మ కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు మొదట ఆత్మ చైర్మన్గా గాడ్పు సత్యనారా యణ(తోట సత్యం) అగ్రికల్చర్ అధికారిని సుజాతచే ప్రమాణ స్వీకారం కావించారు అనంతరం 20 మంది డైరెక్టర్లు పార్టీ వ్యక్తులు కాగా మిగతా నలుగురిలో వ్యవసాయ ఆత్మ ఉద్యోగులు ఉన్నారు మొత్తం 25 మంది చే ప్రమాణ స్వీకారం ఎమ్మెల్యే సమక్షంలో ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిశీలకులు రాంభూపాల్ లు ఉన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు పండించే పంటలకు ఆధుని కృతమైన పరికరాలను వివిధ సబ్సిడీల పై అందజేస్తున్నా వ్యవసాయ పనిముట్లను అందేందుకు కార్యవర్గం చర్యలు తీసుకోవాలని ఎప్పటికప్పుడు రైతుని మేలుకొలుపుతూ వారికి కష్ట నష్టాలు కలగకుండా మెలగాలని ఎమ్మెల్యే కోరారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఆత్మ అధికారులతో పాటు మండల పార్టీ అధ్యక్షులు ధోనికేని దయానంద్ మార్కెట్ కమిటీ చైర్మన్ భూషణ్ మాజీ జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు యూసుఫ్ ఖాన్ మాజీ మున్సిపల్ చైర్మన్ లు అంకం రాజేందర్ రాజురా సత్యం కావలి సంతోష్ కుమార్ మధిరె సత్యనారాయణ బాలసంకుల రాజేందర్ మాజీ ప్రజా ప్రతినిధులు మండల పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలో బీసీలకు స్థానమెక్కడ

**– బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఉపాధ్యక్షుడు సత్యనారాయణ సాగర్**



**దేవరకద్ర జులై 31 ప్రజా జ్యోతి** బీసీలకు బీజేపీలో స్థానం లేకుండా చేయడం,విస్మరించే ప్రయత్నాలు చేయడం ఆ పార్టీ అగ్రనేతలకు తగదని ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఉపాధ్యక్షుడు సత్యనారాయణ సాగర్ అన్నారు. ఆయన గురువారము నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుని పర్యటనలో భాగంగా అతని ముందు రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్ ని అవమానకరంగా గోబ్యాక్ అంటూ నినాదాలు చేయడాన్ని వెనుక ఉండి చేయించినటువంటి ఎంపీ డీకే అరుణ కు భవిష్యత్తులో బీసీల నుంచి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు.బీజేపీ రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్ కు మూడుసార్లు మహబూబ్ నగర్ ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం వచ్చిన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారికి అవకాశం ఇచ్చి తప్పుకున్న సంగతిని మరిచిన మీరు భవిష్యత్తులో మళ్లీ ఇటువంటి సంఘటనలు జరిగినా బీసీ ల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని సత్యనారాయణ సాగర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ దేవరకద్ర అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ సాగర్, నాయకులు రాములు యాదవ్ ఉష అన్న నేత కార్మికుడుమరియు మహేంద్ర నరేష్ యాదవ్ వంశీ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు





నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని ఎల్లమ్మ కుంట జ్యోతి బాపూలే బాలికల గురుకుల పాఠశాలలో లయన్స్ క్లబ్ మఖ్తల్ భీమా ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించినట్లు అధ్యక్షుడు సత్యాంజనేయులు తెలిపారు. ప్రోగ్రాం చైర్మన్ డాక్టర్ లయన్ మణికంఠ గౌడ్, కో చైర్మన్లు లయన్ డాక్టర్ రాజేష్ గౌడ్,లయన్ డాక్టర్ అశోక్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించి తగు జాగ్రత్తలు వివరించారు. అనంతరం వైద్య శిబిరంకు సహకరించిన డాక్టర్ తిరుపతి, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీధర్ లను శాలువా, మెమొంటోలతో సత్కరించారు. ఈ సందర్భంగా గురుకుల ప్రిన్సిపాల్ రేవతి లయన్స్ క్లబ్ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి ఆడెం సత్యనారాయణ,జోన్ చైర్మన్ సూగురు జైపాల్ రెడ్డి, డాక్టర్ శ్రీరామ్, జాయింట్ సెక్రటరీ మామిళ్ల పృథ్వీరాజ్, సీనియర్ సభ్యులు కర్ని స్వామి, గవినోళ్ల జైపాల్ రెడ్డి, ఆంబాదాస్, రఘు ప్రసన్న భట్, కట్టా వెంకటేష్, కొండా విజయ్, శరణప్ప, వాకిటి రమేష్, భార్గవ్ రాణా, హెల్త్ సూపర్ వైజర్ నిహారిక విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారికి 108 కళ శాల నీటితో అభిషేకం





**దేవరకద్ర జులై 31 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలోని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద 9వ వార్షికోత్సవం సందర్భంగా రెండవ రోజు అయినా గురువారము వాసవి మాతాకు ఆర్యవైశ్య సంఘం మహిళలు 108 కళాశాల నీటితో అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు హరి శంకర శర్మ అమ్మవారికి ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేసి పట్టు వస్త్రాలతో పూలతో అలంకరణ చేశారు. తదుపరి ఆలయ ప్రాంగణం వద్ద మహిళలు కుంకుమార్చన కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో కన్నయ్య దంపతులు ఆనంద్ దంపతులు హరికాంత్ దంపతులు, సాయిబాబా దంపతులు కిషోర్ దంపతులు రఘు దంపతులు నరేష్ దంపతులు వెంకట్రాములు దంపతులు గిరి శంకర్ దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేసిన మున్సిపల్ కమిషనర్



**దేవరకద్ర జులై 31 ప్రజా జ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో గురువారం కాంగ్రెస్ నాయకుడు ఆది హనుమత్ రెడ్డి ఇంటి సమీపంలో లాల్ కోట శిరీష అనే మహిళకు సంబంధించి మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. ప్రభుత్వము మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూజ చేసేందుకు లబ్ధిదారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీతానాయక్. గోవర్ధన్ రెడ్డి సయ్యద్ ఫారక్ అలీ కొండ అంజన్ కుమార్ రెడ్డి రవికుమార్ రామాంజనేయులు రాము రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను త్వరతగతిన పూర్తిచేయాలి



**వనపర్తి ప్రతినిధి, జులై 31 (ప్రజా జ్యోతి):** జిల్లాలో ఎంపీ లాడ్స్ నిధుల తో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను త్వరతగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టర్ తన ఛాంబర్ లో 2018 నుంచి ఇప్పటివరకు ఎంపీ లాడ్స్ కింద మంజూరైన నిధులు చేపట్టిన పనులపై అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య తో కలిసి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎంపీ లాడ్స్ నిధుల కింద జిల్లాలో వివిధ ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్వాడి భవనాలు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు సంబంధించిన పనులు చేపట్టినట్లు తెలిపారు. ఎంపీ లాడ్స్ నిధులతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఇప్పటికే ప్రారంభించి అసంపూర్తిగా ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని పి ఆర్ ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. ఇంకా ప్రారంభించని లేదా అవసరం లేని పనులను రద్దు చేయడానికి ప్రతిపాదనలు పెట్టాలన్నారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ కార్యనిర్వాహక ఇంజనీర్ మల్లయ్య, ప్రణాళిక శాఖ అధికారి ఖగవాన్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాబోయ్ ఇవేమి శునకాలు



**దేవరకద్ర జులై 31 ప్రజా జ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో శునకాలు పెరిగిపోవడంతో ప్రజలు వాహనదారులు నడవడానికి ఇబ్బందికరంగా ఉన్నది. బాబోయ్ ఇవేమీ శునకాలు అంటూ ప్రజలు బయందోళనకు గురవుతున్నారు. స్థానిక తాహ సిల్దార్ కార్యాలయం సమీపంలో అలాగే పాత బస్టాండ్ ఏరియాలో ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయ సమీపము వద్దా వివిధ వాడలో శనకాలు విపరీతంగా పెరిగిపోవడంతో గుంపులు గుంపులుగా తిరుగుతూ ప్రజలను వాహనదారులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఇటీవల శునకాల దాడిలో చాలామంది యువకులు గాయపడడం జరిగిందని అందుకు అధికారులు శ్రద్ధతీసుకొని చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పాఠశాలలో విద్యార్థులకు ఐరన్ మాత్రలు పంపిణీ



**దేవరకద్ర జులై 31 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో గురువారము వివిధ పాఠశాలలో అంగన్వాడి ఉపాధ్యాయులు ఆశా వర్కర్లు విద్యార్థులకు ఐరన్ మాత్రలు పంపిణీ చేశారు. ప్రతి విద్యార్థి కూడా ఐరన్ మాత్రలు తప్పనిసరిగా చేసుకోవాలని వైద్యాధికారులు కోరారు. విద్యార్థులు ఐరన్ మాత్రలు తీసుకోవడం వల్ల బలం శక్తి మరింత పెరుగుతుందని వైద్య అధికారులు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చదువు కంటే కొట్టుడే ఎక్కువ గురుకుల పాఠశాలలో

**– పిల్లవాడి చెవిలో రక్తం వచ్చే విధంగా కొట్టిన పిఈటి – ప్రిన్సిపాల్ పిల్లలను రూమ్ లోకి తీసుకొని కొడుతున్నాడు**

**– పిల్లలను ఒక గంటన్నర మోకాళ్ళ మీద కూర్చోపెట్టిన పీఈటి – జాబ్ భార్యది డ్యూటీ భర్తది**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 31:** చదువు కంటే కొట్టుడే ఎక్కువ మాకొద్దు బాబోయ్ ఈ హాస్టల్లు అంటున్న విద్యార్థులు ఇది ఎక్కడో జరిగింది అనుకోవడం పొరపాటు ఇది జోగులాంబ గద్వాల జిల్లాలో అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల బాలుర గురుకుల పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులనూ ఎన్ని ఇబ్బందులు పెడుతున్నారంటే వివరించడానికి వర్ణనాతీతంగా ఉంది వివరాలలోకి వెళితే హాస్టల్లో ఉన్నటువంటి పిల్లలను ప్రిన్సిపల్ సురేష్ ఒక్కొక్కరిని డార్మెటరి రూమ్లో దొరికించుకుని తనకు ఇష్టంవచ్చిన విధంగాచితకబాదుతున్నాడు పిల్లలు ఎంత బ్రతిమలాడి అడుక్కున్నాఏడ్చిన తనకిష్టం వచ్చిన విధంగా కొడతాడు గడచిన వారం లో ఒక విద్యార్థిని కొడితే ఆపిల్లవాడు తన తండ్రికి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చినాడు అతని తండ్రి వచ్చి ఆరా తీయగా చాలా ఎక్కువగా కొట్టాడని తెలుసుకున్నాడు నేను పోలీస్ స్టేషన్లో కేసు పెడతా నాకుమారుని కొట్టడానికి నీకు ఎవరు హక్కుఇచ్చారు అనీ కోపం కాగా మాట్లాడితే అప్పుడు వచ్చి పొరపాటు అయిందని ప్రిన్సిపాల్ చెప్పినాడు అయినా కొట్టడం మాత్రం ఈ స్కూల్లో ఆగడం లేదు ఇంతకుముందు కూడా ఇదే జరిగింది అయినప్పటికిని అప్పుడు అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోలేదు ఈ ప్రిన్సిపల్ చదువు చెప్పించుట కంటే పిల్లలను హింసించి కొట్టించడంలోనే ఎక్కువ మొగ్గు చూపుతాడు ఇది జరిగిన దృష్టిలో ఉంచుకొని సోమవారం రోజు ఉదయం 5 గంటల నుండి పిల్లలందరినీ పీఈటి రవి ప్రకాష్ మోకాళ్ళ మీద గంటన్నర కూర్చోబెట్టి చేతులు పైకి ఎత్తమని చెప్పి ఎవరైనా పొరపాటున చేతులు దింపిన మోకాలు నోస్తున్నాయి సీసీ రోడ్డు మీద ఉన్న ఇసుకరాళ్లు గుచ్చుకొని రక్తం వచ్చి బాధ కలిగి పక్కకు ఒరిగిన వారి పరిస్థితి ఇంకా గోరంగా ఉంటది పిల్ల వాడిని కొడితే ఎంత ఏడ్చినా వదలడట ఎవ్వరికి చెప్పుకోవాలో కూడా అర్థం కానీ స్థితిలో ఉంటున్నామని పిల్లలు తెలియజేశారు ఒకవేళ ఎవరైనా తల్లిదండ్రులకు చెబితే వాళ్లకూ డబల్ పనిష్మెంట్ ఉంటదని అని పిల్లలకు వార్నింగ్ ఇచ్చిభయపెడుతున్నాడని విద్యార్థులుచెప్పారు.







**గడచిన రెండు రోజుల క్రితం అదే**

పిఈటి ఆరవ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు ఉదయం 7 గంటల సమయంలో టిఫిన్ చేయడానికి వెళుతున్న ఇద్దరినీ కొడితే చెవిలో రక్తం ఒకరికి వచ్చేలాగా కొట్టి నవ్వుకుంటూ డాక్టర్ దగ్గరికి తీసుకెళ్లాడు సదరు విద్యార్థిని ఎవరికి చెప్పవద్దని డాక్టర్ గా పనిచేస్తున్న బీసన్న భయపెట్టినాడు బీసన్నకు బెదురుకొని ప్రభుత్వ ఆస్పటల్ డాక్టర్ స్కూల్ లోకి వచ్చినప్పుడు దగ్గరికి వెళ్ళినప్పుడు చెవిలో రక్తం కారిన విద్యార్థి ఊరికనే రక్తం కారింది సార్ అని డాక్టర్ దగ్గర చెప్తే టాబ్లెట్స్ ఇచ్చారు పక్కలో ఉన్న కొంతమంది విద్యార్థులు ధైర్యం చేసి ఆపిల్లాడికి ఊక రక్తం రాలేదు సార్ కొడితే వచ్చిందని అక్కడ ఉన్న ఏఎన్ఎం కు తెలియజేశారు ఆమేడం కలుగజేసుకొని ఉన్నది చెప్పుపో డాక్టర్ తో అంటే అప్పుడు వెళ్లి చెప్తే మరి మందులు మార్చి ఇచ్చారు ఈ విషయం పిల్లాడి తండ్రికి సాయంత్రం 5 గంటలకు తెలిస్తే ఇంటికి తీసుకు వెళ్లడం జరిగింది.ఈ డాక్టర్ గా పని చేస్తున్నటువంటి బీసన్న డాక్టర్ ట్రైనింగ్ చేయలేదు భార్య సర్టిఫికెట్ మీద ఇక్కడ డ్యూటీ చేస్తూ నేను లోకల్ ఇటిక్యాల గ్రామం నాది అని ఏది చేసినా నడుస్తదని ఇష్టం వచ్చిన విధంగా ప్రవర్తిస్తున్నాడు ఈయన చేస్తున్న పనుల గమనించిన మాజీ ప్రిన్సిపల్ బిసన్నను తొలగించినాడు ఆప్రిన్సిపల్ ట్రాన్స్ఫర్ కాగా ఇప్పుడున్న ఉన్న సురేష్ ప్రిన్సిపల్ మరల తీసుకున్నాడు.నకిలీ డాక్టర్ బిసన్న విషయానికి వస్తే సిపింగ్ పనిచేయడానికి వచ్చే పని వాళ్ళను బందు చేసి పిల్లలను లెట్రిన్లు కడిగించడం బండలు కడిగించడం మొత్తం శుభ్రం చేయించడం పని కల్పించుకున్నాడు ఎందుకంటే ఇవన్నీ చేస్తే ప్రిన్సిపల్ కు డబ్బులు మిగిల్చడానికి తల ఒక భాగం పంచుకొనూ ఒక మార్గం ఏర్పరిచాడు జూన్ నెలలో మొత్తం పిల్లలతోనే పని చేయించాడు పారిసుద్య కార్మికులు లేకుండానే అని పిల్లలు తెలియజేశారు ఈ వ్యవహారాలన్నీ సినిమా హీరోలు బౌన్సర్లను పెట్టుకున్నట్టు ఈయన ఈ స్కూల్లోనే డాక్టర్ పీఈటిని ముందు పెట్టి నడిపిస్తున్నాడు ఎవరైనా అడగడానికి వెళితే గేట్ దగ్గర ఉన్న వాచ్మెన్ తోని ఈ హాస్టల్లో మీరు ఎవరు అడిగి ప్రశ్నించడానికి వీలు లేదు ఎవరైనా అలా అడిగితే మీ మీదనే కేస్ అవుతుందని గురుకుల సెక్రటరీ అలుగు వర్షిని తెలియజేశారని వారితో హెచ్చరిక జారీ చేస్తున్నాడు ఎందుకంటే ఎవరు అడిగే నాథుడు లేదు కదా గడచిన కొన్ని సంవత్సరాల క్రితం ఒక పిల్లవాడు చనిపోతే నేటికీ ఎందుకు చనిపోయాడో తెలువలేదు ఈస్కూల్లో ఎంతో కొంత పద్ధతిగా నడిచిందంటే జి ఎస్ రవీందర్ ప్రిన్సిపల్ గా ఉన్నప్పుడు తిరుపతయ్య పని చేసినప్పుడు మాత్రమే చక్కగా నడిపారని విద్యార్థుల తల్లిదండ్రులు తెలియజేస్తున్నారు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మెస్ చార్జీలు డబల్ చేసి పిల్లలకు మంచి ఆహారం అందించాలని ఉద్దేశంతో బిల్లులు పెంచారు కానీ ఈ కీచక ప్రిన్సిపల్ ఎప్పటినుండో ఈ పాఠశాలలో ఉండినవాడు కాబట్టి ఇంతకుముందు కంటే ఇంకా తక్కువగా ఒక పద్ధతి ప్రకారం లేకుండా అన్నిట్లో మిగిల్చుకోవడానికి అలవాటు పడ్డాడు ఆదివారం రోజు ఉదయం టిఫిన్ లో భాగంగా చపాతీలు కనీసం మూడు ఇంచులు కూడా లేనిదే అరచేతి సైజులో మాత్రమే చేసి ఒక్కరికి రెండు వేసి ఎవరైనా మళ్లి అడిగితే కొట్టడానికి ఒకరిని అక్కడ పెట్టి ఉంటాడు అని పిల్లలు తెలియజేశారు పిల్లలకు గవర్నమెంట్ వసతులు కల్పిస్తున్న బిల్లులు పెంచిన ఇలాంటి వారు ఉన్నంతవరకు పిల్లలకు న్యాయం జరగదు ఇప్పుడైనా పై అధికారులు చర్యలు తీసుకొని ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకొని పిల్లలకు మంచి చేస్తారని ఇంకా వేరే టీచర్లు దౌర్జన్యనికీ అన్యాయానికి పాల్పడకుండా ఉంటారని కోరుకొనుచున్నాము ఒకవేళ వీరి మీద చర్యలు తీసుకోకపోతే స్థానిక నాయకులతో కలిసి త్వరలోనే విద్యార్థుల తల్లిదండ్రులము అందరంకలిసి ఒక కార్యాచరణ ప్రకటిస్తామని తెలియజేస్తున్నారు.ఇటి వారి మీద చర్యలు పై అధికారులు తీసుకుంటారా లేదా అనేది వేచి చూడాలి.

# విగ్రహాల ధ్వంసానికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్పైకు వినతిపత్రం



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 31 (ప్రజా జ్యోతి):** నారాయణపేట పట్టణంలో గణేష్ విగ్రహాలను తయారు చేస్తున్న చోటే కొందరు హిందూధర్మ విద్వేషులు ధ్వంసం చేయడం జరిగింది. గణేష్ ఉత్సవాలు సమీపిస్తున్న సమయంలో మతకలాలు సృష్టించడం కోసం హిందూ ధర్మంపై ద్వేషంతో గణేష్ విగ్రహాలపై రాళ్లు విసరడం,విగ్రహాలను ధ్వంసం చేయడం ప్రతి సంవత్సరం జరుగుతుంది. గత సంవత్సరం మఖ్తల్ లో ఈ సంవత్సరం నారాయణపేటలో జరిగింది కావున దయచేసి అట్టి విద్రోహులను తక్షణమే గుర్తించి శిక్షించగలరని, మళ్లీ ఇలాంటివి జరిగితే చర్యలు చాలా తీవ్రంగా ఉంటాయని హెచ్చరిస్తూ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మఖ్తల్ ఎస్సై రేవతికి విశ్వ హిందూ పరిషత్ బజరంగ్ దళ్ సభ్యులు పలు అంశాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు కే సత్యనారాయణ గౌడ్, పట్టణ గౌరవ అధ్యక్షులు తోక హనుమంతు,కార్యదర్శి మల్లికార్జున్, బజరంగ్ దళ్ నారాయణపేట జిల్లా సాహ సంయోజక్ భీమేష్, ప్రఖండ సంయోజక్ రాహుల్, మూర్తి, రామాంజనేయులు, నాగరాజు, రాము, అక్షయ్, శివ, పరశురాం, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగం అంటే సేవ.. అరవింద్ జీవితం అందరికీ ఆదర్శం

- ఏడిఇ అశోక్ కుమార్



**హసన్‌పర్తి, జులై-31 (ప్రజా జ్యోతి):** నలభై ఏళ్ల సేవా ప్రస్థానం.. అందరి హృదయాలను గెలుచుకున్న వ్యక్తిత్వం... విద్యుత్ సంస్థలో నాలుగు దశాబ్దాలుగా అంకితభావంతో పనిచేసిన పెండ్యాల అరవింద్ పదవీ విరమణ వేడుక గురువారం ఎర్రగట్టు సమీపంలోని ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఏడిఇ పి.అశోక్ కుమార్ మాట్లాడుతూ, ఉద్యోగం అనేది కేవలం బాధ్యత కాదు, అది సమాజానికి సేవ చేసే అవకాశం. విరామం ప్రతి ఉద్యోగి జీవితంలో తప్పనిసరి. అరవింద్ క్రమశిక్షణ, నిబద్ధతతో అందరికీ ఆదర్శంగా నిలిచారు అని అన్నారు. కార్యక్రమానికి ఏఈ సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఏఈ శిరీష్, హసన్‌పర్తి సెక్షన్ ఏఈ తరుణ్, చింతగట్టు రూరల్ సెక్షన్ లైన్ ఇన్స్పెక్టర్ రౌతు రమేష్, లైన్మెన్ శ్రీనివాస్, మల్లికార్జున్, ఏఎల్ఎం మారం రమేష్, ఎండి వాజిద్ తదితరులు పాల్గొని అరవింద్‌కి ఘనంగా సన్మానం చేసి, భవిష్యత్ జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు.

# ఇంటింటి సర్వేలో మార్పులు, చేర్పుల సవరణ - ఆర్డివో వెంకన్న



**స్టేషన్ ఘనపూర్, జూలై 31 (ప్రజాజ్యోతి) :** రెవెన్యూ డివిజనల్ అధికారి ఘనపూర్ స్టేషన్ డి.యస్.వెంకన్న గురువారం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయము నందు శాసనసభ నియోజకవర్గం 099- ఘనపూర్ స్టేషన్ ఘనపూర్ పరిధిలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతొ సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో కేంద్ర రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధానాధికారి ఆదేశాలు, జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఓటరు జాబితా తాజ పరుచట కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే చేపట్టనున్నారు. కార్యక్రమంలో భాగంగా సర్వే సిబ్బంది ఇంటింటికి వచ్చిన సమయంలో ప్రతి ఒక్కరూ వారి వివరములను సరి చూసుకొని ఏమైన సవరణలు లేదా మార్పులు లేదా క్రొత్తగా చేర్పులు ఉంటే పూర్తి ఆధారాలతో సర్వే సిబ్బందికి సహకరించాలని వారు కోరారు. అలాగే అట్టి సర్వేకు సంబంధించిన తేదీలను మేము అధికారిక ప్రకటణల ద్వారా నియోజకవర్గ ప్రజలకు తెలియజేస్తామని వారు వివరించారు. అలాగే ఒకే బూత్‌లో 1200 మంది పైగా ఓటర్లు ఉన్న పోలింగ్ బూత్ లను గుర్తించి మరొక క్రొత్త పోలింగ్ బూత్ ను ఏర్పాటు చేయనున్నట్లు వారు తెలిపారు. అలాగే ప్రతి బూత్ స్థాయిలొ రాజకీయ పార్టీల తరపున ఒక బూత్ లెవెల్ ఏజెంట్ ( బి.ఎల్.ఏ ) ఉండేలా చూసుకొని ఎన్నికల సంబంధిత కార్యక్రమాలకు సిబ్బందితో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ వెంకటేశ్వర్లు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సిబ్బంది సీనియర్ సహాయకులు శ్రీప్రియ, కంప్యూటర్ ఆపరేటర్ మహిపాల్ రెడ్డిలు, తెల్లాకుల రామకృష్ణ, కొలనుపాక శరత్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులందరికి తీజ్ పండుగ ముందస్తు శుభాకాంక్షలు

మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**రాయపర్తి జులై 31 ప్రజాజ్యోతి :** తీజ్ పండుగ సందర్భంగా ముందస్తు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీజ్ పండుగ ప్రారంభం అయిన సందర్భంగా రాష్ట్రము లోనీ గిరిజన ప్రజలకు గురువారం ముందస్తుగా తీజ్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన. రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎస్ఆర్ ఆర్ఫౌండేషన్ చైర్మన్ బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్ గిరిజనులందరూ ఆనందోత్సాహాల మధ్య తీజ్ పండుగ ఉత్సవాలు నిర్వహించుకోవాలని కోరారూ.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి జూలై 31 ప్రజా జ్యోతి :** బోయినపల్లి సురేందర్ రావు కూతురు వివాహం గురువారం హైదరాబాద్‌లోని ఓం కన్వెన్షన్ హాల్లో జరగగా ఈ వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాలలో ముగిసిన ఇంటర్ స్పాట్ కౌన్సిలింగ్

- ప్రిన్సిపాల్ ఎస్ సరిత
- ధ్రువీకరణ పత్రాల పరిశీలన విద్యార్థినులకు సీట్ల కేటాయింపు



**రాయపర్తి జులై 31 ప్రజాజ్యోతి :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల, రాయపర్తిలో 2025డ2026 విద్యా సంవత్సరానికి గానూ ఇంటర్ మొదటి సంవత్సరంలో స్పాట్ కౌన్సిలింగ్ గురువారం నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్ కి 89 విద్యార్థులు తమ ధ్రువపత్రాలతో హాజరు అయ్యారు. ధృవీకరణ పత్రాల పరిశీలన అనంతరం ఎంపీసీ లో 6, బిపిసి లో 9 సీట్లు భర్తీ చేయడం జరిగింది. ఈ స్పాట్ కౌన్సిలింగ్ లో కళాశాల ప్రిన్సిపల్ ఎస్ సరిత,వైస్ ప్రిన్సిపల్ కె.లీల సిహెచ్ సృజన, ఎం కళమ్మ మరియు కమిటీ మెంబెర్స్ పాల్గొన్నారు.

# ఎంపీడీవో వేణుగోపాలరెడ్డికి ఉపాధి సిబ్బంది ఘనసన్మానం



**మరిపెడ, జూలై 31 (ప్రజాజ్యోతి) :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల ఎంపీడీవో వేణుగోపాల రెడ్డి నీ జాతీయ గ్రామీణ ఉపాధి సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గురువారం మరిపెడ మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది పాల్గొని ఆయనను శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ భీమ్లా నాయక్, ఇసీ నరేష్, టి ఏ నెహ్రు, బిటిఏ సురేష్, సంతోష్, రమేష్,రాజేష్, కంప్యూటర్ ఆపరేటర్లు ఉమా, చైతన్య, ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ మండల అధ్యక్షులు వెంకట మల్లు, కార్యదర్శి రాయల రవి,ఫీల్డ్ అసిస్టెంట్లు డిఎస్ రవి, సోమ నాయక్, వెంకన్న, నరేష్, మోహన్, ఉప్పలయ్య, చింతయ్య, రవి,రమేష్,వీరన్న,శ్రీకాంత్, మహేష్, విజయ్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో విద్య, వైద్యానికి ప్రాధాన్యత






**దామెర, జులై 31 (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో విద్య వైద్యానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, దళిత బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అభివృద్ధికి కృషి చేస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. దామెర మండలం ఊరుగొండ గ్రామంలో 20 లక్షల ఎన్‌హెచ్ఎం నిధులతో నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆరోగ్య ఉప కేంద్రంను గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో కలిసి పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. అంతకు ముందు వనమహోత్సవంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పల్లె దవాఖానలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభు త్వం ప్రణాళిక బద్ధంగా రాష్ట్ర అభివృద్ధికి విద్యా వైద్యానిక ప్రాధాన్యత నుంచి ప్రజలందరికీ నాణ్యమైన విద్య మెరుగైన వైద్యం అందించి వారి ఆర్థిక పరిస్థితిని మెరుగు పరుస్తున్నదని అన్నారు. పల్లె దవాఖానలో అన్ని రకాల రక్త పరీక్షలు చేస్తారని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రైవేట్ దవాఖానాలకు వెళ్లి మీ కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసుకోవద్దని ప్రభుత్వ దావకానాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత పాలకుల దోపిడితో అధిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ అప్పుల రాష్ట్రంగా మారి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజార్చారని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మాటలకు పరిమితం కాకుండా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సర్దుబాటు చేసుకుంటూ అంచల వారిగా ప్రాధాన్యత క్రమంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో అభివృద్ధి చేయడంతో పాటు వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని వసతులను కల్పించడం జరుగుతుందని, కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించేందుకు పేద విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేసి ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు ఆరోగ్యాన్ని అందించేందుకు రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా సేవలు అందించడంతో పాటు ముఖ్యమంత్రి సహాయ నిధులను ఆదుకోవడం జరుగుతుందని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజల్లో ఉన్న ఆలోచన తొలగిపోయేలా ప్రభుత్వ పాఠశాలలను అన్ని వసతులతో అభివృద్ధి చేయడం జరిగిందని ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకొవాల్నని ప్రజలను కోరారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పాలకులు విద్యార్థుల సంక్షేమం, పేద బడుగు బలహీన వర్గాల ఆరోగ్యాన్ని పట్టించుకోలేదని, ప్రభుత్వం ఏం చేసింది ఈ ప్రభుత్వం ఏం చేస్తుంది అనేది ప్రజలే ఆలోచించాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# ములుకనూరు సహకార సంఘం సేవలు భేష్

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్





**భీమదేవరపల్లి,జూలై 31 (ప్రజా జ్యోతి) :** ములుకనూరు పాల డెయిరీ, సహకార బ్యాంకును సందర్శించిన హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్. గురువారం మండలంలోని ముల్కనూర్ సహకార సంఘాన్ని, మహిళా సక్రుషి డైరీలను సందర్శించిన జిల్లా కలెక్టర్ సంఘాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ములుకనూరు మహిళా సహకార సంఘం ద్వారా నిర్వహిస్తున్న పాల డెయిరీ నిర్వహణ, అదేవిధంగా ములుకనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం అందిస్తున్న సేవలు బాగున్నాయని అన్నారు. పాల డియిరీని సందర్శించిన కలెక్టర్ మహిళా సహకార సంఘం ఆధ్వర్యంలో డెయిరీ ఎప్పుడు ప్రారంభించారు, ఎంత పెట్టుబడి, ఎలాంటి వనరులతో ప్రారంభించారు, గ్రామాలలో పాల సేకరణ ఎలా చేస్తారని, సేకరించిన పాల క్వాలిటీని ఎలా పరీక్షిస్తారని, రవాణా సదుపాయాలు, ప్రాసెసింగ్ ఏ విధంగా చేస్తుంటారని, రోజువారీగా ఎన్ని వేల లీటర్ల పాల సేకరణ జరుగుతుందని, మహిళా సంఘాల ప్రతినిధులకు ఎంత ప్రయోజనం కలుగుతుందని, ఏయే ప్రోడక్టకు లాభాలు వస్తుంటాయని డెయిరీ జీఎం భాస్కర్ రెడ్డిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డెయిరీ నిర్వహణకు సంబంధించిన అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులతో కలిసి కలెక్టర్ వీక్షించారు. డెయిరీలో గ్రామాల వారీగా సేకరించిన పాలను ఏ విధంగా పాశ్చరైజేషన్, శీతలీకరణ, పాల ప్యాకెట్ల తయారీ భాగాలు, రవాణా వాహనాలను కలెక్టర్ పరిశీలించి వాటిని వివరాలను జిఎం భాస్కర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం భీమదేవరపల్లి గ్రామంలో పాల సేకరణ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ కేంద్రం ద్వారా రోజుకు ఎన్ని లీటర్ల పాల సేకరణ జరుగుతుంది, పాల నాణ్యతను పరీక్షించే విధానం, పాడి రైతులకు బిల్లుల చెల్లింపు గురించిన వివరాలను పాల సేకరణ కేంద్రం నిర్వహిస్తున్న మహిళలను కలెక్టర్ మాట్లాడి వాటి వివరాలను తెలుసుకున్నారు. అదేవిధంగాములుకనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం ను సందర్శించిన జిల్లా కలెక్టర్ అక్కడికి వచ్చిన రైతులతో మాట్లాడారు. ఈ బ్యాంకు ద్వారా ఎన్ని రకాల లోన్లు ఇస్తున్నారని, లోన్ రికవరీ ఎలా చేస్తుంటారని, సేవింగ్స్ చేస్తున్న ఖాతాదారులకు ఎలాంటి సౌకర్యాలు అందిస్తున్నారని కలెక్టర్ అడగగా జీఎం రామ్ రెడ్డి, సీనియర్ మేనేజర్ వెంకటేశ్వరరావు సహకార సంఘం ద్వారా అందిస్తున్న సేవలను పవర్ ప్రజెంటేషన్ ద్వారా వాటి వివరాలను తెలియజేశారు. సహకార రంగంలో దశాబ్దాలుగా మహిళా డెయిరీ, సహకార గ్రామీణ పరపతి సంఘం విజయవంతంగా సాగుతుండడం పట్ల కలెక్టర్ సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. ఈ స్ఫూర్తితోనే పరకాల మహిళా డెయిరీ చేస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మహిళా డెయిరీని సందర్శించారు. ఈ సందర్భంగా డి ఆర్ డి ఓ మేన శ్రీను, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, తహసీల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, మహిళా సహకార సంఘం డైరెక్టర్లు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు అండ ఎస్ఆర్అర్ శ్రీనివాసరెడ్డి

- తిరుమల పెల్లిలో ట్రై సైకిల్ బ్యాటరీ కోసం ఆర్థిక సహాయం
- కోలన్ పెల్లిలో ఆరూరి నరసయ్య కుటుంబానికి బియ్యం నిత్యాసరాలు పంపిణీ






**రాయపర్తి జులై 31 ప్రజాజ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు గురువారం వికలాంగునికి '3000 రూపాయలు' ఆర్థిక సహాయం అందచేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి వరంగల్ జిల్లా రాయపర్తి మండలంతిర్మలాయపల్లి గ్రామంలో వికలాంగుడు అయిన బరిగేల సమ్మయ్య తన వద్ద ఉన్న ట్రై సైకిల్ బ్యాటరీ రిపేర్ ఖర్చుల కొరకు ఆర్థిక సహాయం కోరగా వెంటనే స్పందించి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపాటి శ్రీనివాస్ రెడ్డి. అలాగే కోలన్ పెల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆలూరు సోమయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యం నూనె అందించారు ఫౌండేషన్ సభ్యులు.గ్రామంలోఈ సహాయంను వారికి అందించిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి స్థానిక తాజా మాజీ సర్పంచ్ గజావెల్లి ప్రసాద్, మాజీ సర్పంచ్ వశపాక కుమారస్వామి,మాజీ ఉప సర్పంచ్ గుడి యుగేందర్ రెడ్డి, పార్టీ ముఖ్య నాయకులు వశపాక చిన్న యాకయ్య,తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలపై బిజెపి కార్యకర్తల పోరాటం



**నర్సంపేట, జూలై 31 ప్రజాజ్యోతి :** నర్సంపేట పట్టణంలోని పాత 21 వార్డ్ చింతల నరేందర్ఇంటి దగ్గర గత పాలకులు చేసిన నిర్లక్ష్యంతో కొంత కాలం క్రితం మిషన్ భగీరథ పైప్ లైన్ తీసి వదిలేస్తే, డ్రైనేజీ వయ్యవస్థ పూర్తిగా అస్తవస్తాంగా మారి నిత్యం విద్యార్థులు తిరిగే రోడ్డుని చాలా ప్రమాదంగా మార్చారు దీనిని బీజేపీ నాయకులు జూలూరి మనీష్ గౌడ్,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకిసా విగ్నేష్ గౌడ్ ఈ రోజు మున్సిపాలిటీ కమీషనర్ భాస్కర్ దృష్టికి తీసుకుపోవడం జరిగింది. కమీషనర్ వెంటనె స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, సమస్య ఉన్న ప్రాంతాన్ని మున్సిపాలిటీ సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ తో సందర్శించి, సంబంధిత అధికారులను వెంటనే ఈ సమస్య పరిష్కరించాలని ఆదేశించడం జరిగింది.

# అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం



**జనగామ జిల్లా ప్రతినిధి, జూలై 31 (ప్రజాజ్యోతి) :** పెంబర్తి మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో అరులైన అభ్యర్థుల నుండి అతిథి ఆధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. కె. భాగ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలియజేశారు. కళాశాలలో ఖాళీగా ఉన్న తెలుగు, ఇంగ్లీష్ పోస్టులకు ఆసక్తిగల అభ్యర్థులు సంబంధిత పీజీ సబ్జెక్టులో 55% ఉత్తీర్ణత కలిగి ఉండాలని, బోధనలో అనుభవంతో పాటు యుజిసి నెట్ /సెట్/పిహెచ్ డి అరత గల అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందని, అరత కలిగిన అభ్యర్థులు వారి దరఖాస్తులు ఆగష్టు 4వ తేదీ లోపు కళాశాలలో నేరుగా సమర్పించాలని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. ఇతర వివరాలకు 7013310928, 9441255110ఈ నంబర్లను సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. కె. భాగ్యలక్ష్మి తెలిపారు.

# కిట్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌కి పీహెచ్.డి డిగ్రీ



**హసన్ పర్తి, జులై-31(ప్రజాజ్యోతి) :** కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్) వరంగల్‌లో ఎలక్ట్రికల్ %ఇ% ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ) విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ చిల్లపగారి పవన్‌కుమార్ జలంధర్‌లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ (పీహెచ్.డి) డిగ్రీ అందుకున్నారు. ఈ విషయాన్ని కిట్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోకరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పవన్‌కుమార్ "డిజైన్ ఆఫ్ రిడ్యూస్డ్ స్విచ్ కౌంట్ అండ్ ఫాల్ట్ రెసిలియంట్ ఎబిలిటీ ఆఫ్ 7-లెవెల్ ఇన్వర్టర్" అనే అంశంపై పరిశోధన చేపట్టి డాక్టరేట్ పొందారని పేర్కొన్నారు. ఈ పరిశోధన కిట్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డా.ఎన్.కార్తిక్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.ఎ.మధుకర్‌రావు మార్గదర్శకత్వంలో పూర్తయిందని తెలిపారు. తక్కువ స్విచ్‌లతో రూపొందించిన పవన్‌కుమార్ 7-లెవెల్ ఇన్వర్టర్ ఓపెన్ సర్క్యూట్ ఫాల్ట్ రెసిలియంట్ సామర్థ్యాన్ని కలిగి ఉందని, ఇది ఆఫ్-గ్రిడ్ అప్లికేషన్లకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రిన్సిపాల్ వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ నిరంతరత, భద్రత, సామర్థ్యం పెంచడంలో ఈ సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా కిట్స్ చైర్మన్, మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు, అదనపు కార్యదర్శి వో.సతీష్‌కుమార్, ఖజాంచి పి.నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు, ప్రిన్సిపాల్ కె.అశోకరెడ్డి తదితరులు పవన్ కుమార్‌ను అభినందించారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా వాస్తవ సమస్యలపై పరిశోధన జరిపినందుకు ప్రశంసించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఎం.కోమలరెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి.రమేశ్ రెడ్డి, ఈఈఈ విభాగాధిపతి డా.ఎం.నరసింహారావు, డీన్లు, విభాగాధిపతులు, బోధన సిబ్బంది, సహాయక సిబ్బంది, పిఆర్వో డా.డి.ప్రభాకర చారి తదితరులు పవన్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

- 50 కేజీల బియ్యం అందజేత



**హసన్‌పర్తి, జులై-31(ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండలం సీతంపేట గ్రామానికి చెందిన చిర్ర ప్రభాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు గురువారం కాంగ్రెస్ నాయకుడు మట్ల విష్ణు యాదవ్, కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేశారు. గ్రామ పెద్దలతో మాట్లాడి గ్రామ సమస్యలను తెలుసుకున్నారు. ఆ సమస్యలను ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిం చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.తరువాత గ్రామంలోని వృద్ధుడు జంగా చేరాలను కలుసుకుని ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో భాష బోయిన ఓదెలు, గొర్ల కాపరి సంఘం మండల అధ్యక్షుడు జేఏసీ ఉద్యమకారులు జిల్లా అధ్యక్షుడు భాష బోయిన రవీందర్, ఉప సర్పంచ్ చిర్ర తిరుపతి, మాజీ సర్పంచ్ సప్ప తిరుపతి, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు రణధీర్ రెడ్డి గుంపుల, భాష బోయిన రాజయ్య, నక్కరాజు, గొర్ల కాపరి సంఘం కార్యదర్శి యాదవ కుల పెద్ద మర్రి రాజయ్య, జంగా రమేష్, గిన్నార బిక్షపతి, మేక కరుణాకర్ రెడ్డి, రాజు, మహేష్, రాజు కుమార్, చిర్ర వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణకు మారుపేరు భీమదేవరపల్లి సంఘాలు

భీమదేవరపల్లి ఏ పిఎం బదిలీ



**భీమదేవరపల్లి, జూలై 31 (ప్రజాజ్యోతి) :** గత పది సంవత్సరాలుగా భీమదేవరపల్లి భరతమాత సమాఖ్య ఏపీఎంగా విధులు నిర్వహించిన గజ్జెల దేవానందం గురువారంబదిలీపై ధర్మసాగర్ మండలానికి వెళ్లారు. ఏపీఎం దేవానంద్‌ను వివోఏలు, సీసీలు, ఎమ్మెస్ సిబ్బంది,స్వయం సహాయక సంఘాల సభ్యులు, వివో లీడర్లు, మండల సమాఖ్య పాలక వర్గ, కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏపీఎం దేవానంద్ మాట్లాడుతూ ఎంతటి ప్రభుత్వ ఉద్యోగి కైనా బదిలీలు తప్పవని తాను పనిచేసిన భీమదేవరపల్లి మండలంలో 10 సంవత్సరాలు పనిచేశానని తనకు ప్రతి ఒక్కరు అందుబాటులో ఉండి సహకారం అందించారని వారికి ఈ సందర్భంగా సభ్యులకు, అధికారులకు, అనదికారులకు వివిధ సంఘాల నాయకులకు, పాత్రికేయులకు కృతజ్ఞతలను తెలియజేశారు. తాను2015 ఆగస్టు 13 నుండి 2025 జులై 31 వరకు సుమారు పది సంవత్సరములు భీమదేవరపల్లి మండలం భారత మాత మండల సమాఖ్యలో ఏపీఎంగా విధులు నిర్వర్తించి ఇటీవల బదిలిలలో భాగంగా ధర్మసాగర్ మండలానికి బదిలీ అయ్యాను అని అన్నారు. భీమదేవరపల్లి మండలంలోని సంఘాలు క్రమశిక్షణకు మారుపేరు.ఆర్థిక అక్షరాస్యత గల ప్రజలు ఎక్కువగా ఉన్న మండలం భారతమాత మండల సమాఖ్య జాతీయ స్థాయిలో రెండు సార్లు ఉత్తమ మండల సమాఖ్యగా అవార్డు పొందడం దానికి ఇక్కడి మాహిళ సంఘ సభ్యుల కృషి,క్రమ శిక్షణ, టీమ్ వర్క్ పలితమే. ఇక్కడ పని చేసే భాగ్యం కలిగినందుకు సంతోషంగా ఉందని అన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..



**ఆత్మకూరు, జులై 31 (ప్రజాజ్యోతి) :** ఆత్మకూరు మండల కేంద్రంలో ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన వెలిగేటి ఆదిరెడ్డి, పసునూటి మల్లయ్య కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. గురువారం మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి మృతికిగల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మృతుల కుటుంబాలకు ఆదుకుంటామని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రమం తప్పకుండా మందులు వాడితే క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చు

సూపర్ వైజర్ గుర్రం విజయ్ కుమార్

నడిగూడెం ,జులై 31, ప్రజాజ్యోతి: నడిగూడెం మండల లోని కాగిత రామచంద్రపురంలో క్షయ వ్యాధి నిర్ధారణ క్యాంపు ఆక్టివ్ కేస్ ఫైండింగ్ క్యాంపు నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా సూపర్వైజర్ విజయకుమార్ మాట్లాడుతూ క్షయ వ్యాధిని



ముందస్తుగా గుర్తించినట్లయితే ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆరు నెలల పూర్తికాలను మందులు వాడినట్లయితే చివరి పూర్తిగా నయం అవుతుందని అన్నారు. ఈ క్యాంపులలో చేవెరి లక్షణాలు ఉన్న వారితోపాటు, 60 సంవత్సరాల పైబడిన వారు పొగాకు తాగేవారు, మద్యం సేవించే వారు, షుగర్ పేషెంట్లు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, అందరు కూడా పరీక్ష చేయించుకోవాలని అన్నారు. ప్రతి గ్రామంలో క్యాంపు పెట్టినప్పుడు వీరందరూ తప్పనిసరిగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వ్యాధిని నిర్ధారించుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిబి నోడల్ పర్సన్ కృష్ణమూర్తి, ఎమ్మెల్పీ మహేశ్వరి, ఏఎన్ఎం రమాదేవి, ఆశాలు ఉమా, ధనలక్ష్మి, శుక్లావతి రమణకుమారి పాల్గొన్నారు.

# కామ్రేడ్ పూనెం లింగన్న స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు బలోపేతం చేద్దాం

భూదాన్ పోచంపల్లి, జులై 31 (ప్రజాజ్యోతి): సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ పూనెం లింగన్న 6వ వర్ధంతి సందర్భంగా భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో కామ్రేడ్ లింగన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ



(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ నాయకులు పగడాల శివ మాట్లాడుతూ కామ్రేడ్ లింగన్న విప్లవోద్యమంలో అలుపెరుగని పోరాటాలు నిర్వహించి, పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించాడని తెలిపారు. లింగన్న కూడు, గూడు ,నీడ లేని పేదలని ఐక్యం చేసి, భూమి లేని పేదలకు భూమి పంచాడని, ఎన్నో గ్రామాలను నిర్మాణం చేశాడని, ఆ క్రమంలోనే దోపిడిదారులు పెట్టుబడిదారులపై పోరాటం నేర్పాడని, పార్టీ నిబంధనలకు కట్టుబడి నిర్మాణం చేసి ప్రజలని ప్రతిఘటన పోరాటం వైపు మళ్ళించాడని, చంద్ర పుల్లారెడ్డి వారసత్వంతో ఆయన పోరాటం చేశాడని వారు అన్నారు. ఈ విధానాలపై లింగన్న అందించిన పోరాట స్ఫూర్తితో ప్రజల ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోతగల నరసింహ, గోరుగంటి ముత్యాలు, పాక లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల కోసం పోరాడుతున్న పోరాట శక్తులను గెలిపించాలి

**పి ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి విజ్ఞప్తి**

నార్కట్ పల్లి, జూలై 31 ( ప్రజా జ్యోతి ): జరగబోయేస్థానిక సంస్థల ఎన్నికల్లో నిన్నటి ఏనుగు లను తిన్నోళ్ల స్థానంలో, నేటి పినుగులను తింటున్నల స్థానంలో ప్రజల కోసం నిజాయితీగా పోరాడుతున్న ప్రజా పోరాట శక్తులను గెలిపించేందుకు ప్రజా పోరాట సమితి కార్యకర్తలు విశేష కృషిని సాధించి స్థానిక సంస్థల



ఎన్నికల్లో గెలవాలని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకటస్వామి అన్నారు. గురువారం నార్కట్ పల్లి పట్టణంలోని జి.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన పిఆర్పిఎస్ నాయకత్వం సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ గ్రామ నాయకులు అంతా ప్రజలను పీల్చి పిప్పి చేసినవారే, వారి యెడల ప్రజల్లో వ్యతిరేకత ఉన్నదని, గతంలో దళిత బంధు పథకాన్ని బి ఆర్ ఎస్ తన అనుయాయులకు ఇచ్చి అబ్బాసుల పాలైతే, నేడు ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కట్టబెట్టి అభాసు పాలవుతున్నారని, వివిధ పరిమిత పథకాలు అన్నిటిని ప్రజలకు విస్మరించి తమ వారికి ఇస్తున్నాడం వాళ్ళ ప్రజలు వారిని వ్యతిరేకిస్తున్నారని, ప్రభుత్వ పథకాలను మనం మాత్రమే న్యాయంగా పంచగలమని నమ్మకం ప్రజల్లో ఉన్నదని, ప్రజలకు మరింత చొరవ కావాలని ఆయన అన్నారు. ఈ సమావేశానికి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వరికల్ గోపాల్ అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ పి ఎస్ నాయకులు ఉయ్యాల లింగస్వామి గౌడ్, బొబ్బిలి లక్ష్మారెడ్డి, నన్నూరు శంకర్ రెడ్డి, మహేశ్వరంసుధాకర్, బర్రె సంజీవ, గ్యార సాలయ్య, పురం రాంబాబు, మామిడి సతీష్, మాచర్ల రమేష్, దొంద నరసింహ యాదవ్, గాదె లింగయ్య, చలకాని యాదయ్య యాదవ్, చల్ల వెంకటయ్య ముదిరాజ్, ఆవుల అంజయ్య యాదవ్, బైరు వెంకన్న గౌడ్ పాల్గొన్నారు.

# గిరిజన హక్కులను విస్మరిస్తున్న కేంద్ర ప్రభుత్వం

తుంగతుర్తి, జులై 31,(ప్రజా జ్యోతి): గిరిజన హక్కులను కేంద్ర ప్రభుత్వం విస్మరిస్తుందని తెలంగాణ గిరిజన




సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రాజారామ్ విమర్శించారు. గిరిజన సమైక్య నాయకులు గుగులోత్ నరేష్ అధ్యక్షతన తెలంగాణ గిరిజన సమాఖ్య తుంగతుర్తి నియోజకవర్గ సమావేశం మండల కేంద్రంలోని పద్మశాలి భవన్ లో గురువారం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రాజారామ్ పాల్గొని మాట్లాడుతూ... సబ్ ప్లాన్ నిధులను దారి మల్లించి గిరిజనులకు రావాల్సిన వాటాను కొల్లగొడుతున్నారని మండిపడ్డారు.తండాలను గ్రామపంచాయతీ చేసినప్పటికీ పూర్తిస్థాయిలో నిధులు కేటాయించడం లో వివక్ష చూపిస్తున్నారన్నారు. దామాషా ప్రకారం జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని మరియు గిరిజన గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచర్, లెక్చరర్ పోస్టులను తక్షణమే భర్తీ చేసి విద్యార్థుల చదువులకు ఆటంకం కలగకుండా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో పోరాటాలలో ఉధృతం చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమైక్య జిల్లా ఉపాధ్యక్షులు బి ప్రతాప్, నాయకులు నరేష్, గూగులోతు నరేష్, ఇస్లావత్ భాస్కర్, జాటోత్ పవన్, సురేందర్, శీను తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా గుగులోతు నరేష్, ఉపాధ్యక్షులుగా బి సతీ,ష్ భానోత్ ప్రతాప్, ప్రధాన కార్యదర్శిగా ఇస్లావత్ మనోజ్, సహాయ కార్యదర్శులుగా గుగులోతు నరేష్,భాస్కర్, కోశాధికారిగా జాటోతు పవన్, కార్యవర్గ సభ్యులుగా ఇస్లావత్ రాజు, సురేందర్, వెంకన్న, శంకర్ తదితరులను సమావేశం లో ఏకగ్రీవ ఎన్నుకున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రాజా రామ్ తెలిపారు.

# పెద్దిరెడ్డి నర్సిరెడ్డి దశదిన కర్మలో పాల్గొన్న ముఖ్య నేతలు

నాంపల్లి, జులై ,31(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో పెద్దిరెడ్డి సంజీవరెడ్డి తండ్రి నర్సిరెడ్డి దశదినకర్మ కార్యక్రమానికి నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య విచ్చేసి మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీను, మాజీ జెడ్పిటిసి సభ్యులు మేతరి యాదయ్య,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఇట్ల వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచులు కోరే యాదయ్య , కొండేటి వెంకటయ్య ,శేఖర్ రెడ్డి,శ్యాంసుందర్, న్యాయవాదులు కోరే కిషన్, శ్రీనివాస్, మహేష్, త్రివేణి సంగమం చైర్మన్



ఈదశేఖర్, నాంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పానగంటి వెంకటయ్య , మాజీ ఉప సర్పంచ్ ఎదుల్ల రాములు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గాదెపాక రమేష్, మాజీ వార్డు సభ్యులు పెద్దిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, గుండెబోయిన సత్తయ్య, పంగ కొండయ్య, కర్నాటి మహాత్మా, డైరెక్టర్ పూల యాదగిరి,మండల యూత్ కాంగ్రెస్ కోరే శివ,గాదెపాక నాగరాజు, రవీందర్, యాదయ్య, చత్రపతి,నవీన్, కామిశెట్టి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవాణి విద్యాలయానికి నూతన బస్సు అందజేచేసిన పూర్వ విద్యార్థి

భువనగిరి,జులై 31(ప్రజాజ్యోతి): భువనగిరి పట్టణంలోని స్థానిక,విద్యానగర్



పరిధిలోని శ్రీవాణి విద్యాలయం ప్రైవేటు పాఠశాలలో పిన్నపురెడ్డి శ్రీధర్ రెడ్డి,కంట్రోల్ ఎస్ డాటా,సెంటర్ - మేనేజింగ్ డైరెక్టర్ మరియు ఫౌండర్,గా వీరు గతంలో శ్రీవాణి విద్యాలయంనందు విద్య భ్యాసం,పూర్తి చేసి ఉన్నత స్థాయికి వెళ్ళి కంట్రోల్ ఎస్ డాటా సెంటర్ సంస్థను ఏర్పాటు చేసుకొని లక్షలాది,మంది యువతకు ఉపాధి కల్పిస్తూ,చదువుకున్న పాఠశాలను మర్చిపోకూడదని మరియు తన జీవితానికి మైలురాయి పాఠశాల విద్య,అని భావించి,ప్రస్తుతం పాఠశాలలో,చదువుతున్న దూర ప్రాంతం,నుంచి వచ్చే విద్యార్థుల సౌకర్యార్థం ఉచితంగా కొత్త బస్సు సౌకర్యం కల్పించాలనే ఒక గొప్ప సంకల్పంతో 24 లక్షల రూపాయల విలువగల నూతన బస్సుని శ్రీవాణి విద్యాలయానికి వారి తండ్రి గారైన పిన్నపురెడ్డి,మోహన్ రెడ్డిచేతుల మీదుగా శ్రీవాణి విద్యా సమితి అధ్యక్షులు, పులిమామిడి బాలకృష్ణారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా బస్సును అందజేసిన మోహన్ రెడ్డి ని పాఠశాల ప్రిన్సిపాల్ పులుగం నర్సింహా రెడ్డి మరియు యాజమాన్యం అభినందించి ఘనంగా సత్కరించి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో కంట్రోల్ ఎస్ డేటా బేస్,సెంటర్ డైరెక్టర్ మరియు,పాఠశాల కన్వీనర్ మరియు కోశాధికారి,బొక్క మాధవ రెడ్డి,పాఠశాల కరెస్పాండంట్ మంచికంటి వెంకటేష్,అలాగే శ్రీవాణి విద్య సమితి డైరెక్టర్ లు,సోమిరెడ్డి కన్నయ్య, మరియు యాజ మాన్య బృందం తదితరులు పాల్గొన్నారు.

# ది కోదాడ కాన్వాసింగ్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

## సమన్వయంతో సంఘాన్ని అభివృద్ధి చేసుకోవాలి

## జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు

కోదాడ టౌన్ ,జూలై 31 (ప్రజా జ్యోతి): ది కోదాడ కాన్వాసింగ్ అసోసియేషన్ నూతన కమిటీని గురువారం సంఘ సభ్యులంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అర్వపల్లి హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి గడ్డం రాంబాబు, ఉపాధ్యక్షులు చాప గోవిందరావు, సహాయ కార్యదర్శి ఓరుగంటి శ్రీనివాసరావు, కోశాధికారిగా సముద్రాల బద్రిష్ తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు అభినందనలు తెలిపి మాట్లాడారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో అసోసియేషన్ అభివృద్ధికి, సభ్యులకు, గుమస్తాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. సంఘ సభ్యులు అందరూ కలిసి ఎటువంటి



ఎన్నికలు లేకుండా ఇతరులకు ఆదర్శంగా నిలిచే విధంగా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం అసోసియేషన్ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం గుమస్తాల సంఘం కార్యవర్గానికి కూడా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా అనంతు సైదులు, ఉపాధ్యక్షులుగా వెంకట రాజారావు, ప్రధాన కార్యదర్శిగా వేమూరి నరసింహమూర్తి, సహాయ కార్యదర్శి పల్లా నాగరాజు, కోశాధికారిగా కొల్ల సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గట్ల కోటేశ్వరరావు సభా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు పిన్నపురెడ్డి వీరారెడ్డి, ఓరుగంటి ప్రభాకర్, వెంపటి వెంకటేశ్వరరావు, వెంపటి మధుసూదన్, ఓరుగంటి పురుషోత్తం, చల్ల ప్రకాష్, పర్వతాలు,అలీ భాయ్, రఘు,సాయి, వీరయ్య, గరినే శ్రీధర్, తూనం కృష్ణ,రామినేని శ్రీనివాసరావు, యలమందల నరసయ్య, కనగాల నాగేశ్వరరావు, ఆవుల రామారావు, తోట శ్రీను,పైడిమర్రి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# చార్జీల పెంపుతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు

నేరేడుచర్ల జులై 31 (ప్రజా జ్యోతి): నేరేడుచర్ల నుంచి మిర్యాలగూడ ప్రయాణించే వారికి అదనపు భారం తో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు అని బిఆర్ యస్ నియోజకవర్గం నాయకులు రాపోలు నవీన్ కుమార్ మిర్యాలగూడ డిపో మేనేజర్ రాంమోహన్ రెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ టోల్ గేటు ఛార్జీలు



పెరిగాయని పేర్కొంటూ, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీ ఎస్ ఆర్ టి సి) బస్సు ఛార్జీలను పెంచింది అని కేవలం 15 కి మీ దూరనికి సూపర్ లగ్జరీ కి 95 రూపాయలు ఛార్జ్ చేస్తున్నారు అని లగ్జరీ బస్ కి 70 రూపాయలు ఛార్జ్ చేస్తున్నారు అని ఇది వరకు ఎక్స్ప్రెస్ బస్ అయితే రూ. 30 చార్జీ ఉండేది. ఇప్పుడు దీనికి రూ. 65 చెల్లించుకోవాలిసి వస్తుంది అని ఇక ఆర్డినరీ బస్ అయితే రూ. 30 టికెట్ ఉండేది. ఇప్పుడు రూ. 50 తీసుకుంటున్నారు అని ఈ ధరల పెంపు గురించి ముందుగా ఎలాంటి సమాచారం లేకపోవడంతో ప్రయాణికులు ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురిఅవుతున్నారు అని ఇంత చేసిన ఆర్డినరీ మరియు ఎక్స్ప్రెస్ లో టికెట్ తీసుకున్న సిట్ దొరికితే గగన%శీ% అని పేర్కొన్నారు దీనిపై వెంటనే చర్య తీసుకోవాలి అని డిపో మేనేజర్ నీ కలిసి విన్నవించారు వినతి పత్రం అదించున వారిలో బి అర్ యస్ వి రాష్ట్ర కార్యదర్శి ఎండీ షాయబ్ అన్నారు.

# నూతన ఎక్సైజ్ పాలసీ రద్దు చేయాలని వినతి

నాంపల్లి,జులై,31(ప్రజాజ్యోతి): నూతన ఎక్సైజ్ పాలసీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలనీ గురువారం బీజేపీ నాంపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో నాంపల్లి ఎక్సైజ్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా మాట్లాడుతూ గత తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో 2620 మద్యం



దుకాణాల గాను టెండర్ల లో పోటీతత్వాన్ని పెంచి సుమారు లక్ష 25 వేల టెండర్లు వేయించి 2500 కోట్లు ఆదాయం వచ్చినట్లు చూయించింది.ఈ విధంగా టెండర్ల ద్వారానే మధ్యతరగతి వారిని దోచుకుంటుందని మండిపడ్డారు. తెలంగాణ ఎక్సైజ్ లో సమూల మార్పులు అంటూ తెలంగాణ ప్రజల ఆరోగ్యం ఫణంగా పెట్టి ఎక్సైజ్ శాఖ ద్వారా ఆదాయ మార్గం ఎంచుకుని ఆ డబ్బులనే కొన్ని సంక్షేమ పథకాలకు ఉపయోగించే విధానాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు.టెండర్లలో పోటీ తత్వాన్ని పెంచి నిరుద్యోగ, మధ్యతరగతి కుటుంబాలను నిలువునా దోచుకోవటం దురదృష్టకరమని, నూతన ఎక్సైజ్ విధానంలో గ్రామానికి మద్యం దుకాణాన్ని విరమించుకోవాలని,ప్రభుత్వం బలవంతంగా గ్రామీణ వైన్సులు ఏర్పాటు చేస్తే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వాటిపై దాడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చిరుమామిళ్ల గిరిబాబు, ప్రధాన కార్యదర్శి పొలగోని శ్రీకాంత్, నాంపల్లి శంకర్, నాంపల్లి శివ, పొలగోని నాగరాజు, యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

**నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచిన ఎమ్మెల్యే మందుల సామెల్**

**వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న**

తుంగతుర్తి, జులై 31(ప్రజాజ్యోతి): పేదల సంక్షేమమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కొనసాగుతుందని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు.తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన నిరుపేదలైన గాధంగి రేణుక అనూష, ఉమా, మామిడి శీను కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు కావాలని వేడుకుంటున్న సామాజిక సోషల్ మీడియాలో వచ్చిన కథనానికి వెంటనే స్పందించిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ వారికి ఇందిర ఇండ్లు మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారని గురువారం ఎమ్మెల్యే ఆదేశానుసారం తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న వారి నివాసానికి వెళ్లి కుటుంబాలకు భరోసా తెలియజేశారు. ప్రజా పాలన భాగంగా నిరుపేదలను రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం ఆదుకుంటుందని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి నిరుపేదలకు మేలు చేయాలన్న తలంపుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మందుల సామెల్ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు కొండ రాజు, వీరబోయిన గంగరాజు, వీరబోయిన రాములు, మంగళపల్లి నాగరాజు, అక్కినపల్లి రాములు, ఉప్పుల శ్రీను, బత్తుల జలంధర్, కొండా పరశురాం, చంటి తదితరులు పాల్గొని వారికి భరోసనిచ్చారు.



# ఐకెపి గంగారెడ్డి సేవలు ఆదర్శప్రాయం

– బదిలీ సందర్భంగా సన్మాన సభలో ఎంపీడీవో రాజ శ్రీనివాస్




**కమ్మర్‌పల్లి జులై 31,ప్రజా జ్యోతి.** కమ్మర్పల్లి మండలంలో ఐకెపి ఎపిఎం గా కుంట గంగారెడ్డి అందించిన సేవలు ఆదర్శంగా నిలిచిపోతాయని కమ్మర్పల్లి ఎంపీడీవో రాజా శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం కమ్మర్పల్లి నుంచి బదిలీపై ఏరుగట్ల మండలానికి వెళ్తున్న ఐకెపి ఎపిఎం కుంట గంగారెడ్డి కి ఆత్మీయ సన్మాన సభను స్థానిక రైతు వేదికలో నిర్వహించారు. మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కమల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో రాజ శ్రీనివాస్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కమ్మర్ పల్లి మండలానికి కుంట గంగారెడ్డి ఏపీఎంగా అరుదైన సేవలు అవకాశం రావడం తన అదృష్టమని ఉన్నతాధికారుల సూచనలతో రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అనంతరం సిబ్బంది మహిళలు రజనాలతో సత్కరించి భారీ సన్మానం నిర్వహించారు లబ్ధిదారులు యూత్ క్లబ్ సభ్యులు కూడా వచ్చి గణ సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ కార్యక్రమంలో కమ్మర్పల్లి నూతన ఏపీఎంగా పగిలిపోయిన కిరణ్ కుమార్ సీసీలు కుంట శ్రీనివాస్ పదం శ్రీనివాస్ నవీన్ భాగ్యలక్ష్మి వీర్య అలేఖ్య సిబ్బంది ధనలక్ష్మి అనసూయ సత్తన్న అధ్యక్షురాలు కమల మహిళా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉండ్రాతి దశరథ్‌కు డాక్టరేట్ పట్టా



**మోర్తాడ్ జులై 31( ప్రజా జ్యోతి )** మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న ఉండ్రాతి దశరథ్ కు ఉస్మానియా యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ పట్టా పొందడంతో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పెద్దన్న తోపాటు సహాధ్యాపకులు దశరథును గురువారం ఘనంగా సన్మానించారు. నల్గొండ జిల్లా చిట్యాల కు చెందిన దశరథ్ ఫిజిక్స్ విభాగంలో ఇన్వెస్టిగేషన్ ఆన్ రేర్ ఎర్త్ మెటల్స్ అయాన్ సబ్టిట్యూషన్ ఆన్ స్ట్రక్చరల్ ఆర్టికల్ ఎలక్ట్రికల్ మ్యాగ్నెటిక్ మరియు ఫోటో క్వాంటిటీక్ యాక్టివిటీ ప్రాపర్టీస్ జింక్ మెగ్నీషియం స్పినల్ ఫెర్మాట్స్ అనే అంశం పై ఉస్మానియా యూనివర్సిటీలో పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు గాను ఉస్మానియా యూనివర్సిటీ దశరథ్ కు డాక్టరేట్ పట్టాను ప్రధానంచేశారు. దశరథను సన్మానించిన వారిలో సహాధ్యాపకులు కూడ వున్నారు.

# కరుణ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాఠశాలకు వంట సామాగ్రి అందజేత



**మోర్తాడ్ జులై 31(ప్రజా జ్యోతి)** చదువుకునే విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కమ్మర్ పల్లీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్మ రంజిత్ అన్నారు. గురువారం కరుణ ట్రస్ట్ ఆధ్వర్యంలో మోర్తాడ్ మండలంలోని శేట్ పల్లీ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో వంట చేయడానికి వంట సామాగ్రిని అందించారు. భవిష్యత్తులో ట్రస్టు ఆధ్వర్యంలో పేదలకు అనాధలకు అభాగ్యులకు మరిన్ని సేవా కార్యక్రమాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారత్ సేవ పురస్కార్ అవార్డు గ్రహీత కరుణ ట్రస్ట్ చైర్మన్ తుమ్మల మహేష్ కుమార్ గురిజాల నర్సారెడ్డి బద్దం దేవేందర్ బక్కురి ఆనంద్ ఉపాధ్యాయుడు కిరణ్ కుమార్ వంట నిర్వాహకురాలు మౌనమి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులపై కేంద్ర బృందం పర్యటన



**నాగిరెడ్డిపేట్,జులై31(ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వ పథకాల అమలును పరిశీలించేందుకు జాతీయ స్థాయి పర్యవేక్షణ బృందం గురువారం నాగిరెడ్డిపేట్ మండలంలోని వాడి, అక్కంపల్లి గ్రామ పంచాయతీలలో పర్యటించింది. కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ అద్వర్యంలో జాతీయ స్థాయి పర్యవేక్షక బృందం ఉపాధిహామీ కూలీలు గ్రామ సంఘం సభ్యులతో సమావేశమయ్యారు. ఉపాధి హామీ పనులతో లబ్ధి,వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు అందుతున్న పింఛన్లపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో అమలైన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ ఉపాధి పథకంలో భాగంగా గ్రామ పంచాయతీలకు అభివృద్ధి ప్రణాళికలు తయారుచేసి నిధులు కేటాయించి పనులు చేపడుమని, గ్రామస్థాయిలో ఏమైనా లోటు పాట్లు ఉంటే భవిష్యత్ లో పునరావృతం కాకుండా చర్యలు చేపడుతామని ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పథకంలో మహిళ సంఘాల సభ్యులను భాగస్వామ్యం చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో జాతీయ స్థాయి బృందం సభ్యులు సుధాకర్ రెడ్డి, లోహిత్ రెడ్డి, ఐకేపీ ఏపీఎం జగదీష్ కుమార్, ఏపీవో సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# తిప్పారం తాండా విద్యార్థుల విద్యా కష్టాలు

– వర్షంలో ఎడ్లబండిపై స్కూలుకు ప్రయాణం

**గాంధారి జులై 31(ప్రజాజ్యోతి)** గాంధారి మండలం, తిప్పారం తాండా విద్యార్థులు పాఠశాలకు వెళ్లడానికి పడుతున్న కష్టాలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. రవాణా సౌకర్యం లేకపోవడం వల్ల విద్యార్థులు ప్రతిరోజూ పడుతున్న ఇబ్బందులపై గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం, ప్రతి కిలోమీటరు పరిధిలో ఒక పాఠశాల ఉండాలి లేదా ప్రభుత్వం రవాణా సౌకర్యం కల్పించాలి. అయితే, తిప్పారం తాండా నుండి తిప్పారం యూపీఎస్ పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు ఎటువంటి రవాణా సౌకర్యం అందుబాటులో లేదు. దీంతో



చిన్నపిల్లలు ప్రతిరోజూ కాలినడకన పాఠశాలకు వెళ్లాల్సి వస్తోంది. దారిలో ఎవరైనా తోడుంటేనే వారు పాఠశాలకు చేరుకోగలుగుతున్నారని గ్రామస్తులు తెలిపారు. గురువారం ఉదయం కురిసిన వర్షం ఈ విద్యార్థుల కష్టాలను మరింత పెంచింది. గొడుగులతో ఎడ్ల బండిపై పాఠశాలకు ప్రయాణించడం వారి దీనస్థితికి నిదర్శనంగా నిలిచింది. పాఠశాలకు చేరుకోవడానికి వారు పడుతున్న కష్టాలు, విద్య ప్రాముఖ్యతకు వారు ఎంతగా విలువ ఇస్తున్నారో స్పష్టం చేస్తున్నాయని గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ సమస్యను సంబంధిత అధికారులు గుర్తించి, చిన్నారులకు సరైన రవాణా సౌకర్యాలను తక్షణమే కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ఎంసెట్‌లో సత్తా చాటిన తిప్పరం తాండ సచిన్

**గాంధారి జులై 31(ప్రజాజ్యోతి)** ఊంధారి మండలంలోని తిప్పారం తాండాకు చెందిన హరియాల బిషన్ లాల్ కుమారుడు సచిన్, ఇటీవల వెలువడిన ఇ ఏ పిసెట్ (గతంలో ఎంసెట్) పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 11వేల వ ర్యాంకును సాధించి అందరి ప్రశంసలు అందుకున్నారని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సచిన్ ఇంటర్మీడియట్‌లో 981 మార్కులతో ఉత్తీర్ణత సాధించి తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాడని పేర్కొన్నారు. ఎంసెట్ కౌన్సెలింగ్‌లో భాగంగా సచిన్‌కు వర్ధమాన్ కాలేజీలో (ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్) సీటు లభించినట్లు తెలిపారు.సచిన్ సాధించిన ఈ విజయాన్ని పురస్కరించుకుని తిప్పారం తాండా గ్రామ పంచాయతీ యువకులు, పెద్దలు అతడిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీపీఎస్ డైరెక్టర్ బిషన్ నాయక్, ప్రత్యేక ఉపాధ్యాయుడు పెంటయ్య, సాయిమాల్, రామ్ చంద్, తాన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# బావిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**కమ్మర్‌పల్లి జులై 31,ప్రజా జ్యోతి.** కమ్మర్పల్లి మండల కేంద్రంలో పాటి



హనుమాన్ గుడి దగ్గరలో గల వ్యవసాయ బావిలో గుర్తుతెలియని మగ వ్యక్తి మృతదేహం పడి ఉంది. చనిపోయిన మగ వ్యక్తి యొక్క వయస్సు సుమారు 35 నుండి 40 సంవత్సరంలు ఉండును. ఎత్తు సుమారు 5."6",చామన చాయ రంగు. బ్రౌన్ కలర్ ప్యాంటు, బ్లూ కలర్ ఫుల్ షర్ట్, గ్రీన్ కలర్ బనియన్, ఆరెంజ్ కలర్ లో గల దేవుని తాడు మెడకు ధరించి ఉన్నది. మృతదేహం గురించి సమాచారం ఎవరికైనా తెలిస్తే కమ్మర్పల్లి పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని కమ్మరపల్లి ఎస్సై జి. అనిల్ రెడ్డి కోరారు.

# కాగితలకే పర్మితమైనా పర్మిట్ రూమ్

– రోడ్డు ఎక్కిన మందు బాబులు



**కమ్మర్ పల్లి జులై 31,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండల కేంద్రం లో ని వైన్ షాప్ పర్మిట్ రూమ్ కాగితలకే పర్మితమైంది.వైన్స్ లో మందు కొను గోలు చేసి తాగడానికి పర్మిట్ రూమ్ లేవపోవడం తో మందు బాబు లు రోడ్డు ప్రక్కన, హెూటల్ ల దగ్గర తాగలిసిన పరిస్థితి ఎర్పడుతుంది.

# ఇందిరమ్మ లబ్ది దారుల సంబరాలు



**కమ్మర్‌పల్లి జులై 31,ప్రజా జ్యోతి.** ప్రజా పాలనలో భాగంగా కమ్మర్పల్లి మండల కేంద్రంలో ఈరోజు ఇందిరమ్మ లబ్ధిదారులకు లక్ష రూపాయలు అకౌంట్లో జమ అయినందున ఇందిరమ్మ లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు చేసుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు నూకల బుచ్చిమల్లయ్య, ప్రదీప్, సింగిరెడ్డి శేఖర్, నిమప్రసాద్, గణేష్ కాంగ్రెస్, కార్యకర్తలు పాల్గొనడం జరిగిందిద.

# సీజనల్ వ్యాధులు సోకకుండా పకడ్బందీగా పరిశుభ్రత పాటించాలి



**బాన్సువాడ ఆర్ సి జులై 31 (ప్రజా జ్యోతి)** బాన్సువాడ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులు, వార్డు అధికారులతో పారిశుధ్య నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి సమావేశంలో వార్డు అధికారులతో పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వార్డులలో డ్రైనేజీ వ్యవస్థలను క్రమం తప్పకుండా శుభ్రపరచడం చాలా ముఖ్యం ఇది మురికి, వ్యర్థాలు మరియు ఇతర అడ్డంకులు పేరుకుపోకుండా నిరోధిస్తుంది. తద్వారా అధిక వర్షపాతం ద్వారా వచ్చే నీరు సాఫీగా ప్రవహించేలా చేస్తుంది. ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకొనే వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోండి అని సూచించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, నాయకులు అంజిరెడ్డి, ఎజాస్, పిట్ల శ్రీధర్, యండి. దావూద్, బోడ భాస్కర్ వార్డు అధికారులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ




**బాన్సువాడ ఆర్ సి జులై 31 (ప్రజా జ్యోతి)** బాన్సువాడ పట్టణ కేంద్రంలోని పోచారం నివాసంలో జరిగిన కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ మరియు గ్రామీణ మండలం, నసురుల్లాబాద్, బీర్కూర్ మండలాల కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ (99 )చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోబాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, బీర్కూర్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు దుర్గం శ్యామల శ్రీనివాస్ నాయకులు జంగం గంగాధర్, అంజిరెడ్డి, ఎజాస్, ఖాలేఖ్, పిట్ల శ్రీధర్, మోహన్ నాయక్, యండి. దావూద్, నార్ల ఉదయ్, మరియు బాన్సువాడ పట్టణ మరియు బాన్సువాడ గ్రామీణ, నసురుల్లాబాద్, బీర్కూర్ మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. బాన్సువాడ పట్టణం మరియు గ్రామీణ మండలం 46 మంది లబ్ధిదారులకు రూ.46,05,336/- బీర్కూర్ మండలం 30 మంది లబ్ధిదారులకు రూ.30,03,480/- నసరుల్లాబాద్ మండలం 23 మంది లబ్ధిదారులకు రూ.23,02,668/-పంపిణీ చేశారు.

# నూతన ఆహార భద్రత కార్డులు పంపిణీ

**రామారెడ్డి జూలై 31(ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం మద్దికుంట గ్రామం లో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆహార భద్రత కార్డులను పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రామారెడ్డి మండల ఓబిసి సెల్ అధ్యక్షులు బండి ప్రవీణ్, మద్దికుంట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు దుంపల బాలరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి, తోట లింగం, విలేజ్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా అంగన్వాడీ సరుకుల తరలింపు

– పట్టుకున్న స్థానికులు – కొట్టొచ్చినట్టు కనిపిస్తున్న పర్యవేక్షణ లోపం




**ఎడపల్లి జూలై 31 (ప్రజాజ్యోతి)** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని ఎడపల్లి సెక్టార్ కు సంబంధించిన అధికారుల పర్యవేక్షణ లోపంతో అంగన్వాడీలలో అక్రమాలు ఒక్కోటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఎడపల్లి మండలంలోని ఎడపల్లి సెక్టార్ కు సంబంధించిన ఓ అంగన్వాడీ కేంద్రం నుండి పిల్లలకు అందించే పౌష్టికాహారం దొంగతనంగా తరలిస్తున్న సమయంలో గమనించిన స్థానికులు వారిని పట్టుకొని నిలదీశారు.కేంద్రంలో పని చేస్తున్న అయా గంగమణి అనారోగ్యంతో బాధపడుతూ సెలవు కావాలని అధికారులను కోరినప్పటికీ సెలవు మంజూరు చేయకపోవడంతో నిబంధనలకు విరుద్ధంగా ఆమె కుటుంబీకులతో కేంద్రంలో పని చేయిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్రంలో నిల్వ ఉన్న పౌష్టికాహారం అక్రమంగా తరలించడం వెలుగుచూసింది.సుమారు 40 కిలోల బియ్యం, పాల డబ్బాలు, బాలమృతం దొంగ దారిలో తరలిస్తున్న సమయంలో స్థానికులు పట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్ లో అప్పగించారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ పై అధికారుల పర్యవేక్షణ కరువవడంతోనే కేంద్రం నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇకనైనా అధికారులు అంగన్వాడీ కేంద్రాలపై దృష్టి సారించి గాడిన పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అనంతరం విషయం తెలుసుకున్న సీడీపీఓ పద్మజ అంగన్వాడీ కేంద్రానికి చేరుకొని జరిగిన ఘటనపై విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే అట్టి వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని అన్నారు. జరిగిన ఘటనలో బాధ్యులు ఎవరనే దానిపై విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకునేలా చూస్తామని అన్నారు. ఇకనుండి మండలంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.

# ట్రాన్స్కో జర దేఖో !

– ప్రమాదాలకు నిలువెత్తు నిదర్శనం!
విద్యుత్ శాఖ నిర్లక్ష్యం !



**బీర్కూర్ జులై 31 (ప్రజా జ్యోతి)** బీర్కూర్ మండల కేంద్రంలో విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా రోడ్డు పక్కన పోలు కు అనుకొని ముళ్ళ పొద అల్లుకుంది ఈ ముళ్ళ పొదలను తొలగించమని కాలనీవాసులు విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి చలనం లేకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీని వల్ల ప్రమాదం జరగవచ్చని అనుమానాలు వ్యక్తం చేశారు,ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు మేల్కొని ఈ ముళ్ళ పొద లను తొలగించాలని కోరారు.

# ఎలాంటి అనుమతులు లేకుండా నడుస్తున్న శ్రీ చైతన్య పాఠశాల!

- శ్రీచైతన్య పాఠశాల కాదు.. కేవలం ట్యూషన్ సెంటర్ మాత్రమే!
- పాఠశాల ఇంచార్జ్ అశ్విని వివరణ – అనుమతులు ఇవ్వని డిఈఓ !
- గందరగోళంలో విద్యార్థులు, తల్లితండ్రులు.!
- ఏదో ఒక నిర్ణయం తీసుకొని స్పష్టమైన వివరణ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నా విద్యార్థి సంఘాలు టిఎన్ఎఫ్, పిడిఎస్‌యు (ఎస్) టిఎస్‌పి





**బాన్సువాడ జులై 31 (ప్రజా జ్యోతి)** బాన్స్వాడ పట్టణంలో అనుమతులు లేకుండా కొనసాగుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థను రద్దు చేయాలని. పి డి ఎస్ యు (ఎస్) జిల్లా అధ్యక్షులు ఎన్. బాలరాజ్ అన్నారు. విద్యాశాఖ నుండి అనుమతులు పొందకుండా బాన్సువాడలో శ్రీ చైతన్య పాఠశాల నడిపిస్తుండడంతో.. విద్యార్థి సంఘాల తరుపున పాఠశాలకి వెళ్లి ధర్నా చేశారు.. పాఠశాల ఇంచార్జ్ ని వివరణ అడగగా ఇది శ్రీచైతన్య పాఠశాల కాదు కేవలం ట్యూషన్ సెంటర్ అని అర్థరాహితమైన సమాధానాలు ఇస్తున్నారన్నారు ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండా నడుస్తున్నటువంటి శ్రీ చైతన్య పాఠశాలను తక్షణమే విద్యాశాఖ అధికారులు సీజ్ చేయవలసిందిగా డీఈఓను విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు..! బాన్సువాడలో విద్యార్థుల తల్లిదండ్రులను మరోసారి మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు శ్రీ చైతన్య విద్యాసంస్థ పై ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు తక్షణ చర్యలకు పూనుకొని పాఠశాలలను మూసివేయకుంటే....! ఎలాంటి అనుమతులు లేని శ్రీ చైతన్య పాఠశాలతో విద్యాశాఖ అధికారులు మమేకమైనరాని అనుకోవాల్సి ఉంటుంది. దీనివల్ల విద్యార్థుల ఒక్క సంవత్సరాకాల భవిష్యత్ వ్యర్థం అవుతుందని ఇది ఇలాగే కొనసాగితే విద్యార్థి సంఘాలు విద్యాశాఖ అధికారుల యొక్క కార్యాలయాలను ముట్టడి చేయవలసి ఉంటుందని, ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నామన్నారు..ఈ కార్యక్రమంలో టి ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు పుట్ట భాస్కర్, టి ఎస్ పి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్, పి డి ఎస్ యు (ఏస్) బాన్స్వాడ డివిజన్ నాయకులు ఎన్. సాయిబాబా, శివకుమార్, ఎం డి. ఫాజల్, అబ్దుల్ హాకిమ్, ప్రశాంత్, నిఖిల్, మేఘనత్, నవీన్టి టి ఎన్ ఎస్ పి, నాయకులు గణేష్, వేణు గౌడ్, టి ఎస్ పి నాయకులు రవీందర్ గౌడ్, మహేష్, జీవన్ లు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు




**చిన్నకోడూరు ప్రజాజ్యోతి జూలై 31** చిన్నకోడూరు మండలంలోని పలు ప్రాంతాల్లో కలెక్టర్ హైమావతి పర్యటించారు. మండల కేంద్రమైన చిన్నకోడూరులోని ఆరోగ్య కేంద్రం, ఇందిరమ్మ లబ్ధిదారుల ఇండ్లు, తహశిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో ఆఫీస్, పోస్ట్ ఆఫీస్, రామకృష్ణ ఆగ్రో సెంటర్ లను ఆకస్మికంగా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విధులను సక్రమంగా నిర్వహించి ప్రజలకు సేవలు అందించాలన్నారు ఇందిరమ్మ ఇండ్లను సకాలంలో నిర్మించేటట్లు చూడాలన్నారు. పరిశీలించడంతో పాటు, తాను పలు విషయాలను తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించినట్లు చెప్పారు., రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అనేక పథకాలను జిల్లాలో సమర్ధవంతంగా అమలు చేయడమే ప్రధాన లక్ష్యమన్నారు. ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ ఓపి, క్యాజువాలిటీ, ల్యాబ్‌ను పరిశీలించారు. ఆసుపత్రిలో అందిస్తున్న సేవలపై రోగులతో మాట్లాడారు. వైద్య సేవల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు సూచించారు.

# శ్రావణమాసంలో 10కోట్ల లిఖిత రామనామాలకు శ్రీకారం

**- చుట్టిన శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ**
**- రామకోటి లిఖిత యజ్ఞంలో పాల్గొనండి: రామకోటి రామరాజు**



**గజ్వేల్ ప్రజాజ్యోతి జూలై 31:** రామనామమే ప్రాణమని గత 26 సంవత్సరాలనుండి నిర్విరామంగా తెలుగు రాష్ట్రాల భక్తులతో పాటు, ఇతర రాష్ట్రాల భక్తులచే రామ నామాలను కోట్లాది సంఖ్యలో లిఖింపజేపిచ్చి ముక్తి మార్గాన్ని చూపిస్తున్నారు గజ్వేల్ పట్టణంలోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వారు. శ్రావణమాసంలో 10కోట్ల శ్రీరామ నామాల లిఖిత యజ్ఞానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు మాట్లాడుతూ రామకోటి సంస్థ ద్వారా ప్రతిరోజు లక్షలాది భక్తులు రామ నామాలను లిఖించి ఆ పుస్తకాలను స్వయంగా తీసుకొచ్చి అందిస్తున్నరన్నారు. రామనామ స్మరణ చేస్తే ఆనందం లభిస్తుంది. ఆ నామంలో ఉన్న మంత్రశక్తి మనలో దుఃఖాల్ని సమూలంగా నాశనం చేసి ఆనందాన్ని ఇస్తుందన్నారు. రామకోటి వ్రాయని వారు ఎవరైనా ఉంటే రామకోటి పుస్తకాలను అద్దాల మందిరం వద్ద ఉచితంగా అందిస్తున్నమన్నారు.

# పోతిరెడ్డిపల్లి పెద్దరాజుపేట పాఠశాలకు ప్రహరి గోడ నిర్మించాలి

**- సిపిఐ ఆధ్వర్యంలో చేర్యాల తహసిల్దార్‌కు వినతి**



**చేర్యాల జూలై31(ప్రజాజ్యోతి):** చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి- పెద్ద రాజుపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు ప్రహరి గోడ నిర్మించాలని కోరుతూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చేర్యాల తహసిల్దార్ దిలీప్ నాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల గ్రామానికి దూరంగా ఉండడంతో పాటు ప్రహరీ గోడ లేకపోవడం వల్ల విషపూరితమైన చీడ పురుగులు, పాములు, తేళ్లు సంచరిస్తున్నాయని, పాఠశాల చుట్టూ ఉన్న చెట్లకు రక్షణ లేకపోవడం, సాయంత్రం వేళ అసాంఘిక కార్యకలాపాలు చేపట్టే పరిస్థితి ఉందన్నారు. వెంటనే ప్రహరీ గోడను మంజూరు చేసి నిర్మాణ పనులను చేపట్టేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి కత్తుల భాస్కర్ రెడ్డి, జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల కమిటీ సభ్యులు పొనుగోటి శ్రీనివాస్ రెడ్డి, ఆరుట్ల లింగం, తుమ్మలపల్లి అనిల్, సిద్ధిరాం భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ గ్రేట్ డిప్యూటీ కలెక్టర్‌గా రమాదేవి

**- పదోన్నతి పొందిన మెదక్ ఆర్‌డిఓ**
**- మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్‌ను కలిసి పూలబోకే అందించిన రమాదేవి**
**- శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్**



**మెదక్ (ప్రజాజ్యోతి) 31 జూలై** స్పెషల్ గ్రేట్ డిప్యూటీ కలెక్టర్గా మెదక్ ఆర్డీవో రమాదేవికి పదోన్నతి లభించింది. ఇటీవల ప్రభుత్వం డిప్యూటీ కలెక్టర్లకు స్పెషల్ గ్రేట్ డిప్యూటీ కలెక్టర్లగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 46 మందికి పదోన్నతి కల్పించింది. ఇందులో మెదక్ ఆర్డీవో రమాదేవికి పదోన్నతి రావడం పట్ల వివిధ శాఖల జిల్లా అధికారులు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. పదోన్నతి పొందిన రమాదేవికు జిల్లా కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదోన్నతి బాధ్యతలను మరింత రెట్టింపు చేస్తుందని రెవెన్యూ పరంగా ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు సమర్ధవంతంగా అమలు చేయడంలో రమాదేవి సేవలు. అభినందనీయమన్నారు.

# సెక్టర్ సమావేశంలో సిడిపిఓ హేమ భార్గవి



**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూలై 31** అంగన్వాడి టీచర్లు సమయపాలన పాటించాలని కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలని కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ఆటపాటలతో విద్యాబోధన చేయాలని నర్సాపూర్ ప్రాజెక్ట్ సిడిపిఓ హేమ భార్గవి సూచించారు. బుధవారం మండల పరిధిలోని పాంపల్లి అంగన్వాడి కేంద్రంలో సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ హేమ భార్గవి హాజరై రికార్డులను పరిశీలించారు. అలాగే ఆన్లైన్ ,ఆఫ్లైన్ పరిశీలించి చిన్నారుల వయసుకు తగ్గ ఎత్తు బరువులను పరిశీలించారు. అలాగే కిచెన్ గార్డెన్ సందర్శించారు. ఈ సందర్భంగా హేమ భార్గవి మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు సమయపాలన పాటించాలన్నారు. రికార్డులు ఎప్పటికప్పుడు పూర్తి చేసుకోవాలన్నారు. చిన్నారులకు ఆటపాటలతో విద్యాబోధన చేయాలన్నారు. కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైలాపూర్ సెక్టర్ సూపర్వైజర్ లక్ష్మి, ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు

# భూ నిర్వాసితుల ప్లాట్లను పట్టా చేసి ఇవ్వాలి



**వర్గల్ ప్రజాజ్యోతి జూలై 31** వర్గల్ మండల కేంద్రంలో టిజిఐసిలో భూములు కోల్పోయిన భూనిర్వాసితులకు ప్రభుత్వం అందించే ప్యాకేజీలను త్వరగా ఇవ్వాలని,వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు విద్యుత్ సరఫరాను యధావిధిగా కొనసాగు వేయించాలంటూ డిమాండ్ చేస్తూ టీజిఐఐసీ జోనల్ కార్యాలయంలో జోనల్ మేనేజర్ అనురాధకు భూ నిర్వాస్తులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం వర్గల్ గ్రామంలో సర్వే నెంబర్ 1510,1495,1209,854 లో సుమారు 1200 ఎకరాల భూమిని సేకరించి అరకుర నష్టపరిహారం అందించి భూములను బలవంతంగా లాక్కుంది. అలాగే భూములు కోల్పోయిన రైతులకు ప్లాట్లను మంజూరు చేయడం జరిగింది. భూములను మాత్రం కంపెనీలకు కట్టబెట్టి రైతులను నట్టేట ముంచింది. రైతులకు ఇవ్వాల్సిన నష్టపరిహారం పూర్తిస్థాయిలో అందించి రైతులకు ఇచ్చిన ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయించేంతవరకు భూములను కంపెనీలకు ఇవ్వమని డిమాండ్ చేశారు. గత10 నెలల క్రితం భూ నిర్వాసితుల ఇంటి స్థలాలను అన్ని హంగుల్లో అభివృద్ధి పరిచి రిజిస్ట్రేషన్ చేసి ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి చేపట్టకపోగా రిజిస్ట్రేషన్ కూడా చేయలేదని వాపోయారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు కేటాయించి రిజిస్ట్రేషన్లు చేసేంతవరకు ధర్నాలు కొనసాగిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# ప్రహరీ గోడ లేక ప్రమాదం అంచున విద్యార్థులు

**- డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి**





**గజ్వేల్ జులై 31 ప్రజా జ్యోతి** ప్రహరిగోడ లేక విద్యార్థులు ప్రమాదానికి గురయ్యే అవకాశముందని వెంటనే తప్పని సరిగా ప్రహరిగోడ నిర్మించాలని గురువారం గజ్వేల్ గిరిజన హాస్టల్ సందర్శించిన సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్రకార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏగొండ స్వామి మాట్లాడుతూ గజ్వేల్ ఎస్టీ హాస్టల్ లో ప్రహరిగోడ లేక పాములు, పందులు, కుక్కలు, తేళ్ళు సంచరించి కాటేసే ప్రమాదమున్నందున అధికార యంత్రాంగం స్పందించి ప్రహరిగోడ నిర్మాణంతో పాటు,దోమ తెరలు మరియు మూడు నెలలుగా రాని కాస్మోటిక్ చార్జీలు అందివ్వాలన్నారు. పాఠశాలలు ప్రారంభమై నెల 15 రొజులవుతున్న విద్యార్థులకు ప్లేట్లు,గ్లాసులు పంఫిణి చేయలేదన్నారు. టూటర్స్ ను నియమించి క్రమంతప్పకుండా పిల్లలకు ట్యూషన్ చెప్పి, ఏను ఏఎన్ఎం ద్వారా విద్యార్థులకు హెల్త్ చెకాఫ్ చేయలన్నారు.మెను ప్రకారం విద్యార్థులకు తాజా కురగాయలతో కుడిన వండిన వంటలతో భోజనం పెట్టాలన్నారు. ఈకార్యక్రమంలో డిబిఎఫ్ గజ్వేల్ మండల అధ్యక్షులు ఊశుళ్ళ చంద్రం విద్యార్థులు పాల్గొన్నారు.

# వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్ర నిర్వహణ అద్భుతం

**- అమ్మవారిని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం**
**- చదువుల తల్లి సన్నిధిలో తన మనవడికి అక్షర స్వీకారం**
**- సిద్ధాంతి చంద్రశేఖర శర్మ నేతృత్వంలో మరింత పురోగతి సాధించాలని ఆకాంక్ష**
**- ఆలయం వద్ద చక్కటి ఏర్పాట్లు ఎంతో సంతోషం కలిగించింది**




**వర్గల్ ప్రజాజ్యోతి జూలై 31** కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలోని వర్గల్ శ్రీ విద్యా సరస్వతి ఆలయ నిర్వహణ అద్భుతంగా ఉందని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం తన మనవడు భవ్యాంక్ కు అక్షర అభ్యాసం చేయించడంతో పాటు కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, వేద పండితులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం కౌన్సిల్ డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకోవడం తమ పూర్వజన్మ సుకృతం కాగా, చదువుల తల్లి సన్నిధిలో తన మనవడికి శాస్త్రోక్తంగా అక్షర శ్రీకారం చేయించడం సంతోషంగా ఉందని స్పష్టం చేశారు. క్షేత్ర వ్యవస్థాపకులు, బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తూ క్షేత్రం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఆహ్లాదకర వాతావరణం, కొండలపై వెలసిన శ్రీ విద్యాధరి అమ్మవారు భక్తుల కొంగు బంగారంగా విలసిల్లుతుండగా, ఈ సముదాయం గొప్ప ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా ప్రసిద్ధి చెందుతుందని అన్నారు. ఇతర ఆలయాలతో పోల్చితే ఇక్కడి భిన్నమైన పద్ధతులు తనను ఎంతో మంత్రముగ్ధుడిని చేశాయని చెప్పారు. ఆలయ అభివృద్ధికి తమ సంపూర్ణ సహకారం ఉంటుందని వివరించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

**- బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు**
**-బిజెపి మండల సీనియర్ నాయకులు కర్రే వెంకటేశం**



**వెల్దుర్తి ప్రజాజ్యోతి జులై 31** వెల్దుర్తి మండల కేంద్రంలో స్థానిక సంస్థల కార్యాశాల కార్యక్రమంలో రాగి రాములు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి ఒంటరిగా పోటీ చేసి వెల్దుర్తి మండల వ్యాప్తంగా ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలు దక్కించుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ 11% జనాభా ఉన్న ముస్లింలను బీసీలో చేర్చి బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 42 శాతం లో 10 శాతం ముస్లిం రిజర్వేషన్ పోతే కేవలం బీసీలకు 32 శాతం మాత్రమే రిజర్వేషన్ అవకాశం లభిస్తుందని, దీంతో బీసీలు తీవ్ర అన్యాయానికి గురవుతారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని చిత్తశుద్ధి ఉంటే అఖిలపక్షాన్ని తీసుకెళ్లి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వద్దకు వెళ్లాలని ముఖ్యమంత్రికి సూచించారు. 10% ముస్లిం రిజర్వేషన్లు తొలగించి బీసీలకు మాత్రమే 42% రిజర్వేషన్ అమలు చేస్తే భారతీయ జనతా పార్టీ మద్దతు తెలుపుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ నెంబర్ రాగి రాములు, వెల్దుర్తి మండల అధ్యక్షుడు పడిగే దాసు, ఉపాధ్యక్షుడులు కుస్తీ బాల కిషన్, నర్సింలు, జనరల్ సెక్రెటరీ గడ్డం నాగరాజ్, సీనియర్ నాయకులు కర్రె వెంకటేష్ ముదిరాజ్, అర్జున్ పాల్గొన్నారు

# పల్లా సహకారం..పెదోళ్ళకు ఉపకారం




**చేర్యాల జూలై31(ప్రజాజ్యోతి):** చేర్యాల పట్టణపరిధిలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో 52 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారు. గురువారం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు చేర్యాల మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ నాగేందర్ ప్రొసీడింగ్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు ఎమ్మెల్యే పల్లా చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రాజు

**జగదేవపూర్: జూలై 31(ప్రజాజ్యోతి)** తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జగదేవపూర్ కు చెందిన రాగుల రాజు ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షులు సుంకరబోయిన మహేష్ ముదిరాజ్ నియమించడం జరిగింది. ముదిరాజ్ కుల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తూ ముదిరాజుల అభివృద్ధికి తోడ్పడుతూ ముదిరాజులను రాజకీయ చైతన్యం వైపు నడిపించాలని కోరుకుంటూ తక్షణమే ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా విధులు ప్రారంభించాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పర వేణు రంజిత్ ముదిరాజ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాశబోయిన శేఖర్ ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోయిని దేవరాజ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# హైకోర్టు తీర్పుపై హర్షం

**- ఎన్నో ఏళ్ల పోరాటానికి నేడు ఫలితం దక్కింది**
**- మహిళా ప్రతినిధుల జిల్లా బాధ్యులు సంతోషి కుమారి**

**మెదక్( ప్రజాజ్యోతి )** 2003 డిఎస్సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఇచ్చిన హైకోర్టు తీర్పుపై మెదక్ మరియు హవేలిఘన పూర్.2003 సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. డీఎస్సీ 2003 ఉపాధ్యాయులు 20 ఏళ్లుగా పాత పెన్షన్ అమలు చేయాలని కోరుతూ హైకోర్టులో కేసు వేయగా మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తమకు అనుకూలంగా తీర్పు ఇవ్వడంపై పి ఆర్ టి యు టీఎస్ డీఎస్సీ 2003 మహిళా ప్రతినిధుల జిల్లా బాధ్యులు సంతోషి కుమారి, త్రిజేత, విమల, మీనా, విశ్వరూప హర్షం వ్యక్తం చేశారు .బుధవారం రోజు వారు మెదక్ జిల్లా కేంద్రం లో మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల పోరాటానికి నేడు ఫలితం దక్కిందని ఈ తీర్పును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసేలా చూడాలని వారన్నారు ప్రభుత్వంలో అనాలోచిత విధానాలతో నియామకాలు ఆలస్యం అయ్యాయన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు తీర్పుకు అనుగుణంగా ఉపాధ్యా యులు అందరికీ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వెంటనే జీవోలను విడుదల చేయాలని వారు కోరారు.



# ఎరువుల అమ్మకాలు నిలిపివేస్తూ స్టాప్ సేల్ నోటీస్




**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూలై31** యూరియా, ఏం ఓ పి, ఎస్ ఎస్ పీ ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తున్న శ్రీ భాగ్యలక్ష్మి ట్రెడర్స్ కు అట్టి ఎరువులను అమ్మకాలను మాత్రమే 21 రోజులు ఎరువుల అమ్మకాలు నిలిపివేస్తూ స్టాప్ సేల్ నోటీస్ ఇవ్వడం జరిగిందని కౌడిపల్లి వ్యవసాయ అధికారి స్వప్న పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డీలర్లు తప్పనిసరిగా ఎరువులను పిఓఎస్ మిషన్ల ద్వారా మాత్రమే అమ్మకాలు జరపాలని తప్పనిసరిగ రైతు యొక్క ఆధార్ కార్డు వివరాలను లేదా వారి వెలిముద్రలు తీసుకోని మాత్రమే విక్రయించాలని డీలర్లు ఎప్పటికప్పుడు వివరాలు సరి చేసుకోవాలని ఏరువుల లభ్యతను బోర్డుపైన ప్రదర్శించాలని ఎమ్మాపి ధరలకు మించి ఎరువులు అమ్మితే ఎరువుల నియంత్రణ చట్టం 1985 అతిక్రమించినట్లయితే చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఏవో స్వప్న జాదవ్ తెలిపారు. రైతులు తప్పనిసరిగా నియమిత సిఫార్సు మేరకే ఎరువులను వాడాలని మోతాదుకు మించి ఎరువులను వాడడం వల్ల చీడ పీడలు ఎక్కువగా సోకే అవకాశం ఉ ందనీ అన్నారు. ముఖ్యంగా యూరియా వాడకాన్ని తగ్గించాల్సింది గా రైతులను కోరడం జరిగింది.

## హైదరాబాద్ ముంపు నివారణకు కీలక నిర్ణయం

: సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధానికి సీఎం నిర్ణయానికి అభినందనలు



**కుత్బుల్లాపూర్ జులై 31(ప్రజా జ్యోతి) :** సింగల్ యూస్ ప్లాస్టిక్ నివారించడానికి ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయానికి కృతజ్ఞతలు రాష్ట్రంలో హైదరాబాదులో విచ్చల విడిగా నాణ్యతలేని కవర్లు వాడడం వల్ల అట్టి కవర్లు ఇస్తరాకులు మోరీల్లో డ్రైనేజీల్లో నుండి హైదరాబాద్ వర్షం వచ్చినప్పుడు మునిగిపోతుందని, గోమాత, జలమత, బుమతాను, కాపాడిన వారము, కావున దీనిపై నిర్ణయం తీసుకున్నందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలపరుస్తూ ఇది తయారీ దారులపై కఠిన నిర్ణయాలు తీసుకోవాలని కంపెనీ యజమానులకు జైలు శిక్ష విధించే విధంగా చట్టం తీసుకురావాలని దీనితో పర్యావరణమే కాకుండా ప్రజల ఆరోగ్యాలు చెడిపోయి క్యాన్సర్ వివిధ రోగాలకు గురి అవుతున్నారని ప్రముఖ డాక్టర్ నాగేశ్వరరావు చెప్పడం కూడా మనం పేపర్లో చదివే ఉన్నాం. ఈ నిర్ణయానికి కట్టుబడి ఉండి ప్రజలను అవగాహన కల్పిస్తూ పాఠశాలల్లో మందిరాల వద్ద ప్లెక్సీలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి కో ల రవీందరముది రాజ్ పర్యావరణ ప్రేమికుడు సూచించారు దీనివలన గ్రామ రైతు లకు ఉపాది, మోదుగ, అరటి మొక్కలు, పెంచుతారు, దాని వలన పశువుల కు దాన, పంటకు యేరువు, లభించును.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

– ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ జులై 31(ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు..జఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు.అదే విధంగా పలు ప్రాంతాలలో జరగబోయే వివిధ శుభకార్యాల వేడుకలు మరియు బోనాల ఉత్సవాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు..

## జనహిత పాదయాత్రకు భారీగా తరలివెళ్లిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు



**కుత్బుల్లాపూర్ జులై 31(ప్రజాజ్యోతి) :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ఇంచార్జి శ్రీమతి మీనాక్షి నటరాజన్ మరియు టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో రంగారెడ్డి జిల్లా, పరిగి నియోజకవర్గం నుండి వర్దన్నపేట్ వరకు నేడు జనహిత పాదయాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి జమేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అధ్యక్షతన జకుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మరియు మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ఆధ్వర్యంలో బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి పాదయత్రకి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, యువజన నాయకులు, మైనారిటీ నాయకులు మరియు కాంగ్రెస్ అభిమానులు భారీఎత్తున తరలి వెళ్లారు.

## పేదల పాలిట వరం సీఎం సహాయనిధి

వి.జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, ఆగస్టు31 (ప్రజాజ్యోతి) :** గతంలో లేని విధంగా తెలంగాణ ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. 15 మంది లబ్ధిదారులకు 8,90,000/– ల చెక్కుల పంపిణీ చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్.పేద ప్రజలకు ఆరోగ్య విషయంలో సీఎం సహాయనిధి వరం లాంటిదని,ప్రజా ప్రభుత్వం ఆరోగ్య తెలంగాణ దిశగా కృషి చేస్తుందని,గురువారం రోజున కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 15 మంది లబ్ధిదారులకు 8,90,000/– రూపాయల చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదలకు ఆరోగ్య పరంగా అండగా నిలిచిందని,స్థానికంగా ప్రతి నెల సీఎం సహాయనిధి చెక్కుల లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.అనారోగ్యంతో చికిత్స పొందిఅనంతరం మా కార్యాలయంలో ఇచ్చిన ప్రతి ఒక్కరికి సహాయం అందిస్తున్నామని చెప్పారు.సీఎంఆర్ఎఫ్ ద్వారా రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలకు ఎల్ ఓ సి ద్వారా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందిస్తున్నామని అన్నారు. విద్యా, వైద్యం సమపాలుగా అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.భగవంతుడి ఆశీస్సులతో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి విజయానికి సోపానం

–సేవ్ ఎర్త్ మిషన్‌కు అధ్యక్షుడు సందీప్ చౌదరి



**హైదరాబాద్, జూలై 31 (ప్రజాజ్యోతి) :** ఓటమి విజయానికి సోపానం అని ప్రముఖ భారతీయ వాతావరణ పోరాట యోధుడు, ఆవిష్కర్త, సేవ్ ఎర్త్ మిషన్‌కు భారతదేశ అధ్యక్షుడు సందీప్ చౌదరి సందీప్ చౌదరి అన్నారు. ఎలోన్ మస్క్ సహ–స్థాపించిన పేపాల్ ద్వారా నష్టపోయి ఆర్థికంగా చితికిపోయిన సమయంలో గూగుల్ తనను తిరిగి పైకి లేపిందని సందీప్ గుర్తు చేసుకున్నాడు. ఇటీవల కేవలం ఒక గంటలో 5 లక్షలకు పైగా చెట్లను నాటి గిన్నిస్ వరల్డ్ రికార్డ్ నమోదు చేశాడు. 'ది బిగ్గెస్ట్ కేస్ స్టడీ ఆన్ ఎర్త్'తో యువతను ప్రేరేపిస్తున్నట్లు తెలిపారు. ఎలోన్ మస్క్ అంగారక గ్రహాన్ని చేరుకోవాలని కలలు కంటున్నాడని, కానీ తాను భూమిని సరిచేయాలని కలలు కంటున్నానని తెలిపారు. గూగుల్ తనకు రెండవ జీవితాన్ని ఇచ్చిందని, ఇప్పుడు తాను భూమికి రెండవ అవకాశం ఇవ్వాలనుకుంటున్నానని సందీప్ చెప్పారు.

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిసిన బౌరంపేట్ "బంగారు మైసమ్మ దేవాలయం" కమిటీ సభ్యులు



**కుత్బుల్లాపూర్ జులై 31(ప్రజాజ్యోతి) :** చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో దుండిగల్ మున్సిపాలిటి పరిధి బౌరంపేట్ బంగారు మైసమ్మ దేవాలయం కమిటీ నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మురళీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ మున్సిపల్ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

– షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ – 27వ వార్డులో టియుఎఫ్ఐడిసి నిధుల ద్వారా 3కోట్ల 36లక్షలు రూపాయలతో పనులు

– తిరుమల కాలనీ సిసి రోడ్డు, అందర్ గ్రౌండ్, వెంకటేశ్వర కాలనీ పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

– మాజీ తహసిల్దార్ సరాపు జగదీశ్వర్ దంపతులను సన్మానించిన ఎమ్మెల్యే



**నందిగామ, జూలై 31(ప్రజాజ్యోతి) :** రంగా రెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపల్ 27 వార్డులో టియుఎఫ్ఐడిసి నిధుల ద్వారా 3కోట్ల 36లక్షలు రూపాయలుతో తిరుమల కాలనీ సిసి రోడ్డు, అందర్ గ్రౌండ్, వెంకటేశ్వర కాలనీ పార్కు అభివృద్ధి పనులను ప్రారంభించారు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ రోడ్ల పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్మించి, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మెరుగైన రోడ్డు సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశంతో అభివృద్ధి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర కాలనీ పర్యటనలో మాజీ తహసిల్దార్ సరాపు జగదీశ్వర్ దంపతులను మర్యాదపూర్వకంగా కలుసుకొని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, మాజీ కౌన్సిలర్ విజయశ్రీ మురళీ మోహన్(అప్పి), మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, కాలనీ వాసులు జగదీశ్వర్, విశ్వనాథ్,కొత్త రమేష్,,పోలేపల్లి అంజయ్య గౌడ్, జగన్ గౌడ్ శుక్లవర్ధన్ రెడ్డి,నవీన్ సమీర్,అంజద్ గోరి, వెంకట్ రెడ్డి, రాము, నేతలు అగ్గనూర్ విశ్వం, అగ్గనూర్ బస్వం, చెంది తిరుపతి రెడ్డి,మహ్మద్ ఇబ్రహీం,అందే మోహన్ ముదిరాజ్, కృష్ణ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, బాలరాజు గౌడ్, విజయ్ కుమార్ రెడ్డి,శ్రీనివాస్ యాదవ్, మసూద్ ఖాన్, నవీన్ గౌడ్, సందీప్ గౌడ్,మంగ అశోక్, మంగ మధు, బాలలింగం కుమార్, కొప్పునూరి ప్రవణ్, గోపాల్, బచ్చలి నరేష్, మహమ్మద్, గంగమోని సత్తయ్య, మొక్షిత్, వినెట్ జమీల్, మాధువలు యాదవ్, దిలీప్, నల్లమోని శ్రీదర్, బాల గంగాధర్ తిలక్, సాయి రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ పోలీసులు పదవీ విరమణ చేస్తున్న అధికారులకు హృదయపూర్వక వీడ్కోలు

సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి





**శేరిలింగంపల్లి, జూలై 31(ప్రజాజ్యోతి) :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ జూలై 31, 2025న కమిషనర్ కార్యాలయ ఆడిటోరియంలో పదవీ విరమణ చేస్తున్న ముగ్గురు (3) అధికారులను సత్కరించడానికి గౌరవప్రదమైన వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి, ఐపీఎస్,జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) డాక్టర్ గజారావు భూపాల్, ఐపీఎస్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పదవీ విరమణ చేస్తున్న అధికారులకు వారి పెన్షన్ పత్రాలను అందజేశారు మరియు వారి కెరీర్ అంతటా వారు చేసిన అచంచలమైన అంకితభావం, నిబద్ధతకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. శాంతిభద్రతలను కాపాడటంలో వారి కీలక పాత్రలను, శాఖ వృద్ధి, సామర్థ్యం కోసం వారి గణనీయమైన కృషిని ఆయన హైలైట్ చేశారు. పదవీ విరమణ తర్వాత సంతృప్తికరమైన జీవితాన్ని స్వీకరించడానికి వారిని ప్రోత్సహిస్తూ, వారి కుటుంబాలపై దృష్టి పెట్టాలని, అభిరుచులను కొనసాగించాలని మరియు సమాజ సేవలో పాల్గొనాలని, వారి అనుభవ సంపదను సమాజానికి తోడ్పడటం కొనసాగించాలని ఆయన వారికి సూచించారు.పదవీ విరమణ చేసిన అధికారులతో వారి కుటుంబ సభ్యులు సహోద్యోగులు కలిసి హృదయపూర్వకమైన, భావోద్వేగ వాతావరణాన్ని సృష్టించడంతో వీడ్కోలు కార్యక్రమం చిరస్మరణీయంగా మారింది. డబ్ల్యు%ఇ% సిఎస్ డబ్లు డిసిపి సృజన కర్ణం, సి ఎ ఆర్ హెచ్ క్యూ ఆర్ టి ఎస్ డిసిపి సంజీవ్, అడ్మిన్ ఏడిసిపి రవిచందన్ రెడ్డి, మాదాపూర్ ఎస్ బి ఏడిసిపి రవికుమార్, కార్ హెచ్ క్యూ ఆర్ టి ఎస్ ఎడిసిపి షమీర్, క్రైమ్స్–1 ఏడిసిపిఎం రామ్ కుమార్, బాలానగర్ ఎల్/ఓ ఎడిసిపి సత్యనారాయణ, రాజేంద్ర నగర్ ఎల్/ఓ ఎడిసిపి శ్రీనివాసరావు, సీఈఓ వెంకట్ రెడ్డి, సీఏఓ అడ్మిన్ గీత,ఏఎస్ఐ కో–ఆపరేటివ్ సొసైటీ ఇన్‌ఛార్జ్ జి.మల్లేశం వంటి సీనియర్ అధికారులు పదవీ విరమణ చేసిన అధికారులకు తమ ప్రశంసలు మరియు శుభాకాంక్షలు తెలియజేయడానికి హాజరయ్యారు.

## వెల్ ప్రీ-సర్టిఫికేషన్‌ను సాధించిన ప్రపంచంలోనే అతిపెద్ద, భారతదేశంలోని ఏకైక నివాసం

ప్రాజెక్టుగా అవతరించిన హైదరాబాద్‌లోని కాస్కేడ్స్ నియోపోలిస్



**శేరిలింగంపల్లి, జూలై 31 (ప్రజాజ్యోతి) :** భారతదేశ రియల్ ఎస్టేట్ ఆకాంక్షలకు ప్రధాన ప్రోత్సాహకంగా, శక్తివంతమైన హైదరాబాద్ నగరానికి గర్వకారణంగా, ది కాస్కేడ్స్ నియోపోలిస్‌కు ఇంటర్నేషనల్ వెల్ బిల్డింగ్ ఇన్‌స్టిట్యూట్ వెల్ వి2 ప్రీ–సర్టిఫికేషన్ ప్లాటినం అవార్డును ప్రదానం చేసింది.ఈ గుర్తింపు ది కాస్కేడ్స్ నియోపోలిస్‌ను భారతదేశంలో మొట్టమొదటి, ప్రపంచంలోనే అతిపెద్ద నివాస అభివృద్ధిగా నిలుపుతుంది. మన పరిసరాలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తాయనే దానిపై పూర్తిగా దృష్టి సారించిన ప్రపంచంలోనే మొట్టమొదటి భవన ప్రమాణం వెల్ అయినప్పటికీ, ఆరోగ్యం, వెల్నెస్–కేంద్రీకృత డిజైన్‌ను అభివృద్ధి చేయడానికి వెల్ బిల్డింగ్ స్టాండర్డ్‌ను అభివృద్ధి చేసి నిర్వహించే ప్రపంచ సాధికారత కలిగిన సంస్థ ఐ డబ్ల్యు డి ఐ. ఇంకా ప్రారంభించబడని,ది కాస్కేడ్స్ నియోపోలిస్ అనేది రూ. 3169 కోట్ల విలువైన 63 అంతస్తుల 217 మీటర్ల పొడవైన మెగా రెసిడెన్షి యల్ ప్రాజెక్ట్, ఇది జిహెచ్ఆర్ లక్ష్మీ అర్బన్‌బ్లాక్స్ ఇన్‌ఫ్రా ఎల్ఎల్ పి యొక్క మెగా రెసిడెన్షియల్ ప్రాజెక్ట్, ఇది ప్రధా నంగా హైదరాబాద్‌లో కార్యక్రమాలను నిర్వహిస్తోన్న లెగసీ రియాలిటీ కంపెనీలు అయిన జిహెచ్ఆర్ ఇన్‌ఫ్రా, లక్ష్మీ ఇన్‌ఫ్రా,అర్బన్‌బ్లాక్స్ రియాలిటీ ప్రమోటర్ల ఉమ్మడి కన్సార్టియం.

ఈ సర్టిఫికేషన్ నివాసితుల శ్రేయస్సుకు ఎలా ముఖ్యమైనది. వెల్ మూల్యాంకనంలో భాగంగా, ది కాస్కేడ్స్ నియోపోలిస్ నివాసితుల ఆరోగ్యమును నేరుగా ప్రభావితం చేసే పది అంతర్–సంబంధిత నేపథ్యంలలో అంచనా వేయబడింది గాలి, నీరు, పోషణ, కాంతి, కదలిక, ఉష్ణ సౌకర్యం, ధ్వని, పదార్థాలు, మనస్సు మరియు సమాజం. అధునాతన వడపోత, వెంటిలేషన్ వ్యవస్థలు ద్వారా నివాసితులు మెరుగైన ఇండోర్ గాలి నాణ్యతను పొందుతారు. అధిక సహజ కాంతి,పగటిపూట కాంతి ఇళ్లలోకి అధికంగా రావటం,ఉద్గారాలను తగ్గించడానికి, శ్వాసకోశ ఆరోగ్యానికి మద్దతు ఇవ్వడానికి జాగ్రత్తగా ఎంచుకున్న పదార్థాల ద్వారా మెరుగైన అనుభవాలను పొందుతారు. ఒత్తిడి, అలసటను తగ్గించడానికి ఉష్ణోగ్రత, శబ్ద నియంత్రణలు ఏకీకృతం చేయబడ్డాయి. మొత్తం లేఅవుట్ తోటి నివాసితులతో అనుబంధం పెంచుకోవటానికి, మైండ్‌ఫుల్‌నెస్ మరియు పరస్పర సంభాషణలను ప్రోత్సహిస్తుంది. ఎక్కువ సమతుల్యత,శక్తితో కూడిన జీవనశైలిని ప్రోత్సహించడానికి డిజైన్‌లోని ప్రతి అంశం క్రమాంకనం చేయబడింది.

## ఫాతిమా బేగంకు ఎక్స్ గ్రేషియా చెక్కును అందచేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్





**నందిగామ, జూలై 31(ప్రజాజ్యోతి):** నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామానికి చెందిన ఫాతిమా బేగం కుమార్ అజ్మీత్ 2019 లో విద్యుత్ షాక్ కు గురై మృతి చెందాడు. అప్పటి నుండి పరిహారం కోసం ఆ కుటుంబం అధికారుల చుట్టూ తిరుగుతుంది. చేగూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంకాల శ్రీశైలం షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఎమ్మెల్యే విద్యుత్ అధికారులతో మాట్లాడి పాతిమా బేగం కు ఎక్స్ గ్రేషియా 500000 చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ చెక్కును బాధితురాలికి అందచేయడం లో ప్రముఖ పాత్ర మంకాల శ్రీశైలం పోషించారు. ఈ కార్యక్రమంలో మాని ఎంపీపీ శివ శంకర్ గౌడ్, నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## పార్ది భక్తిలో స్థానిక సమస్యలపై పర్యటించిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



**బాలానగర్, జులై 31 (ప్రజాజ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గ, మూసాపేట్ సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని పార్ధీ బస్తి లో (పిట్టల బస్తి లో) జిహెచ్ఎంసి ఏఈ రాధాకృష్ణ, జలమండలి సానిటరీ సూపర్వైజర్ సాయి, స్వామి తో కలిసి పిట్టల బస్తీలో స్థానిక కార్పొరేటర్ మండల సతీష్ గౌడ్ పర్యటించారు. పర్యటనలో భాగంగా కార్పొరేటర్ దృష్టికి వచ్చిన సమస్యలు ఒక వీధిలో కొంత భాగం డ్రైనేజీ వేయాలని, అనంతరం రోడ్డు వేయాలని, స్థానికులు కోరారు. రోడ్డు కొరకు నిధులు మంజూరు చేసి గుత్తేదారు కూడా పనులు చేయడానికి రెడీగా ఉన్నాడని త్వరలో జలమండలి పై అధికారులతో మాట్లాడి భూగర్భ డ్రైనేజీ నూతన లైన్ వేసి అనంతరం రోడ్డు కూడా వేయిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం పిట్టల బస్తీ యువత కోసం ఏర్పాటుచేసిన జిమ్ ను పరిశీలించి వారికి కొద్దిపాటి వ్యాయామ పరికరాలు కావాలని కోరడంతో అవి కూడా త్వరలో ఏర్పాటుచేసి జిమ్ ను ప్రారంభిస్తామని యువతకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బబ్లు, జయమ్మ, గణేష్, రాజేశ్వర్, సురేందర్ పాల్గొన్నారు.

## పొలంలో నెలకొరిగిన విద్యుత్ స్తంభం

పొంచి ఉన్న ప్రమాదం



**తాండూర్ జులై 31 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం అంతారం తాండ ప్రధాన రోడ్డు మార్గంలోని ఓ పంట పొలంలో విద్యుత్ స్తంభం నేలకొరిగింది. అట్టి విద్యుత్ స్తంభాన్ని సరిచేయాలన్న సోయి కూడ విద్యుత్ శాఖ అధికారులకు లేనట్లు కనిపిస్తుందనే విమర్శలు వినిపిస్తున్నాయి. నేలకొరిగిన విద్యుత్ స్తంభాన్ని గమనించక పోతే పెద్ద ప్రమాదమే జరిగే అవకాశం ఉందని పలువురు స్థానికులు చెప్తున్నారు. రాత్రి వేళలో స్థానిక ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు గాను విద్యుత్ స్తంబాలకు వీధి దీపాలు అమర్చారు. విద్యుత్ బల్బులు అమర్చిన స్తంభం నేలకొరకడంతో రాత్రి వేళలో అక్కడ చీకట్లు అలుముకునే అవకాశం ఉంది.ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి నేలకొరిగిన విద్యుత్ స్తంభాన్ని సరిచేయాలని కోరుతున్నారు.

## శ్రీ ఏకాంబరి రామలింగేశ్వర టెంపుల్ ట్రస్ట్ ద్వారా వినికిడి పరికరాలు పంపిణీ



**బషీరాబాద్ జూలై 31 ప్రజాజ్యోతి :** బషీరాబాద్ మండలం శ్రీ ఏ కంబరి రామలింగేశ్వర దేవాలయం ప్రాంగణంలో ఈ శ్రావణమాసంలో రెండవ సోమవారం రోజు అనగా ఆగస్టు 4 ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఏకాంబ్రి రామలింగేశ్వర టెంపుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వినికిడి లోపం ఉన్నవారికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది అని ఏకాంబరి రామలింగేశ్వర టెంపుల్ ట్రస్ట్ వారు ప్రకటనలో తెలిపారు, అన్ని రకాల వినికిడి పరికరాలపై 40% వరకు శ్రీ ఏకాంబిరి రామలింగేశ్వర టెంపుల్ ట్రస్ట్ సహకారం ఉంటుందని, పరీక్షలు నిర్వహించడానికి స్పెషలిస్ట్ డాక్టర్ తలారి శ్రీశైలం ఎంఏఎస్ఎల్ పి, పూణే, డాక్టర్ జోగి ఆంజనేయులు ఎం ఏఎస్ఎల్‌పి, హైదరాబాద్, ఇట్టి కార్యక్రమాన్ని శ్రీ ఏకాంబి రామలింగేశ్వర టెంపుల్ సభ్యులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వినికిడి పరీక్షలు చేయించుకోవాలి అనుకునేవారు క్రింది నెంబర్లను సంప్రదించి మీ పేరు నమోదు చేసుకోగలరు. 8555804299, 630277944

## శిథిల ఇళ్లలో భయం భయంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయండి



**బషీరాబాద్ జులై 31 ప్రజాజ్యోతి :** శిథిల వ్యవస్థకు చేరిన ఇళ్లలో ఉండాలంటే వర్షం వస్తే ఎప్పుడు కూలుతుందో భయం భయంగా ఉంది ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయండి. వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం కాశీంపూర్ గ్రామానికి చెందిన మందారం సౌభాగ్య భర్త శ్యామ్ రెడ్డి శిథిలావ్యవస్థ కు చేరిన ఇళ్లలో ఉండాలంటే భయం వేస్తుంది వర్షం పడితే కూలే పరిస్థితి ఉందని ఇందిరమ్మ ఇల్లుకుదర ఖాస్తు పెట్టుకుంటే రాలేదని వాపోతున్నారు. ఇప్పటికైనా తాండూర్ ఎమ్మెల్యే, అధికారులు, ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతున్నారు.

## ఈస్ట్ మారేడ్ పల్లి శ్రీచైతన్య పాఠశాల నాసాసర్టిఫికెట్స్ బహుకరణ





**శేరిలింగంపల్లి, ఆగస్ట్ 31 (ప్రజాజ్యోతి) :** జాతీయ స్థాయి గుర్తింపు సాధించిన విద్యార్థులు ఈస్ట్ మారేడ్ పల్లి శ్రీ చైతన్య పాఠశాలలో నాసాసర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది.నాసా వారు నిర్వహించిన ఈ ప్రోగాంలో వివిధ ప్రాజెక్టులతో ఈస్ట్ మారేడ్ పల్లి శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమ్యగారు విద్యార్థులను అభినందిస్తూ ఇప్పటి నుంచీ స్పెస్ ప్రోంగ్రామును అవగాహన ఇస్తున్నందుకు శ్రీచైతన్య యాజమాన్యాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో మెహదిపట్నం జోన్ ఏజీఎం కృష్ణగారు,ఆర్.2 చక్రిగారు, కోఆర్డినేర్ జైపాల్,పాఠశాల డీన్ భిక్షపతిగారు, ఐకాన్ ఇంఛార్జ్ అనిల్, సిబ్యాచ్ ఇంఛార్జ్ స్వప్న, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## నగరంలో రెండవ స్టోర్ ప్రారంభించిన ప్రముఖ ఎథ్నిక్ వేర్ బ్రాండ్ కళాధర్



**హైదరాబాద్, జూలై 31 (ప్రజాజ్యోతి) :** తెలంగాణలో 60 ఏళ్లుగా నమ్మకమైన ఎథ్నిక్ వేర్ బ్రాండ్ కళాధర్ వ్యాపార విస్తరణలో భాగంగా తాజాగా నగరంలో కొత్త స్టోర్‌ని ప్రారంభించినట్లు కళాధర్ వ్యవస్థాపకులు కళాధర్ రచబతుని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ కేవలం రెండు నెలల వ్యవధిలోనే మణికొండ, కొత్తపేట లలో రెండు కొత్త స్టోర్‌లను ప్రారంభించినట్లు తెలిపారు. నేటి ఆధునిక, బిజీ లైఫ్‌స్టైల్‌తో ఉన్న కొనుగోలుదారులకు, ఈ స్టోర్ ఎంతో సౌలభ్యంగా ఉంటుందన్నారు. మారుతున్న జీవనశైలితో, స్టైలిష్ ఎథ్నిక్ ఎంపికల అవసరం పెరుగుతోందని, అవి ధరించడానికి కూడా సులభంగా ఉండాలని పేర్కొన్నారు.

## నాలాలను మాయం చేస్తుర్రు- పట్టించుకునే నాథుడే లేడా

కబ్జాకు గురి అవుతున్న చెరువులు,కుంటలు.
ఎచెరువులే జీవన ఆధారంగా బతుకుతున్న మేము,మా పొట్ట మీద కొడుతున్న రియాల్టర్లు.
జగిత్యాల జిల్లా కేంద్రంలో భూముల రేట్లు అధికంగా పెరగడం మూలంగా ఇదే అదునుగా చూసి కొందరు చెరువు యొక్క నాళాలను కబ్జా చేసుకొని వాటికి అడ్డుకట్టలు వేసి చెరువుల్లోకి నీరు వెళ్లకుండా చేస్తున్నారు.వీటి మీద చాలాసార్లు అధికార దృష్టికి



తీసుకెళ్లిన అధికారులు ఏదో నామమాత్రంగా వచ్చి చూసి వెళ్ళిపోతున్నారు కానీ అధికారులు ఏలాంటి చర్యలు తీసుకుంటలేదు. అధికారులు ఇకనైనా చర్యలు తీసుకోకపోతే చెరువులు, కుంటలు, నాళాలు కనుమరుగయ్యే అవకాశాలు ఉన్నాయి. నీటి వనరులకు కొరత ఏర్పడే అవకాశాలు కూడా మెండుగా ఉన్నాయి.ఇలాగే ఉంటే భవిష్యత్తు తరాల వారికి చెరువును నాళాలు అనేవి మనము ఫోటోలో ఇలా ఉంటాయి అని చూపించుకునే పరిస్థితి వస్తుంది. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోగలరని వేడుకుంటున్నాము.

గుమ్ముల జనార్ధన్
మత్స్యకారుడు,జగిత్యాల

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలి.**

జగిత్యాల,జూలై 31, (ప్రజాజ్యోతి)

జగిత్యాల రూరల్ మండల కల్లెడ గ్రామం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్.రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సూచించారు. ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు.రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని చుట్టుపక్కల ఖాళీ ప్లేస్ ఆవరణంలో పిచ్చి మొక్కలు




ముండ్ల చెట్లు తొలగించి వెంటనే శానిటేషన్ చేపించాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం సీజనల్ వ్యాధులు పై అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఆరోగ్య కేంద్రం ఆవరణంలో పేషంట్ల గదులలో శుభ్రంగా ఉండేలా చూడాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఓ.పి సేవలు, రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్, మెడికల్ ఫార్మసి రిజిస్టర్ పరిశీలించి డాక్టర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రమోద్ కుమార్, కన్నడ పిహెచ్ సెంటర్ డాక్టర్ సౌజన్య సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ శాఖ నూతన చేయూత పెన్షన్ దారుల గ్రామ కౌంటింగ్ ఏకగ్రీవ ఎన్నిక

కోనరావుపేట:జూలై. 31(ప్రజా జ్యోతి)

కోనరావుపేట గ్రామ శాఖ నూతన చేయూత పెంచందారుల గ్రామ కౌంటింగ్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇందులో గ్రామ శాఖ అధ్యక్షురాలుగా దాత్రుక అంజలి ఉపాధ్యక్షురాలుగా మార్గం భాగ్యలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా మార్గం ప్రమీల,



కార్యదర్శిగా ఆముద లక్ష్మి, సహాయ కార్యదర్శిగా ఆముద సుమలత, సభ్యులుగా ఆముద శివాని, ఆముద ఉమా రేష్మ, దండు మాధవి,దాసరి భాగ్య,మార్గం ప్రమీల ను ఎన్నుకోవడం జరిగిందని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి మాదిగ అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ
వృద్ధులకు వితంతులకు ఒంటరి మహిళలకు బీడీ కార్మికులకు నాలుగు వేల పెన్షన్ వికలాంగులకు ఆరు వేల పెన్షన్ రక్తహీనతతో బాధపడుతున్న వారికి పదిహేను వేల పెన్షన్ ఇస్తానని చెప్పి మాట తప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే పెన్షన్ పెంచి మాట నిలబెట్టుకోవాలని అన్నారు పెంచని యెడల ఆగస్టు 13న లక్షలాది మందితో హైదరాబాదులో జరిగే భారీ బహిరంగ సభను నిర్వహిస్తామని దానికి ముఖ్యఅతిథి గ పద్మశ్రీ మందకృష్ణ మాదిగా హాజరవుతారని ప్రతి గ్రామం నుండి మండలం నుండి జిల్లాల నుండి అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో దాసరి కళావతి, దాసరి భాగ్య, ఎక్కలి లచ్చవ్వ, తోట లక్ష్మి,బెండ లలిత, బెండ హారిక,గుడిపల్లి లక్ష్మి, గుడిపల్లి మంజుల, నేరెళ్ల లక్ష్మి,ఇల్లందుల పద్మ, చీకోటి సత్తవ్వ, ముదాం లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# నాలాల జాడ ఎక్కడ?-ప్రకృతిని మింగేస్తున్న భూ బకాసురులు

- **నాలాలను మూసేస్తూ జాగలను మింగేస్తున్నారు.**
- **ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం చర్యలు శూన్యం.**
- **అధికారుల తీరు పట్ల అనుమానాలు వ్యక్తం చేస్తున్న ప్రజలు.**

జగిత్యాల,జులై 31, (ప్రజాజ్యోతి)

జగిత్యాల డివిజన్ కేంద్రం నుండి జిల్లాగా ఏర్పడడంతో భూముల రేటుకు రెక్కలు వచ్చాయి.జగిత్యాల జిల్లా కేంద్రంలో వాగుల వెంబడి బఫర్ జోన్ పరిధిలో ఉన్న భూములను అక్రమార్కులు కబ్జాకు పాల్పడితే వారిపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.కాలి స్థలం కనబడితే చాలు, చెరువుల్లోకి వెళ్లే నాళాలను కనుమరుగు చేసి కబ్జాకు గురి చేస్తున్నారు. ఇది ఇలా ఉంటే కొందరు రియాల్టర్లు జగిత్యాల పట్టణంలోని పెద్ద చెరువు అయినా కండ్ల పెల్లి చెరువుల్లోకి వెళ్లి నాళాలను కబ్జాకు గురి చేస్తున్నారు అని ఆరోపణలు వినపడుతున్నాయి. ఏకంగా ఒక నాలాను అయితే నామరూపాలు లేకుండా కబ్జా చేసి గృహ నిర్మాణాలు చేపట్టి, కొందరు రియాల్టర్లు మట్టి పోసి వెంచర్ వేయడం జరుగుతుంది. హైవేను అనుకొని ఉండడంతో ఈ ప్రాంతంలో భూమి రేటు లక్షలలో పలుకుతుంది. ఇదే అదునుగా చూసి రాత్రికి రాత్రి నాలాను మట్టి కోసి నాలా కనబడకుండా చేసి కబ్జాకు గురి చేస్తున్నారు.ఇలా నాలాను అనుకొని గృహ నిర్మాణాలు చేపడుతున్న వారికి అధికారులు ఎలా పర్మిషన్ ఇస్తున్నారు, ఇలాంటివి ఇరిగేషన్ అధికారులకు కనిపించడం పోవడం విడ్డూరంగా ఉంది. ఇరిగేషన్ అధికారుల వైఫల్యం వల్ల నాళాలు కబ్జాకు గురి అయిన నీరు అలాగే వర్షాకాలంలో వర్షం పడి నీరు నీరు చెరువుల్లోకి వెళ్లకుండా ఉండి ఆ వర్షపు నీరు రోడ్ల మీదకు వచ్చి చెరువులను తలపిస్తుంది.ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన అధికారులు ఏదో నామ మాత్రంగా చూసి వచ్చి వెళ్తున్నారు కానీ చర్యలు మాత్రం శూన్యం అని పట్టణ ప్రజలు గుసగుసలాడుతున్నారు.

**అధికారుల వైఫల్యం**

ఇలా నాలాలను అనుకొని ఉన్న వాటికి అధికారులు నిర్మాణాలకు పర్మిషన్ ఎలా ఇస్తున్నారు, ఆ నిర్మాణాల మీద ఇరిగేషన్ శాఖ వారు ఇలాంటి చర్యలు తీసుకోకపోవడం. విద్యుత్ శాఖ వారు నాలాను ఆనుకుని ఉన్న పక్కనే డిటిఆర్ ను బిగించడం. ఇవన్నీ చూస్తే అధికారుల నిర్లక్ష్యం కంటికి కనిపిస్తుంది.

**సమన్వయ లోపం..**

జిల్లాలో పంట భూములకు, గృహాలకు ఈ చెరువులే ఆధారం. చెరువుల కింద లక్షల ఎకరాల్లో పంటలు సాగవుతుంటాయి. చెరువును నమ్ముకొని పంటలు సాగు చేస్తున్న రైతులు ఆందోళన చెందుతున్నారు అలాగే ఈ చెరువులో పూడిక వల్ల గృహాలకు జలము రాక గృహస్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెరువుల్లో మట్టిని తరలిస్తున్నారని, చెరువు శిఖం భూములను కబ్జా చేస్తున్నారని రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లితే ఫలితం లేకుండాపోతోంది. రెవెన్యూ, నీటి పారుదలశాఖ అధికారుల మధ్య సమన్వయం లోపం రైతుల పాలిట శాపంగా మారింది. ఆయా శాఖల అధికారుల మధ్య సమన్వయ లోపం అక్రమార్కులకు వరంగా మారుతోంది. దీంతో యథేచ్ఛగా చెరువు శిఖం భూములతో పాటు చెరువును సైతం కబ్జా చేస్తున్నారు అనే ఆరోపణలు వినపడుతున్నాయి .

**హద్దులతో అడ్డుకట్ట..**

కబ్జాలకు గురవుతున్న చెరువులు, కుంటల శిఖం భూములు వాస్తవంగా ఎంత ఉన్నాయో గుర్తించి సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలి.రికార్డుల పరంగా రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు సంయుక్తంగా ఈ చర్యలకు ఉపక్రమించాలి. గత ప్రభుత్వంలో మిషన్ కాకతీయ పథకంతో చెరువులు, కుంటల పునరుద్ధరణ చేశారు. అధికారులు స్పందించి హద్దులు విధిగా గుర్తించి, చెరువులను విధ్వంసం చేస్తున్నారు అని ప్రజల అభిప్రాయం.

**బ్రిడ్జిని కూడా వదలడం లేదు**



సరిహద్దుల్లో మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలి.

**కబ్జాలకు కారణాలేంటి?**

చెరువుల కబ్జాకు అనేక కారణాలు ఉన్నాయి. అధికార యంత్రాంగం ఉదాసీనత, చెరువుల సరిహద్దులు నిర్దేశించకపోవడం, పట్టణ, నగరాల సమీపంలో భూములకు భారీ డిమాండ్ ఉండటం,పలుకుబడిని వాడుకొని చెరువులను ఆక్రమించి భూములను విక్రయిస్తున్నారు అని పట్టణ ప్రజలు వాపోతున్నారు.రెవెన్యూ, నీటిపారుదల, పురపాలక శాఖల మధ్య సమన్వయ లోపం, చట్టంలోని లొసుగుల్ని కొందరు ఆసరాగా చేసుకోవడం, ఆక్రమణలు గుర్తించినా తొలగించకపోవడం, చెరువు మధ్యలో నిర్మించిన నివాసాలకూ విద్యుత్, నీటి వసతి కల్పించడం కొందరు రియాల్టర్లు పలుచోట్ల చెరువులను ఆక్రమించి మట్టి పోసి వేయడం జరుగుతున్నది జరుగుతున్నది,వరదొచ్చి మునిగినప్పుడే తప్ప మిగతా సమయాల్లో అధికారులు ఆక్రమణలపై దృష్టిసారించకపోవడం.వంటి కారణాలు

ఇది ఇలా ఉంటే ధరూర్ పెద్ద కినాల్ నుండి వచ్చే యొక్క నీటి నాలాను 20 నుండి 25 మీటర్లు ఉన్నా నాలను గత కొన్ని రోజులుగా కొందరు మొరంపోసి ఆఖరికి బ్రిడ్జిలు కూడా మూసేసి ప్రయత్నం చేస్తున్నారు.కాల్వను కబ్జాకు చేసి నిర్మాణాలు చేపడుతున్నారు. బఫర్ జోన్ లో నిర్మాణాలను అధికారులు పరోక్షంగా ప్రోత్సహిస్తున్నారని,ఈ కాలువను ఇంత కబ్జాక గురి చేస్తున్న ఇప్పటికీ ఇరిగేషన్ శాఖ వారికి కనబడకపోవడం విడ్డూరంగా ఉంది.ఎఫ్ టి ఎల్ లెవెల్ హద్దులు పెట్టకపోవడం. అసలు ఈ నాలాను ఆనుకొని ఉన్న వాటికి నిర్మాణానికి పర్మిషన్ ఎలా ఇస్తున్నారు.ఇంకా కొన్ని రోజులు వేచి చూస్తే ఈ కాలువ ఒక చిన్న నాలాగా మారే అవకాశం లేకపోదు.ఇన్ని అక్రమ కట్టడాలు కడుతున్న ఇరిగేషన్ శాఖ వారు నిద్రమత్తు వదలకు పోవడం కొసమెరుపు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు వాగు వెంబడి బఫర్ జోన్ పరిధిలోని కబ్జాకు గురైన స్థలాన్ని కాపాడాలని జిల్లా ప్రజలు కోరుకుంటున్నారు.

# అలంకారాలలో ఆత్మీయత - సనాతన ధర్మంలో స్త్రీ గౌరవాన్ని పరిరక్షించే పరంపరాగత పునాది

జగిత్యాల, జులై 31,ప్రజాజ్యోతి

భారతీయ సనాతన ధర్మం అనేది కేవలంఆచారాలసమాహారంకాదు%-% అది మనశ్శాస్త్రంతో, జీవన వైజ్ఞానికతతో, ఆధ్యాత్మికతతో మేళవిన అనుపమ పద్ధతి.
ఇందులో స్త్రీల అలంకారాల అనుసరణ అనేది ఒక విలక్షణమైన దార్శనిక తత్వాన్ని సూచిస్తుంది. ఈ అలంకారాలు ఉద్భవించిన విధానం, వాటి వినియోగం వెనుక దాగిన సామాజిక, శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ప్రయోజనాలు అనన్యంగా ఉంటాయి.తెలంగాణ ప్రాంతంలో కూడా ఈ సంప్రదాయాలకు విశిష్ట స్థానం ఉంది. పల్లె గల్ల నుండి పట్టణాల వరకూ, ప్రతి ఇంటిలో తల్లిదండ్రులు ఆడబిడ్డల చేత అలంకార సంప్రదాయాన్ని జీవనశైలిగా నేర్పారు. కానీ ఆధునికత పేరుతో ఈ విలువలు మసకబారుతున్న నేపథ్యంలో, వాటిని విశ్లేషించి సమాజాన్ని మేల్కొలిపే కర్తవ్యమంతా మనదే.
స్త్రీ శరీరాన్ని అలంకరించడం అంటే ఆత్మను వెలిగించడమే. అలంకారాలన్నీ ఆడపిల్లల అందాన్ని కాక, ఆలోచనా నిర్మలత్వాన్ని, శక్తి చైతన్యాన్ని పెంపొందించడానికి రూపొందించబడ్డాయి. ఉదాహరణకు చేతులకు, కాళ్లకు వేసే గాజులు, మెట్టెలు శరీరంలోని నాడీ కేంద్రములను ఉత్తేజితం చేస్తాయి. వాటి శబ్దం మెదడును ప్రశాంతంగా ఉంచుతుంది. రక్త ప్రసరణను మెరుగుపరచడం ద్వారా శరీర సమతుల్యతను నిలబెడతాయి. తెలంగాణ గ్రామీణ మహిళలు చేతికి మట్టిగాజులు, పాదానికి వెండి మెట్టెలు ధరించడాన్ని తప్పనిసరి నియమంగా భావించేవారు. ఇది వారి ఆరోగ్యాన్ని, చైతన్యాన్ని నిరంతరం నిలబెట్టేదే.జుట్టును గట్టిగా కట్టడం ఒక ప్రక్రియ మాత్రమే కాదు %-% అది మెదడులో ఉండే ముఖ్యమైన నాడీ కేంద్రానికి శక్తిని సమకూర్చే చర్య. జుట్టు ఒక శక్తిపీఠం. దానిని అనాదిగా సంరక్షిస్తూ వస్తూ, జుట్టు గుత్తిగా కట్టడం ద్వారా శరీరంలోని విద్యుత్ ప్రసరణ పటిష్టమవుతుంది. మహిళలలో కట్టిన జడలు అందాన్ని మాత్రమే కాదు, ఆత్మవిశ్వాసాన్ని కూడా సూచించేవి.భ్రూమధ్యంలో బొట్టు పెట్టడం, స్త్రీల మానసిక సమతుల్యతకు, ఆధ్యాత్మిక ఏకాగ్రతకు మూలాధారం. ఈ ప్రదేశం పైనియల్ గ్రంథిని సంరక్షించే విధంగా ఉండి, మానసిక ఒత్తిడిని తగ్గించే సహజ మార్గంగా పని చేస్తుంది. బొట్టు వేసే సంప్రదాయం తెలంగాణలో బలంగా కనిపించే పరంపరగా ఉంది. వివాహిత మహిళలు ఎరుపు లేదా కుంకుమ బొట్టుతో, యువతులు చందనం లేదా కస్తూరితో అలంకరించేవారు. ఇది శుద్ధత, కేంద్రీకృతతను సూచించే ప్రక్రియ.
మంగళసూత్రం అనేది ఒక బంధానికి గుర్తు కాదు %-% అది ఒక జీవన ప్రమాణం. భర్తతో ఉండే మానసిక, ఆధ్యాత్మిక బంధానికి సంకేతం. మెడలో ధరిస్తే నాడీవ్యవస్థ సమతుల్యతను పొందుతుంది. అందులోని నల్ల మాణిక్యాలు, పసుపు గుళికలు శరీర విద్యుత్తు కలనాన్ని సమతుల్యంగా ఉంచుతాయి. తెలంగాణలో మంగళసూత్ర రూపంలో మూడు ముళ్ళు కట్టి, గుణపూవుతో కలిపి ధరిస్తారు. ఇది శుభాన్ని, శాంతిని, సంసార పరిపక్వతను తెలియజేస్తుంది.
పసుపు %-% ఇది కేవలం రంగు కాదు, శక్తిని కలిగించే ఆధ్యాత్మిక శక్తిపునాది. దీనిని కాళ్లకు, మెడకు, చెవులకు పూయడం వలన శరీర ఉష్ణోగ్రత తగ్గి, చర్మ వ్యాధులు రాకుండా చేస్తుంది. ఇది సూక్ష్మజీవుల నాశనానికి సహాయపడుతుంది. తెలంగాణ పల్లెలో పసుపును ఒక పవిత్రమైన ఔషధంగా భావించి, అన్ని శుభకార్యాల్లో వినియోగిస్తారు. ఇది మన సంప్రదాయానికి మూలపునాది.గౌరవాన్ని ప్రతిబింబించే వస్త్రధారణ %-% ఇది స్త్రీ సంస్కృతికి, సమాజపు విలువలకు అద్దంపట్టే సంప్రదాయ మూర్తి. వస్త్రధారణ, నిర్బంధత, గౌరవం, విలాసం అనే భావాలకు ప్రతిబింబంగా నిలుస్తుంది. తెలంగాణలో ఇక్కట్, గద్వాల్, నరాయణపేట, పోచంపల్లి వంటి చీరల శైలులు తల్లిదండ్రుల సంస్కారాన్ని, ప్రాంతీయ నైతిక విలువలను వ్యక్తపరుస్తాయి. ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకమైన వస్త్రధారణ ఉండడం అనేది ప్రాంతీయ వైవిధ్యాన్ని సూచిస్తుంది. ఇవే ఆ ప్రాంత సాంస్కృతిక ప్రాధాన్యతకు ప్రతీకలు.
ఇవన్నీ కలిపి చూస్తే, భారతీయ సనాతన సంప్రదాయంలో స్త్రీ అలంకారాలు వ్యక్తిగత అభిరుచికీ కాక, సాంఘిక బాధ్యతలకూ, ఆరోగ్య నియమాలకూ, ఆధ్యాత్మిక పరిరక్షణకూ ముడిపడిన అమూల్య సంపదగా నిలుస్తాయి. ఇవి మానవతా విలువలను, వ్యక్తిత్వ గౌరవాన్ని, చైతన్య పరిపుష్టిని బోధించగల అత్యంత శక్తిమంతమైన జీవనతత్వం. అలాంటి విలువలను విస్మరించడం అంటే మన మూలాలను కొట్టివేయడం.పాశ్చాత్య ధోరణుల్లో అలంకారం అంటే శరీర ప్రదర్శన. కానీ మన సనాతన ధర్మంలో అలంకారం అంటే "ఆత్మ సంరక్షణ". ఇక్కడ "లోపలి చైతన్యం" ప్రధానం. అలాంటి సంస్కారబద్ధతను తెలుసుకోవడం, ఆచరించడం యువత యొక్క ధర్మబద్ధమైన బాధ్యత. తెలంగాణ యువతీ యువకులు, నగరాల యువత ఈ మార్గాన్ని వదిలిపెట్టి కాకుండా %-% విశ్లేషించి,జీవనశైలిగాఆచరించాలి.
ఈ సంప్రదాయాలు నేటి టెక్నాలజీకి వ్యతిరేకమవు



కాదు %-% అవి మనల్ని మరింత ఆరోగ్యంగా, నైతికంగా, సమాజానికి ఉపయోగపడే విధంగా నిలబెట్టే సంపదలు. ఒక తరం ఈ సంపదను విస్మరిస్తే %-% తదుపరి తరం చీకటిలో నడవాల్సిందే. కాబట్టి గాజులు ధరించండి, బొట్టు పెట్టండి, మంగళసూత్రాన్ని గౌరవించండి, గౌరవాన్ని ప్రతిబింబించే వస్త్రధారణను గర్వంగా అలంకరించండి. ఇవి మన సాంస్కృతిక విలువలకు ఆభరణాలు కావు %-% మన ఆత్మసంభావనకు ప్రతీకలు.
సనాతనముగా వెలసిన ఈ సంప్రదాయాలను అర్థం చేసుకొని జీవన శైలి చేయడమే%-%ఆధునికతకి పునాదిగానిలిచేనిజమైనభారతీయత!

## కొలిమికుంట గ్రామ కార్యదర్శికి సన్మానం

చొప్పదండి, జూలై 31(ప్రజా జ్యోతి):

చొప్పదండి మండలంకొలిమికుంట కార్యదర్శిగా పనిచేస్తున్న పిన్నింటి లీలాదేవి గురువారం పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచ్ తాళ్ళపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించి మెమెంటో అందచేశారు. అనంతరం మాట్లాడుతూ గత సంవత్సర కాలంలో కొలిమికుంట గ్రామ ప్రజల మన్ననలుపొందారు.ప్రజలకు సేవచేస్తూ అటు అధికారులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విధులు నిర్వహించారు. ఇరువై రెండు సంవత్సరాల లో వివిధ గ్రామాల్లో పనిచేసి ప్రజల్లో మంచి గుర్తింపు పొందారు.ఇకముందు వారి శేష జీవితం కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని సుజాత శ్రీనివాస్ గౌడ్ కోరారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ తోట కోటేష్, మాజీ సర్పంచ్లు నేరుమట్ల మల్లేశం, చొక్కల్ల కనకయ్య,తాజా మాజీ ఉప సర్పంచ్ సత్తు తిరుపతి, నాయకులు సత్తు శ్రీనివాస్, సత్తు నర్సయ్యా, చొక్కాల ఆశాలు, మల్యాల మహేందర్,ఆవుల రమేష్, పెరుమండ్ల వెంకట్రాజం, ఆకుల సురేష్, సత్తు పరిశరాములు, సత్తు తిరుపతి, పోగుల రమేష్,తుమ్మ ప్రశాంత్, చొక్కాల కన్నయ్య, చొక్కాల తిరుపతి, పొత్తూరి తిరుపతి,



వల్లూరి శంకర్, బట్కూరి తిరుపతి,రవి గ్రామ పంచాయతీ సిబ్బంది హరీష్,రాజమౌళి,శ్రీను,మదునయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభిమానం చాటుకున్న ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు

**ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయి కడప పెట్టుకుంటున్న శుభ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటంతో కలసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు**

కొనరావుపేట:జూలై. 31(ప్రజా జ్యోతి)

మండలం లోని పల్లిమక్త గ్రామానికి చెందిన నాయిని నరహరి-లావణ్య దంపతులు గత కొన్ని సంవత్సరాలుగా ఇల్లు లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వంలోని ఇందిరమ్మ రాజ్యంలో తమకు ఇల్లు మంజూరి అయ్యిందని, చాలా సంవత్సరాల ఎదురు చూపుల తర్వాత స్వంత ఇంటి కల నెరవేరడం పట్ల సంతొషం వ్యక్తం చేశారు ఇల్లు నిర్మాణ దశలో ఉండి ప్రస్తుతం ఇళ్లు కడప పెట్టుకున్న సందర్భంగా పూజా కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటంతో తమ అభిమానాన్ని చాటుకున్నారు
ప్రజా ప్రభుత్వంలో తమకు అన్ని రకాల పథకాలు అందుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు అలాగే పల్లిమక్త గ్రామంలో 14 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా అందులో 13 మంది లబ్ధిదారులు ఇల్లా నిర్మానం చేపట్టగా 6 గురికి ఒక లక్ష రూపాయలు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో జమ చేశారని ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయిని ప్రభాకర్ రెడ్డి కొలనూరు ఫ్యాక్స్ మాజీ డైరెక్టర్ చిద్రవేణి ప్రభాకర్ జాగిరి శంకర్ ఎనగంటి రాములు ముదిరాజ్ సంఘం మండల మాజీ అధ్యక్షులు జిన్న రాములు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు పాల్గొన్నారు



## ఆదర్శ పాఠశాలలో స్పాట్ అడ్మిషన్లు

చొప్పదండి, జూలై 31 (ప్రజా జ్యోతి):

చొప్పదండి మండలం రుక్మాపూర్ ఆదర్శ పాఠశాలలో స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయనిపాఠశాల ప్రిన్సిపాల్ నిమ్మల సుధాకర్ గురువారం




ఒక ప్రకటనలో తెలిపారు. 2025 -2026 విద్యా సంవత్సరానికి గాను ఆరవ తరగతి నుండి 12వ తరగతి వరకు మిగిలిపోయిన సీట్ల కోసం అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఆసక్తిగల విద్యార్థులు తల్లిదండ్రులు మరిన్ని వివరాల కోసం పాఠశాలలో సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు.

## ప్రభుత్వ పాఠశాలను పట్టించుకోని ప్రభుత్వం

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ యాదవ్**

రామడుగు,జూలై31,(ప్రజా జ్యోతి)

ప్రభుత్వ పాఠశాలలను నేటి ప్రభుత్వం పట్టించుకోవడంలేదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ ఆరోపించారు. ఈ సందర్భంగా రామడుగు మండలం కొరటపల్లి గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలోని పరిసరాలను సొంత ఖర్చులతో జెసిబి సహాయంతో చదును చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి విద్యార్థులను పాఠశాలలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేకల



ఆనందం,మనోహర్,మోహన్ హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు.

# సకల సౌకర్యాలతో మండల కార్యాలయాల సముదాయం నిర్మాణానికి ప్రణాళికలు

**రాష్ట్ర రెవెన్యూ,హౌజింగ్,సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతం తరుణీ హాట్ వద్ద నిర్మించనున్న సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన మంత్రి పొంగులేటి**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక సకల సౌకర్యాలతో మండల కార్యాలయాల సముదాయ భవన నిర్మాణానికి ప్రణాళిక తయారు చేయాలని రాష్ట్ర రెవెన్యూ,హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంత్రి వర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతం తరుణీ హాట్ వద్ద నిర్మించనున్న సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ స్థలాన్ని మొత్తం పరిశీలించారు.సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ డ్రాఫ్ట్ ప్లాన్ వివరాలను ఆర్ అండ్ బీ అధికారులు, జిల్లా కలెక్టర్ ల నుంచి మంత్రివర్యులు తెలుసుకొని పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సమీకృత మండల కార్యాలయ సముదాయ నిర్మాణ స్థలం పూర్తి స్థాయిలో చదును చేయాలని అన్నారు.ఈ స్థలంలో పాతబడిన, అనవసరమైన నిర్మాణాలను పూర్తి స్థాయిలో తొలగించాలని మంత్రి సూచించారు.మండల స్థాయిలో ప్రజల సౌకర్యార్థం అన్ని కార్యాలయాలు ఒకే చోట అన్ని



వసతులతో ఉండే విధంగా నిర్మించాలని, దీనికి తగిన విధంగా ప్రణాళికలు, డిజైన్ తయారు చేయాలని మంత్రి ఆదేశించారు.మండల స్థాయిలో తహసిల్దార్,ఎంపిడిఓ, సబ్ రిజిస్ట్రార్,వ్యవసాయ శాఖ మొదలగు అన్ని కార్యాలయాలు ఒకే చోట ఉండేలా సముదాయం ఉండాలని అన్నారు.మండల కార్యాలయం నిర్మించిన తర్వాత నిర్వహణ కూడా సక్రమంగా జరిగేలా ప్రణాళిక తయారు చేసుకోవాలని మంత్రి సూచించారు. అంతర్గంగా 30 ఫీట్ల రోడ్డు వేసేలా ప్లాన్ చేసుకోవాలని అన్నారు. ఫైర్ సేఫ్టీ సూచనలు పాటిస్తూ నిర్మాణాలు జరగాలని అన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మండల కార్యాలయ సముదాయం అవసరమైన విద్యుత్ సోలార్ ప్యానెల్ ఏర్పాటు సమకూర్చుకునేలా ప్లాన్ లో భాగస్వామ్యం చేయాలని అన్నారు.సమీకృత మండల కార్యాలయ సముదాయం వద్ద అవసరమైన పార్కింగ్ సౌకర్యం ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు.మిషన్ భగీరథ గ్రిడ్ ద్వారా త్రాగు నీటి సరఫరా కనెక్షన్ తీసుకోవాలని అన్నారు. ప్రతి ఫ్లోర్ లో ప్రజల వెయిటింగ్ ఏరియా ఉండాలని,అక్కడ త్రాగు నీటి ట్యాప్ ఉండాలని అన్నారు.కార్యాలయాల్లో ఫైల్స్ పెట్టెందుకు స్టోరేజ్ అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు,ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసిల్దార్ రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## బిగ్ హెల్ప్ సంస్థ సేవలు సమాజానికి ఆదర్శనీయం... ఎం.ఈ.ఓ రాజేశ్వరరావు.

సత్తుపల్లి జూలై31(ప్రజా జ్యోతి).

నేటి సమాజంలో స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు వచ్చి,నిరుపేద పిల్లలకు సేవలు చేయటం, చదువుకునేందుకు వారికి కావలసిన మెటీరియల్ అందజేయడం, అదే ఉద్దేశంతో బిగ్ హెల్ప్ సంస్థ సేవలు




సమాజానికి చాలా అవసరం అని ఎంఈఓ నక్కా రాజేశ్వరరావు అన్నారు. గురువారం పట్టణంలోని యుపిఎస్ రోడ్ లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిగ్ హెల్ప్ సంస్థ నిరుపేదలైన విద్యార్థులకు, తల్లిదండ్రులు లేని విద్యార్థులకు, హాజరు 75% ఉన్న 20 మంది విద్యార్థులకు సంవత్సరానికి 6వేల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు,పెన్సిల్లు,షూస్, స్కూల్ బ్యాగులు,మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందిస్తున్నారు. బిగ్ హెల్ప్ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్ ఈరోజు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు చేయూతగా ఉడటం,వలన వారు చదువుకునేందుకు ప్రోత్సాహం అందించినవారు అవుతున్నారని, ఇలాంటి స్వచ్ఛంద సంస్థలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని, వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలా కుమారి, రత్నాకర్ అకాడమిక్ డైరెక్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏకలవ్య స్కూల్ ను తనిఖీ చేసిన ఎంపీడీవో.

కారేపల్లి, జూలై 31, ప్రజా జ్యోతి:
సింగరేణి మండలంలోని చీమలపాడు గ్రామపంచాయతీ పరిధిలోగల ఏకలవ్య మోడల్ స్కూల్ ను గురువారం మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి మల్లెల రవీంద్ర ప్రసాద్



సందర్శించారు. తనిఖీలో భాగంగా మధ్యాహ్నం భోజనం విద్యార్థిని విద్యార్థులతో కలిసి చేయడం జరిగింది. అదేవిధంగా పాఠశాలలోని మరుగుదొడ్లు, సరుకు నిల్వ ఉన్న రూములను, వంట చేసే ప్రాంతాలను, వంట పాత్రలను పరిశీలించారు. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులతో భోజనం ప్రతిరోజు ఇలానే పెడుతున్నారా, ఎటువంటి అనారోగ్యాలు, జ్వరములు, అనారోగ్య సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకోవడం జరిగింది. మంచిగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. దీనితోపాటుగా విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజర శాతాన్ని పరిశీలించారు. స్కూల్లో ఉన్నటువంటి మౌలిక వసతులు, భోజనం, కిచెన్ షెడ్డు, స్టాక్ రూము, స్కూలు విధి విధానాలు, పరిసరాలు అన్నిటిపై సంతృప్తి వ్యక్తం చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం.

సత్తుపల్లి జూలై30(ప్రజా జ్యోతి).

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని పట్టణ ఏఈ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 09బీ00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు33/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలోని ద్వారకాపురి కాలనీ, సత్తుపల్లి మెయిన్ రోడ్డు లో విరిగిన పోల్స్ మార్చుట నిమిత్తం,గాంధీనగర్ ప్రాంతంలో,అలాగే జూపల్లి రోడ్ లో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు గురించి, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించగలరని శరత్ తెలిపారు.

## తల్లిని కోల్పోయిన ఆడ బిడ్డలకు ఆర్థిక సహాయం అందజేత

టేకులపల్లి,జూలై31,ప్రజాజ్యోతి:

ఇంటికి వెలుగు ఇల్లాలు, మా ఇల్లాలు అనంత లోకాలకు వెళ్లడం వలన ఆకుటుంబంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మండలంలోని మొక్కంపాడు తండాకు చెందిన భానోత్ నాన్కు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడం జరిగింది.దీంతో



ఇద్దరు చిన్నారులకు తల్లి లేకుండా పోవడంతో కుటుంబ సభ్యులందరూ దుఃఖ సాగరంలో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న ఏజెఆర్ఎస్ టీం సభ్యులు బానోత్ రవి, చిర్ర అజయ్, కంద జమాల్ బాబు, కందుల సందీప్ లు వారి వంతు సహాయంగా తల్లిని కోల్పోయిన అభం శుభం తెలియని చిన్నారి ఆడపిల్లలకు ఉడతా భక్తిగా ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బానోత్ రవి మాట్లాడుతూ తల్లిని కోల్పోయిన చిన్నారులకు సాయం చేయడం ఒకవైపు సంతోషంగా ఉన్న,మరొకవైపు తల్లిని కోల్పోయినందుకు ఎంతో బాధగా ఉందని వారు తెలిపారు. సృష్టిలో అన్నిటికన్నా అమ్మ ప్రేమను మించిన ప్రేమ లేదని, అమ్మని మించిన దైవం లేదని, అమ్మలేని ఈ జీవితంలో భయం లేకుండా ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని నేను,మా టీంసభ్యులు భగవంతుని కోరుకుంటున్నాం.

## బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ పనితీరును మెరుగుపర్చాలి

ఇల్లందు, జులై 31, ప్రజాజ్యోతి:
ఇల్లందు, పరిసర ప్రాంతలైన రోళ్లపాడు, పూబెల్లి, రోళ్లగడ్డ, బద్దు తండా పరిసర ప్రాంతాలలో బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ పనితీరును మెరుగుపర్చాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. ఈనెల 26న జరిగిన దిశ మీటింగ్ లో బిఎస్ఎన్ఎల్ సిగ్నల్స్ పనితీరు గురించి ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రస్తావించడం జరిగింది. దింతో గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు బిఎస్ఎన్ఎల్ అధికారులు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ను మర్యాదపూర్వకంగా కలిశారు. రోళ్లపాడు, పూబెల్లి, రోళ్ల గడ్డ, బద్దు తండా పరిసర ప్రాంతాలకు బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ పనితీరు గురించి ఎమ్మెల్యేను అడిగి తెలుసుకున్నారు. పూబెల్లి గ్రామాన్ని అధికారులతో కలిసి సందర్శించి సిగ్నల్ యొక్క సాంకేతిక సమస్యలు తెలుసుకొని తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ సిగ్నల్ సమస్య లేకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజీఎం సుభాష్, ఎస్డిఈ సక్రు, జేటీఓ సైదులు,



రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు శివరాంజి, ఎమ్మెల్యే పిఏ రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం ప్రజల ప్రాథమిక హక్కు

**ప్రజలకు ప్రభుత్వానికి జవాబుదారీ తనంగా అధికారులు ఉండాలి**

**సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సులో ప్రధాన కమిషనర్**

కొత్తగూడెం కలెక్టరేట్, జులై 31, ప్రజా జ్యోతి

సమాచార హక్కు ప్రజల ప్రాథమిక హక్కు అని, ప్రజల హక్కును కాపాడటానికి అధికారులు ప్రజలకు ప్రభుత్వానికి జవాబు దారితనంగా వారధిలా నిలువాలని సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సమాచార హక్కు చట్టం ( ఆర్టిఐ ) అమలు పరిస్థితిని సమీక్షించేందుకు రాష్ట్ర ప్రధాన కమిషనర్ బో రెడ్డి అయోధ్య రెడ్డి, సహ కమిషనర్లు దేశాల భూపాల్ , పి.వి. శ్రీనివాస్ రావు గురువారం జిల్లాకు విచ్చేశారు. ఈ






సందర్భంగా కమిషనర్లు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకున్న వారికి ముందుగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు , జిల్లా ట్రైనింగ్ కలెక్టర్ సౌరబ్ శర్మ లు పూల మొక్కలు ఇచ్చి ఆహ్వానం పలికారు. అనంతరం ప్రధాన కమిషనర్ బోరేటి అయోధ్య రెడ్డి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఐ డి ఓ సి కార్యాలయం ప్రాంగణంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా కమిషనర్లు మొక్కలు నాటారు. జిల్లాలో సమాచార హక్కు చట్టం కమిషనర్ల పర్యటన నేపథ్యంలో ఐడిఓసి కార్యాలయం సమావేశం మందిరం లో ఆర్.టి.ఐ యాక్ట్ అమలు చేయు విధివిధానాలపై, పౌర సమాచార అధికారులకు చట్టనిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా ప్రధాన కమిషనర్ బో రెడ్డి అయోధ్య రెడ్డి మాట్లాడుతూ ఆర్టిఐ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన మొదటిసారిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రావడం జరిగిందని సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ , వివిధ శాఖల అధికారులు చూపించిన చొరవ హర్షించదగ్గ విషయం అని అన్నారు. సమాచార హక్కు చట్టం 136 దేశాల్లో అమలు అవుతుందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆర్టిఐ సమర్థవంతంగా అమలవుతుందన్నారు. సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ పథకాల అమలు, నిధుల వినియోగం, అవినీతి నిర్మూలన లక్ష్యంగా సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చింది అన్నారు. ఈ చట్టంలోని సెక్షన్లు, సబ్ సెక్షన్ లపై పౌర సమాచార అధికారులు చదివి సమగ్ర అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న 29 ప్రభుత్వ శాఖల్లో 15 శాఖల్లో ఎటువంటి కేసులు లేకపోవడం హర్షించదగ్గ విషయంగా ఆయన పేర్కొన్నారు. 136 దేశాల్లో ఆర్టిఐ యాక్ట్ అమల్లో ఉందన్నారు. ప్రపంచంలోనే భారతదేశం 8వ స్థానంలో ఉందని, రాబోయే రోజుల్లో మొదటి స్థానానికి రావాలని అదేవిధంగా దేశంలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిపే విధంగా కృషి చేస్తామన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు జవాబు గారితనం ఎంత అవసరమో పారదర్శకత కూడా అంతే అవసరమని ఆర్టిఐ యాక్ట్ ద్వారా పూర్తి సమాచారం అందించినప్పుడు మాత్రమే జవాబుదారీతనం మరియు పారదర్శకతకు సార్థకత చేకూరుతుందన్నారు. గత పది సంవత్సరాల కాలంలో సమాచార కమిషనర్ అందుబాటులో ఉంచకపోవడం వల్ల రాష్ట్రంలో 18 వేల కేసులు సమాచార హక్కు చట్టం కమిషనర్ దగ్గర పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఆగస్టు నెలలో పెండింగ్లో ఉన్న కేసులను పూర్తిగా పరిష్కరించి కొత్త దరఖాస్తుల ద్వారా ముందుకు వెళ్ళబోతున్నామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రెండు నెలల్లో 30 శాఖల కేసులు పూర్తిగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రజలు సమాచారం కోసం సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో సమాచారం అందజేయాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయం వద్ద సిటిజన్ షార్ట్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. సరైన కారణాలు చూపించకుండా ఆర్టిఐ యాక్ట్ ద్వారా చేసుకున్న దరఖాస్తులను తిరస్కరించకూడదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. సమాచార హక్కు చట్టం అందుబాటులో ఉంది కాబట్టి అధికారులందరూ బాధ్యతగా తీసుకొని త్వరితగతిన తగిన సమాచారం ప్రజలకు అందించాలన్నారు. సమాచార హక్కు చట్టం పై పౌర సమాచార అధికారులకు అవగాహన పెంపొందించే విధంగా రాష్ట్రంలో 11 జిల్లాలు ఎంపిక చేసుకుని చట్టంలోని సెక్షన్ల పై పూర్తి అవగాహన కల్పిస్తున్నామన్నారు. దీని ద్వారా ఆర్టిఐ కేసులను త్వరితగతిన పరిష్కరించవచ్చు అన్నారు. అధికారులందరూ ప్రజలకి తగిన సమాచారం అందించేందుకు ముందుకు రావాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 22 జిల్లాల్లో 17 శాఖల్లో వచ్చే మార్చి లోపు అన్ని కేసులు పరిష్కార మార్గాలు చూపి సమాచారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మరుగున పడిన వ్యవస్థను నూతన ఉత్సాహంతో ముందుకు తీసుకువచ్చి ప్రజలకు ఖచ్చితమైన సమాచారం అందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ... జిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలయ్యే అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని శాఖల అధికారులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించే విధంగా సమావేశాలు మరియు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎటువంటి పరిస్థితుల్లో నైనా సమాచారం కావాలని దరఖాస్తు చేసుకున్నప్పుడు నిబంధనలకు లోబడి సమాచారం అందించే విధంగా అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నామని వివరించారు.

ఈ అవగాహన సదస్సులో భాగంగా పౌరసరఫరాల అధికారులకు సమాచార హక్కు చట్టంపై ఉన్న సందేహాలను కమిషనర్లు నివృత్తి చేశారు. జిల్లాకు మొదటి సారిగా విచ్చేసిన సమాచార హక్కు కమిషనర్లను జిల్లా కలెక్టర్ జితేష్




వి పాటిల్ శాలువా మరియు మెమొంటోతో సత్కరించారు. ఈ అవగాహన సదస్సులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జెడ్పి సీఈవో నాగలక్ష్మి, ఆర్డీవోలు మధు, దామోదర్, అన్ని శాఖల పౌర సమాచార అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పదవీ విరమణ ఉద్యోగులకు ఐఎన్టీయూసీ ఘన సన్మానం.

సత్తుపల్లి జూలై31(ప్రజా జ్యోతి).

సత్తుపల్లి జే.వి.ఆర్ సి.హెచ్.పి లో ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో సింగరేణి సంస్థలో విధులు నిర్వహిస్తూ,గురువారం రోజున పదవి విరమణ చేయుచున్న నాగేంద్రరావు ( ఫిట్టర్ )లక్ష్మణ రావు ( ఎలక్ట్రికల్ ఫోర్ మెన్) ఉద్యోగులను ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ సెక్రటరీ పోగుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి



కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాలలతో, శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందన జ్ఞాపకను గురువారం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగేంద్రరావు,లక్ష్మణ రావు లు సింగరేణిలో సుమారు 38 సంవత్సరాలు రక్షణ, క్రమశిక్షణతో విధులు నిర్వహించి సంస్థ పురోభివృద్ధికి సహకరించారని,వారిని అభినందించారు.సింగరేణి సంస్థలో ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని,యాజమాన్యం అప్పగించిన పనులను తమ శక్తి మేరకు నిజాయితీతో నిబద్ధతతో వారికి అప్పగించిన పనిని రక్షణ , క్రమశిక్షణ తో పూర్తిచేసే వారిని పదవి విరమణ పొందిన ఉద్యోగులు నాగేంద్రరావు,లక్ష్మణ రావు లు అధికారుల, సూపర్వైజర్ల,తోటి ఉద్యోగుల మన్ననలు పొందారన్నారు. వారు విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన సందర్భంగా, వారి రిటైర్మెంట్ జీవితం ఆయురారోగ్యాలతో పాటు సుఖసంతోషాలతో కుటుంబ సభ్యులతో కలిసి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు రిసేశ్వరరావు,గుండేటి రమేష్,వెంకన్న ,చంద్రగిరి మోహన్,బండి రామకృష్ణ, ఎర్రబెల్లి ఈశ్వర్,ఈ.నగేష్ , రమేష్,చంద్రశేఖర్,రత్నాకర్ %శ్రీ%నాగేందర్,ఏ.నాగయ్య , ప్రవీణ్, కళ్యాణ్, మోహన్లాల్ కోరి,సంతోష్,లకాంపల్లి కృష్ణ ,అశోక్ చారి,సింగం అశోక్,అటుకురి నాగేంద్రరావు,వెంకటేశ్వర్లు ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో పని చేసిన వ్యక్తి ఆవుల శ్రీనివాస్

ఇల్లందు, జులై 31, ప్రజాజ్యోతి:

సింగరేణి సంస్థలో ఈపి ఎలక్ట్రీషియన్ గా సుమారుగా 37 ఏళ్ళు అంకిత భావంతో పని చేసిన వ్యక్తి ఆవుల శ్రీనివాస్ అని జే కే ఓ సి అధికారులు, ఏఐటియుసి, ఐఎన్టియుసి, టిబిజికెఎస్ నాయకులు కొనియాడారు.





గురువారం ఈపి ఎలక్ట్రీషియన్ గా పదవి విరమణ చేసిన ఆవుల శ్రీనివాస్ దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆవుల శ్రీనివాస్ సర్వీస్ లో ఎలాంటి రిమార్క్ లేకుండా పని చేశారని, ఉన్నతాధికారుల సూచనలు, సలహాలు పాటించడం జరిగిందని పేర్కొన్నారు. ఆవుల శ్రీనివాస్ శేష జీవితం సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం జెకె కాలనీలోని సీఈఆర్ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు, తోటి కార్మికులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.

## ప్రాథమిక పాఠశాలల నూతన భవనాలను ప్రారంభించిన మంత్రి

### విద్యాపరంగా అభివృద్ధి చెందినప్పుడే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది: మంత్రి వాకిటి శ్రీహరి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 31 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోనే ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అత్యంత వెనుకబడిన మఖ్తల్ నియోజకవర్గంలో విద్యాపరంగా అభివృద్ధి చెందినప్పుడే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర పశుసంవర్ధక మత్స్యశాఖ మరియు యువజన క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మున్సిపాలిటీ విస్తరిస్తున్న నేపథ్యంలో మున్సిపాలిటీలోని బాబు జగ్జీవన్ రామ్,బీసీ కాలనీలలో నివసించే కుటుంబాల పిల్లలు చదువుకోవడానికి రెండు కిలోమీటర్లు నుంచి పట్టణానికి రావాల్సి ఉంటుందని ఈ విషయం మంత్రి వాకిలి శ్రీహరి దృష్టికి తీసుకు వెళ్లడంతో మంత్రి సానుకూలంగా స్పందించి నూతన భవనాలను మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్,బీసీ కాలనీలలో నూతన ప్రాథమిక పాఠశాలలను తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడల యువజన శాఖ





మంత్రి వాకిటి శ్రీహరి ప్రారంభించారు. పాఠశాలలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జ్యోతిరావ్ పూలే చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ప్రాథమిక పాఠశాల భవనాలను ప్రారంభించిన అనంతరం మంత్రి పాఠశాలల చిన్నారి విద్యార్థులతో కాసేపు సరదాగా మాట్లాడి విద్యార్థులకు స్వీట్లు తినిపించి పలకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే ఉమ్మడి పాలమూరు జిల్లాలో అత్యంత వెనుకబడిన మఖ్తల్ నియోజకవర్గం విద్యాపరంగా అభివృద్ధి చెందినప్పుడే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఉద్దేశంతోనే రెండు వందల కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణంకు భూ సేకరణ జరిగిందని త్వరలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీద శంకుస్థాపన చేయనున్నారని ఆయన అన్నారు. గత ప్రభుత్వం తప్పిదాల వల్ల ప్రభుత్వ పాఠశాల్లో మధ్యాహ్న భోజనం వ్యవస్థ కుంటుపడి పోయిందని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రతి పాఠశాల్లో విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజన,ఉచిత పుస్తకాలను పాఠశాల్లో ఫర్నిచర్ ఏకరుప దుస్తులను విద్యా అకాడెమీ ఇయర్ ప్రారంభంలోనే విద్యార్థులకు అందిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్,జిల్లా విద్యాశాఖ గోవిందా రాజులు,ఎంఈఓ అనిల్ గౌడ్,ఎమ్మార్వో సతీష్ కుమార్,మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్. రాజకీయ నాయకులు ఉపాధ్యాయులు కాలనీల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సరోగసి పేరుతో సృష్టిలో మోసాలు

మొదటిపేజీ తరువాయి..

ఐవిఎఫ్ కోసం వచ్చిన వారిని సరోగసీ వైపు దారిమళ్లించి లక్షలు దండుకున్నట్లు గుర్తించారు. నమ్రతను 5 రోజుల పోలీసు కస్టడీకి కోర్టు అనుమతించిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించిన కీలక అంశాలను పోలీసులు రిమాండ్ రిపోర్టులో వెల్లడించారు. సరోగసీ చేయకపోయినా చేసినట్లు నమ్మించి పలువురు దంపతులను మోసం చేశారని.. ఈ విషయాన్ని డాక్టర్ నమ్రత అంగీకరించారని పేర్కొన్నారు. రాజస్థాన్ దంపతులనూ సరోగసీ విషయంలోనూ నమ్రత మోసం చేశారు. వాళ్లు డీఎన్ఏ పరీక్షల నివేదికలు కావాలని అడగడంతో.. విషయం బయట పడుతుందని తప్పించుకున్నారు. కొన్ని రోజుల సమయం ఇస్తే తప్పును సరిదిద్దుతామని వారికి చెప్పారు. వినకపోవడంతో తన కుమారుడితో రాజస్థాన్ దంపతుల్ని బెదిరించారు. సరోగసీ పేరుతో 'సృష్టి'సెంటర్ చాలా మోసాలు చేసింది. ఐవీఎఫ్ కోసం వచ్చే వారిని సరోగసీ వైపు మళ్లించి డబ్బులు దోచుకున్నారు. ఏపీలో కొంతమంది ఏఎన్ఎంల సహాయం కూడా తీసుకున్నారు. గాంధీ ఆస్పత్రి అనస్థీషియన్ డాక్టర్ సదానందం వీరికి పూర్తిస్థాయిలో సహకరించారని పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు.

# అందరి కళ్ళు ఆ స్థలంపైనే..

మొదటిపేజీ తరువాయి..

ఈ స్థలంను దశల వారి గా భూ బకాసురులు నొక్కేస్తునే ఉన్నారు. సొసైటీ ల పేరుతో అనేక మంది పెద్దలు ఇందులో వందలాది ఎక రాల స్థలం ను తమ కబంద హస్తాల్లోకి తీసుకున్నారు. అనేక మంది సొసైటీల పేరుతో, పేద రైతు ల పేరుతో ప్ర భుత్వంకు దరఖాస్తులు చేసుకుని, అధకారుల అండ దండలు తో పట్టాలు చేసుకున్నారు. కొందరైతే ఈ స్థలం మాదీ అంటూ ఇళ్లను సైతం నిర్మించుకున్నారు. గతంలో బిఆర్ ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ లో ఉ న్న లోసుగులను ఆసరాగా చేసుకొని అధికారులకు అం తో ఇంతో ముట్ట జెప్పి నకిలీ పత్రాలు సృష్టించి, అధికా రులను తప్పుదోవ పట్టించి తమ పేరుపై రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మరికొందరు సొసైటీల పేరుతో ప్రభుత్వం నుంచి ఆ స్థలంను అతి తక్కువ ధరకు తీసుకుని అధి కారులను బుకాయించి పట్టాలు చేసుకొని ఇళ్ల స్థలాలు గా మార్చి విక్రయిస్తున్నారు. ప్రస్తుతం ఈ స్థలంకు అదిక డిమాండ్ ఉంది. ప్రభుత్వం అనేక ప్రభుత్వ కార్యాల యాలను ఈ స్థలంలోనే నిర్మిస్తోంది. ప్రస్తుతం నూతన కలెక్ట రేట్ భవనం కూడా ఈ స్థలంలోనే నిర్మిత మవు తోంది. అయితే ఈ స్థలంకు అధిక డిమాండ్ ఉండడంతో పెద్దల కన్ను పడింది. ఈ భూములు కోట్లాది రూపాయ ల, విలువ పలుకుతున్నాయి. చాలా మంది పెద్దలు ఈ భూమి పై నజర్ పెట్టారు. దీనిని ఎలాగూ తమ కబంద హస్తాల్లోకి తీసుకోవాలనే పోటీ పడుతున్నారు. ఇది వర కే అనేకమంది ఈ స్థలం పై నకిలీ పత్రాలు సృష్టించి రిజి స్ట్రేషన్ చేసుకున్న ఘటనలు కూడా కొన్ని వెలుగులోకి వ చ్చాయి. కొందరు నాయకులు కటకటాల పాలు కూడా అయ్యారు. మరి కొందరు ఇందులో పట్టాలు చేసుకున్న నకిలీలు కోర్టు స్టేలతో కొనసాగుతున్నారు.

### పుట్టపర్తి శ్రీ భగవాన్ సత్యసాయి సేవాసమితి కి కేటాయించిన స్థలంపై కన్ను వేసిన నేతలు

శ్రీ శ్రీ భగవాన్ పుట్టపర్తి సత్యసాయి సేవా సమితి వారు సత్యసాయి ఆర్గనైజేషన్ పేరు తో విద్య సంస్థను నెల కొల్పేందుకు ప్రభుత్వానికి స్థలం కోసం దరఖాస్తు చేసు కున్నారు. 1996లో అప్పటి కలెక్టర్ కు ఆ సేవాస మితి ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకుంది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ఓ ప్రముఖ వైద్యుడు ఆ సేవా సమితి కి అధ్యక్షుడి హోదాలో ప్రభుత్వానికి విద్యావిహార్ నెల కొల్పడానికి దరఖాస్తు చేశారు. అయితే ప్రభుత్వం బట్టి సావర్ గాం శివారులోని 72 సర్వే నంబర్ లో 13.31 ఎక రముల స్థలమును సత్యసాయి ఆర్గనైజేషన్ వారికి విద్యాసంస్థలు నెలకొల్పేందుకు ప్రభుత్వం కేటాయిం చింది. దాదాపు 40 నుంచి 50 ఎకరాలు స్థలం అవ సరమని వారు దరఖాస్తు చేసుకోగా అందులో నుండి కే వలం 13.31 ఎకరములు మాత్రమే ప్రభుత్వం కేటాయిం చింది. అది కూడా పలు షరుతులు, నిబంధనలు విధిం చి ఆ భామిని కేటాయించింది. 50 శాతం మంది పేదల కు ఇందులో ఉచిత విద్యను అందించాలని, దీనికి ప దివేల రూపాయలు చొప్పున ఎకరానికి ప్రభుత్వంకు చెల్లించాలని, నిబంధనలు విధించి కాల పరిమితిని సూ చిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో స త్యసాయి అర్గనైజేషన్ అనే సంస్థను ఏర్పాటు చేసి దా నికి స్థానిక ఓ ప్రముఖ వైద్యుడు డాక్టర్ ప్రకాష్ చైర్మన్ గా సత్యసాయి విద్యా విహార్ పేరుతో ఒక ట్రస్ట్ ని ఏర్పాటు చేశారు. అయితే ఆ ట్రస్టును అతి చాక చక్యంగా వ్యవ హారించి ఆ ప్రముఖ వైద్యుడు 1997 ఫిబ్రవరి 4 న తన కుటుంబ సభ్యులతో కూడిన శ్రీ సత్య సాయి విద్యా వి హార్ పేరుతో ట్రస్టును ఏర్పాటు చేశారు. అంతే కాదు ప్ర భుత్వం విధించిన నిబంధనను అనుసరించి రూ 10 వే ల చొప్పున ఎకరానికి చాలాన్ రూపంలో ప్రభుత్వానికి చెల్లించారు. మొత్తం 1, 37, 750 వేల రూపాయలను ప్ర భుత్వానికి చాలానా రూపంలో చెల్లించారు. దీంతో అ ప్పటి జిల్లా కలెక్టర్ 13. 31 ఎకరాలు స్థలం ను సత్యసా యి ఆర్గనై జేషన్ సంస్థకు కేటాయించారు. 1999 జులై 31న పది వేల రూపాయల ఎకరానికి చొప్పున ఎడ్యుకే షన్ ఇన్స్టిట్యూట్ ఫర్ సత్యసాయి విద్యా విహార ఆర్గ నై జేషన్ కు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అ యి తే శ్రీ సత్యసాయి సేవాసమితి ఆర్గనై జేషన్ ఆదిలా బాద్ చైర్మన్ గా కొనసాగుతున్న డాక్టర్ ప్రకాష్ 16- 2- 1999 లో మళ్లీ దరఖాస్తు చేసుకోగా అప్పటి ప్రభుత్వం జీవో ఎంఎస్ 602 ప్రకారం తేదీ 31- 7 -1999లో 13.31 ఎకరాల స్థలంను పదివేల రూపాయలకు ఎకరానికి చొ ప్పున పలు నిబంధనలు ప్రకారం కేటాయించింది. సత్య సాయి సేవా సమితి ఆర్గనైజేషన్ కు 13.31 ఎకరాలు స్థ లం కేటాయిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అయితే పుట్టపర్తి శ్రీ భగవాన్ సత్యసాయి సేవా సమితికి ఎలాంటి సంబంధం లేని శ్రీ స త్య సాయి విద్యా నికేతన్ పేరుతో మరో ట్రస్టును రిజిస్ట్రేషన్ చేసుకుని ఆ ప్రముఖ వైద్యుడు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, తిరిగి ఆ స్థ లం ను సత్య సాయి విద్యావిహార్ కు అప్ప గించాలని 2011లో అప్పటి కలెక్టర్ తో పాటు రాష్ట్ర రెవెన్యూ కమి షనర్ కు సైతం ఫిర్యాదులు చేశారు. అప్పటికి ఆ పా ఠశాలకు సంబంధించిన పక్కా భవనాన్ని నిర్మించ లేక పోయారు. దీంతో ప్రభుత్వం రెండు నెలలు గడువు వి ధించింది. ఆ గడువులోపు బిల్డింగ్ నిర్మించక పోవడం వల్ల ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. దీంతో చక చక అక్కడ బిల్డింగ్ నిర్మాణం చేపట్టారు. కానీ నిబంధనల మేరకు 50 శాతం మంది పేద విద్యార్థుల కు ఉచిత వి ద్యను అందించాలనే నిబంధనలను పాటించలేదు. దీం తో ట్రస్ట్ కు చెందిన కొందరు మళ్లీ ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. ఆ స్థలం శ్రీ సత్యసాయి విద్యా విహారకు చెందిం దని, అయితే ప్రముఖ వైద్యుడు తన కుటుంబ సభ్యుల పై రిజిస్ట్రేషన్ చేయించు కున్నారని, దానిని తాను ఆక్ర మించుకునే కుట్రలో ఉ న్నారని, ప్రభుత్వం విధించిన ని బంధనలు ఏమాత్రం పాటించడం లేదని, రాష్ట్ర ప్రభు త్వానికి ఫిర్యాదు చేశారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ నుంచి ఆ భూమిని ప్రభుత్వం సత్యసాయి విద్యా నికేతన్ పేరిట చేసుకున్న రిజి స్ట్రేషన్ ను రద్దు చే స్తూ తమ ఆధీనం లో కి తీసుకో వాలని కలెక్టర్ కు, సీసీఎల్ నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి. ప్రభుత్వం ఆ భూమిని ఆధీనంలోకి తీ సుకునేందుకు ప్రయత్నాలు కావడంతో అప్పుడే సత్య సాయి విద్యావిహార్ కు కేటాయించిన స్థలంలో సత్య సా యి విద్యాని కేతన్ పేరుతో ఒక పాఠశాల భవనంను ని



ర్మించారు. శ్రీ సత్యసాయి విద్యా విహార్ కు కేటాయించిన స్థలమును ప్రముఖ వైద్యుడు పేరు మార్పు చేసి విద్యాని కేతన్ గా అధికారులను తప్పు దోవపట్టించి రిజిస్ట్రేషన్ చేయించుకుని పాఠశాల నిర్మించారని, ఆ ప్రముఖ వై ద్యునికి ప్రస్తుతం అందులో నిర్మించిన పాఠశాల కు, శ్రీ సత్యసాయి విద్యావిహార్ కు ఎలాంటి సంబంధం లేదని, దానిని వెంటనే ప్రభుత్వం తన కస్టడీలోకి తీసుకొనిసత్య సాయి విద్యావిహార్ కు అప్పగించాలని, సిసిఎల్ కు అ ప్పట్లో వినతి పత్రం సమర్పించారు. ఈ మేరకుప్రభుత్వం విచారణ జరిపి జుమ్మా పత్రిక ద్వారా 2-1-2014 లో ఆ స్థలంను తమ ఆధీనంలోకి తీసుకుంది. ప్రభుత్వం ఆధీ నంలోకి తీసుకున్న దృష్ట్యా సత్యసాయి విద్యాని కేతన్ ను నెలకొల్పిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ ప్రకాష్ దాని పై హైకోర్టు నుండి స్టే తీసుకొని వచ్చి ఆ పాఠశాలను ఇత రులకు అద్దె కు ఇచ్చారు. మొదట ప్రభుత్వం సొంత లా భాపేక్షకు ఆస్థలం వాడుకో రాదని, కేవలం సేవ కోసం వా డు కోవాలని 50 % విద్యార్థులకు ఉచిత విద్యను అం దించాలని, తదితర నిబంధనలు విధించి ఆ స్థలమును కేటాయించింది. అయినప్పటికీ ఆ స్థలం ను వ్యాపారా ని కి ఉపయోగించడం కలకలం రేపుతోంది. ప్రముఖ ఓ రాజకీయ నాయకుడు ఈ పాఠశాలను ఆ ప్రముఖ వై ద్యుని వద్ద అద్దెకు తీసుకొని కొన సాగిస్తున్నారు. ఈ స్థలంను సొంతం చేసుకోవ డానికి అనేక ప్రయత్నాలు చేసి నప్పటికీ ఆయన ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. స త్యసాయి విద్యాని కేతన్ ను వెంటనే ఖాళీ చేయాలని, ప్రభుత్వం ఈ స్థలమును తమ ఆధీనంలోకి తీసుకుం దని పేర్కొంటూ దానికి 2020లో మావల మండలం ఎ మ్మార్వో ఆ పాఠశాల యజమాన్యానికి నోటీసులు జారీ చేశారు. అయినప్పటికీ ప్రభుత్వం ఆ స్థలంను తమ కస్ట డీ లోకి ఇంత వరకు తీసుకోలేక పోయింది. ప్రస్తుతం ఆ పాఠశాలను ఇతరులు అద్దెకు తీసుకొని కొన సాగిస్తు న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆ స్థలమును తమ ఆధీ నం లోకి తీసుకొని ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు కా నీ, కళాశాలలకు కానీ కేటాయించాలని స్థానికులు కోరు తున్నారు.

### బెడిసి కొట్టిన నేతల ప్రయత్నాలు

బట్టిసావర్ గాం శివారం లోని 72 సర్వే నంబర్ లో ఉన్న శ్రీ సత్య సాయి విద్యా విహార్ కు కేటాయించిన 13. 31 ఎక రా లు స్థలంను నొక్కేసేందుకు అ నేక మంది నేతలు ప్రయత్నా లు ముమ్మరం చేశారు. ఈ స్థలం నుంచి జాతీ య రహదారి 44 నిర్మాణ పనులు జరగడంతో అందు లో కొద్దిగా స్థలం జాతీయ రహదారికి వెళ్ళింది. ప్రస్తు తం అక్కడ మిగిలింది 13 ఎకరాలు మాత్రమే. ఈ స్థలం ను నొక్కేయడానికి అనేక మంది నేతలు తీవ్ర ప్రయత్నా లు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఈ స్థలం నుండి జాతీ య రహదారి నిర్మాణం కావడం వల్ల ప్రస్తుతం ఆ స్థలం ధర కోట్లాది రూపాయలు పలుకు తుంది. నేతలు చేసిన ఆ ప్రయత్నాలు బెడిసి కొట్టాయి. గతంలో మంత్రి గా కొ నసాగిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిలుకూరి రామచంద్రారెడ్డి ఈ స్థలంను ఎట్టి పరిస్థితుల్లో తన అధీ నంలోకి తీసుకోవాలని తీవ్ర ప్రయత్నాలు జరిపినట్లు ఆ పై విఫలమైనట్లు తెలిసింది. ఆ తర్వాత వచ్చిన ఎమ్మె ల్యే వామన్ రెడ్డి, ఆ తర్వాత వచ్చిన జోగు రామన్నల కన్ను కూడా ఈ స్థలం పై పడ్డట్లు తెలిసింది. వారు తమ ఆధీనంలోకి తీసు కోవడానికి అనేక ప్రయత్నాలు ఇది వరకే జరిపారు. అయినప్పటికీ వారి ప్రయత్నాలు ఫలిం చలేదు. అయితే ప్రస్తుతం కొందరు బిజెపి నాయకులు కూడా ఈ స్థలంను నొక్కేయడానికి ప్రయత్నాలు చేసిన ట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే ఇటీవల ఒక బీజే పీ నాయకుడు ఈ స్థలమును తన ఆధీనంలోకి తీసు కోవడానికి నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి స్థలమును కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరిపినట్లు సమాచారం. పలు వుర కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీ ల నాయకుల తో పాటు పలువురు ప్రముఖ వ్యాపారులు కూడా ఈ స్థలం ను నొక్కేయడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలు స్తోంది.

### ప్రభుత్వ స్థలం లేక వెనక్కి మళ్ళిన ప్రభుత్వ కళా శాలలు

అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్న ఆదిలాబాద్ జిల్లా కేం ద్రంలో నెలకొల్పేందుకు ప్రభుత్వం పలు కళా శాల లను మంజూరు చేసింది. అ యితే ఇక్కడ ప్రభుత్వ స్థలం లేకపోవ డం వల్ల అవి వెనక్కి మళ్ళీ పోతున్నా యి. ఇదివరకే జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, గిరిజ న యూనివర్సిటీ కళాశాలలు మరికొన్ని యూనివర్సిటీ లు వెనక్కి మళ్ళీ పోయాయి. ఇలా మరికొన్ని కేంద్ర ప్ర భుత్వ సంస్థలు కూడా వెనక్కి మళ్ళీపోయినట్టు తెలు స్తోంది. ప్రభుత్వం సలాలు కేటాయిస్తే అనేక పరిశ్రమలు కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వం ఇటీవలే ఎయిర్ పోర్టును సైతం ఆదిలాబాద్ కు మంజూరు చేసిం ది. అదిలాబాద్ నుం డి వయా ఆర్మూర్ మీదుగా పటాన్ చేరు వరకు రైలు మార్గం మంజూరు చేసింది.
దాని పను లు కూడా త్వరలోనే ప్రా రంభమయ్యే అవకాశాలు కని పిస్తున్నాయి. దీనితో ఈ పనులు ప్రారంభ మైతే అదిలా బాద్ భూములకు మరింత డిమాండ్ పెరిగే అవకాశం ఉంది. అనేక పరిశ్రమలు వచ్చే అవకాశాలు ఉ న్నాయి. అయితే ప్రభు త్వ స్థలాలను కబ్జా చేసుకునేందుకు అనే క మంది తీవ్ర ప్రయత్నాలు జరుపుతున్నారు. అద్దె రూ పంలో తమ ధినంలోకి తీ సుకొని నకిలీ పత్రాలు సృష్టిం చి వాటిని రిజిస్ట్రేషన్ చేసుకు నేందుకు విశ్వ ప్రయత్నా లు చేస్తున్నారు. అద్దె రూపంలో తీసుకొని వాటిని నొక్కే సేందుకు ప్రయత్నిస్తున్నారు.

## ముగిసిన అమెరికా కాన్సూల్ జనరల్ పదవీకాలం

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్ర ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే రోజుల్లోనూ తెలంగాణ –అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం అయ్యేలా సహకారం అందించాలని కోరారు. ఆమె తదుపరి ప్రయాణంలోనూ విజయం సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాక్షించారు.






## ఎన్డీఏకు పన్నీర్ సెల్వం గుడ్‌బై

మొదటిపేజీ తరువాయి..

ఉన్నారు. మార్నింగ్ వాక్ సమయంలో ముఖ్యమంత్రి స్టాలిన్‌ను పన్నీర్ సెల్వం కలిశారు. పలు విషయాలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఎన్డీయే నుంచి వైదొలగుతున్నట్లు- ప్రకటించడం గమనార్హం. ఎన్డీయే కూటమితో పూర్తిగా సంబంధాలు తెంచుకున్నట్లు- ఆ ప్రకటనలో తెలిపారు. 2026 అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పన్నీర్ సెల్వం రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించనున్నట్లు- పేర్కొన్నారు.







Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967